Registered No. 1118

విడిపత్రిక అణా.

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 29 ★ మదరాసు 6-4-42 సోమవారము MADRAS, MONDAY APRIL 6, 1942 ★ No. 6

315347

టెండరు నోటీసు

అనకాపల్లి మునిసిపాలిటీ

ఈదిగువ వివరించిన పనులను నిర్వహించుటకుగాను ది 10-4-42 వ తేదీ ఉదయం 11 గంటలలోపుగా యీఆఫీసునకు చేరులాగు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

(1) గ్రేట్ నార్తరన్ ట్రంక్ రోడ్డుమీద 465/1 1/8 మైలు మొదలు 465/3 1/3 మైలు వరకు 4" అంగుళముల మందమున సిమెంటు కాంక్రీటు వేయుటకు—అంచనా మొత్తము రూ. 6350/- ధరావతుక్రింద డిపాజిట్టు మొత్తము రూ. 320/-

(2) కన్యకాపరమేశ్వరీ రోడ్డుమీద 500 అడుగులు పొడవున 4 అంగుళముల మందమున సిమెంటు కాంక్రీటు వేయుటకు—అంచనా మొత్తము రూ. 2360/- ధరావతుక్రింద డిపాజిట్టు మొత్తము రూ. 120/-

పూర్తి వివరములు, ఆఫీసు పనిచేయు కాలములో మునిసిపల్ ఆఫీసునందు తెలిసికొనవచ్చును. సిమెంటు కాంక్రీటు రోడ్లు వేయుటలో పూర్వానుభవము గల్గియుండి, ఇంజనీరు లేక అసిస్టెంటు ఇంజనీరువల్ల సర్టిఫికెట్లు బడసినవారు మాత్రమే దరఖాస్తు చేసుకొనవలెను.

మునిసిపల్ ఆఫీసు, అనకాపల్లి 1-4-1942 — ఐ. వి. గోపాలరావు, కమీషనర్ డెలిగేట్, & మునిసిపల్ హెల్తు ఆఫీసరు.

దంపుడుబియ్యము

పట్టణప్రజలకు ఆరోగ్యమిచ్చును. పల్లెల బీద జనులకు వృత్తిక్లిష్టించి తిండిని కలుగచేయును. అడ్వాన్సు పంపిన తెనాలిస్టేషన్‌నుంచి రవాణా చేయబడును. మద్ది వెంకట రంగయ్య, విటమిన్ రైస్ అసోసియేషన్, గుంటూరు.

—:జాతక ఫలములు:—

జననతేది జనకాల ఘడియలుగాని యించుమించుగా ప్రస్తుత వయస్సుతో 2అర చేతులయొక్క ముద్రలుగాని పంపినచో జాతకునియొక్క ఆయుర్భాగ్యములు; కళత్ర సుఖము, సంతానము, ఉద్యోగము మొదలగు 24 ఫలములు వ్రాసి రు 2-4-0 లకు వి. పి. గా పంపెదము. 5 ప్రశ్నలకుగాని 1 సం॥ వరకు మాసవారీ ఫలములకుగాని రు 1/4 అగును.

ఆకెళ్ల వేంకటశాస్త్రి, గోపాలపురము.
(వయా) కణుపు. తూర్పుగోదావరిజిల్లా.

అఖండమైన 4 వ వారము

శ్రీదుర్గాకళామందిరము

బెజవాడ.

7-4-42 మంగళవారం మొదలు

సారథి ఫిల్ముస్‌వారి క్రొత్త తెలుగు టాకీ

పత్ని

శ్రీమతి ఋష్యేంద్రమణి, హైమవతి, కోవెలమూడి సూర్యప్రకాశరావు, రాళ్లబండి కుటుంబరావు, కొచ్చెర్ల కోట సత్యనారాయణ వగైరా.

ఇందులో ప్రస్తుతము జరుగు యుద్ధరీలలుకూడా తెల్పంగులో ప్రదర్శించబడును.

డా॥ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి

బెజవాడ (లేక) రాజమండ్రి

వారి యీక్రింది మందులు యీ క్రింది వ్యాధులకు అమోఘముగ పనిచేయును.

ఆరోగ్యసుధ: సమస్త సెగ సవాయివ్యాధులకు 60 మాత్రలు రు. 4-0-0
స్త్రీసుధ: స్త్రీల సమస్త గర్భాశయవ్యాధులకు 60 మాత్రలు రు. 3-0-0
ఆనందసుధ: బలహీనత, సమస్త వ్యాధులకు డా॥ రు. 2-3-0
ప్రదరామృతము: స్త్రీల శ్వేత రక్త ప్రదరములకు 60 మా॥ రు. 4-0-0
ప్రమేహసుధ: సమస్త శుక్లనష్టములకు 60 మాత్రలు రు. 4-0-0
రత్నసుధ: చర్మవ్యాధులకు, రక్తవ్యాధులకు 60 మాత్రలు రు. 4-0-0
దివ్యసుధ: గర్భిణీ స్త్రీల సమస్త వ్యాధులకు 60 మాత్రలు రు. 4-0-0
సర్వసుధ: ముష్టిమైథునము, నరముల బలహీనతకు 60 మా॥ రు. 10-0-0
సర్వామృతము: పాండువు, మధుమేహము మొ॥ వానికి 60 మా॥ రు. 4-0-0
సుధానిధి: దగ్గు, ఆయాసము, క్షయలకు 60 మాత్రలు రు. 4-0-0

ఇంకను శాస్త్రీయమగు సమస్తాయుర్వేదౌషధములును, అత్యుపయోగకరము లగు వైద్యగ్రంథములును దొరకగలవు. కేట్లాగు ఉచితము.

తెలుమందు: త్వరపడుడు

వేసవిలో ప్రతియింటనుండి ఉండవలయును, ఈ ప్రసిద్ధమైన తెలుమందు అనేకులవాడి యోగ్యతాపత్రములూ సంపాదించుకొన్నారు. తేలుకుమనుట నివారించుటలో నద్భుత శక్తి గలదు. చంటిబిడ్డలు మొదలు ముసలివారివరకు వాడవచ్చును. వివరములకు మాకు వ్రాయవచ్చును.

డబ్బి 8 అణాలు. వి. పి. ప్రత్యేదము.

మేనేజరు, చంద్రికాఫార్మసీ,
హైదాబాదు ఫార్మసీ లిమి, హుమాయున్‌నగర్, ప్రొద్దుటూరు.

మీరేల

సన్నపడి ఆరోగ్యమును పెంపొందించుకొనగూడదు

ప్రతిదినము రాత్రి రెండుబైల్ బీన్సు పుచ్చుకొనవలెనను సూత్రమును అనుసరించిన ఉపహాసములు చేయకుండ, లేక ఎక్కువవ్యాయామము చేయకుండ మీరు ఆరోగ్యముగను, బక్కపల్చగానూ, అందముగను నుండవచ్చును.

బైల్ బీన్సు మీకు ఒక్కదినములోనే గుణమును కలిగించును. త్వరలోనే మీయొక్క స్థూలశరీరములో మార్పు కాన్పించును. అందుచేత ప్రతివారు ఆశ్చర్యపడునట్లు యీ బైల్ బీన్సువల్ల, నిద్రించుచు, సన్నపడుడు.

రోజు 1,000,000 బైల్ బీన్సు అమ్మబడుచున్నవి. మందులవర్తకులందరుఅమ్ముదురు. ఖరీదు సీసా రు. 1/- శాంపిల్సుకు వ్రాయుడు. పోస్టేజికి అణాచీటి పంపుడు.

దాదా అండ్ కో., పి. టి. మద్రాసు.

బైల్ బీన్సు పనిచేయు విధము:-బైల్ బీన్సు శ్రేష్ఠమైన వనస్పతులచే తయారుచేయబడుటవల్ల వాటిని సుఖముగా ప్రతిరాత్రి సేవించవచ్చును. అవి మీ శరీరతత్వమును బలపర్చును. రక్తమును శుభ్రపర్చును. ప్రతిదినము సుఖవిరేచనమగునట్లు చేయును. ఈ విధముగా మీ ఆరోగ్యమును వృద్ధిచేయుచు అందమును చేకూర్చును.

BILE BEANS

బైల్ బీన్సు మీ ఆరోగ్యమును, అందమును వృద్ధిచేయును.

కామాగ్నిరసాయనం

మాత్రముతో పోయెడి శుక్లమును నిలిపి, పలుచబడిన వీర్యమును గట్టిపరచి రక్తశుద్ధి, వీర్యవృద్ధి, కండపుష్టి, నరములబిగి, రతి దారుఢ్యమును గలిగించును. సీసా 1-కి రు. 2-8-0 పోస్టేజితో. కేటలాగు వుచితము. పి.ఆర్.మెడికల్‌హాల్, రామచంద్రపురం, తూ॥గో॥

నేషనల్ ఇన్సూరెన్సు

కంపెనీ లిమిటెడ్

(స్థాపితము : 1906.) (హెడ్డాఫీసు : కలకత్తా.)

మేము సివిలియనులకు జారీచేసిన మామూలు జీవిత పాలసీలు యుద్ధప్రమాదములకుకూడ పనికివచ్చుననియు అందుచే సదరు సివిలియనులు అట్టి ప్రమాదములకు అదనముగా నేమియు చెల్లింపనవసరములేదనియు మా పాలసీదారులకు తెలియపర్చుట కెంతయు సంతసించుచున్నాము. ప్రస్తుతము అంగీకరింపబడిన క్రొత్త పాలసీలు కూడ సివిలియనులకు యుద్ధప్రమాదములకు చెల్లును అట్టి ప్రమాదములకు అదనపు ఛార్జీలు చెల్లింపనక్కరలేదు.

మద్రాసు బ్రాంచి: నేషనల్ ఇన్సూరెన్సు బిల్డింగ్సు
362, చైనాబజారురోడ్డు
ఎస్ప్లనేడ్: మద్రాసు.

సబ్ ఆఫీసు :— 171, న్యూ స్ట్రీట్ మధుర.

సబ్ ఆఫీసు :— 5, కెంప్ గౌడ రోడ్డు, బెంగుళూరు.

కుష్టు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటి చికిత్స. క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగో॥ జిల్లా.

డా॥ లంక రామారావు కాకినాడ గారి తెలుగు

హెూమెూపతీ గ్రంథములు

సార్వహ్యామధశాస్త్రము	రు. 4-0-0
జీవ రసాయనశాస్త్రము	1-12-0
జ్వరములు	1-0-0
గర్భిణీరోగములు	0-12-0
వైద్యమిత్ర	0-8-0
చికిత్సాసూచికపటములు రెండు	0-4-0

FREE STANDARD HEALTH
A treatise giving sensational information on Body-building, Rejuvenation and other topics of vital interest
GREENFIELD'S LIMITED SRINAGAR KASHMIR

చర్మాసబ్బులు

వాడుడు.

"ఇందులో క్రొవ్వు చేరదు. ఇవి చేపోత సబ్బులు. పూర్తిగా స్వదేశీవి."

మదనకామేశ్వరలేహ్యం

A WONDER MADAN KAMESWAR LEHYAM P.C.A & CO. PERIDEPI

మేహము, నిస్త్రాణ, నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రమును వారించి మిక్కిలివీర్యవృద్ధిని బలమును ధాతుపుష్టిని కలిగించును. 2 డబ్బీలు చాలును. 20 తులముల డబ్బి రు. 1/4 వి. పి. రు 0-7-0 క్యాట్లాగు యుచితము.

పి. శి. ఏ. అండు కంపెని,
ఆయుర్వేదసమాజం, పెరిదేపి, (నెల్లూరుజిల్లా)

ఆనందకరమైన అందచందాలకు

"డాక్టరు మహాంబ్సు నైట్ పిల్సు" వాడండి

ప్రపంచంలో ధనవంతుడు ధనహీనుడు, ఆడవారు, మగవారు, పిల్లలు పెద్దలూ అందరూ యౌవనశక్తిని కోరుతారు. మీరు సంసార సుఖమును అనుభవింపజాలక, ఆరోగ్యవంతమైన సంతానమును పొందజాలక ఉంటే అద్భుతంగా పనిచేసే "డా॥ మహాంబ్సు నైట్ పిల్సు"ను వాడండి. ఒక పెట్టెకు పది మోతాదు లుంటాయి. వయోవిచక్షణతో అవసరంలేకుండా సాంసారికసౌఖ్యంలో మీకు ఒక్కమోతాదే సంపూర్ణ తృప్తిని కలిగిస్తుంది. "డా॥ మహాంబ్సు నైట్ పిల్సు" నేడే ఒక పెట్టె కొనండి—దానిని వాడి మీసంసార సుఖాన్ని పూర్వంకంటె యెక్కువ శక్తితో తనివితీర అనుభవించుటను గమనించండి. వెల ఒక పెట్టె రు. 5/- పోస్టేజి అ. 9. కమిస్టులందరి వద్దను దొరుకును. ఏజంట్లు :

అప్పా అండ్ కంపెనీ, అప్పా బిల్డింగ్స్, చైనాబజారు, మద్రాసు.

నిత్యసంఘటనలు

ఆకస్మికమగు ప్రమాదమువలన మీకారు బ్రద్దలైపోవచ్చును. లేదా మీ గిడ్డంగి, ఆఫీసు, యిల్లు యేనిమిషమైనా నిప్పంటుకొనవచ్చును. మీరు మా పాలిసీలలో ఒకదానిని తీసికొన్నయెడల ఆ కారు విధ్వంసమువల్లగాని, ఆ అగ్నిప్రమాదమువల్లగాని మీ కేమియు నష్టముండదు. మీ ఆస్తిమొత్తములో బహు సూక్ష్మమైనవంతు సొమ్ము మాకు చెల్లించుచున్నచో, వాటి పరిహారము యివ్వవలసిన బాధ్యత మా భుజములపై పడును. నేడే సుదినము. ఫోనుచేయుడు లేదా వ్రాసి కనుగొనుడు.

యునైటెడ్ యిండియా ఫైర్ అండ్ జనరల్ యిన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

"యునైటెడ్ యిండియా లైఫ్ బిల్డింగ్"
యెస్ ప్లనేడ్, మద్రాసు.

Telephone : 4241. పో. బా. నెం. 1207.
Telegrams : "UNIGEN."

ప్రధానయేజంట్లు :

బెజవాడ: డి. కే. మూర్తి, ఆఫ్రికన్ షాప్ బిల్డింగ్సు బెజవాడ.

ఏలూరు: కొమ్మారెడ్డి సూర్యనారాయణ, మునిసిపల్ బిల్డింగ్ రోడు, యేలూరు.

మద్రాసు : యస్. వి. సుబ్బారావు 2, బందరువీధి, మద్రాసు.
యస్. రామారావు జనరల్ మేనేజరు.

అపూర్వ సంగీత గ్రంథము

జాతిభేద సప్తతాళ సహిత

శతరాగరత్నమాలికా

రచయిత: వీణాచార్య, శ్రీమాన్ తి. న. చ. వేంకటనారాయణాచార్యుల, శ్రీనివాసనిలయం, బ్రాడీపేట, గుంటూరు.

సూళాది 35 తాళములతో, ఖండచాపు, మిశ్రచాపుతాళములతో, రాగలక్షణములతో శతరాగములలో అతిమలభూర్గమున నూతన పద్ధతిలో రచియింపబడి, నూరుకీర్తనలుగలిగి, అనేక విద్వజ్జనానుమోదమును బడసిన, ఈసంగీత గ్రంథము విరాజిల్లుచున్నది. రాయల్ సైజు, స్లేజు పేపరు, క్యాలికో బైండు. వెల రు 4-0-0

వలయువారు గ్రంథకర్తకు వ్రాసినబడయగలరు

"పల్నాటి పౌరుషము"

(నాటక) అశోకవనము; రామదాసు; కురంగి (కావ్య) బొక్కటి 10 అ. పాపులలో! కావ్యకర్త్వకూపాధ్యక్షుచే సాహాన్యుడనుగాడ మెప్పించువారు కలరు. (విలాసనాటకులు రామదండ్రరావు, బ్రాడీపేట, గుంటూరు.)

ఆర్షరసాయనశాల, ముత్యాల.

ఆయుర్వేదౌషధములకు నిలయము

ప్రకటన

ఫారం నెం. 5

నెం. 1 నోటిఫికేషన్ ప్రకటన.

(1933, మద్రాసు టౌన్ ప్లానింగు రూల్సులోని రూలు 34 (ఎ) ననుసరించి).

ఈదిగువ నోటిఫికేషను ది 20-3-42 వ తేదీన జమ్మలమడుగు పంచాయతీబోర్డు ఆఫీసు నోటీసుబోర్డుమీద ప్రకటింపబడినది:

సెక్షన్ నెం. 10 ననుసరించి
నోటిఫికేషన్ నెం. 1 |.

(1933, మద్రాసు టౌన్ ప్లానింగు రూల్సునందలి రూలు 33 (ఎ) ననుసరించి)

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, 1920 మద్రాసు టౌన్ ప్లానింగు చట్టము 10 సెక్షను (1920 మద్రాసు చట్టము 7) ననుసరించి, ది 20-3-1942 వ తేదీన సమావేశమైన జమ్మలమడుగు పంచాయతీబోర్డు మీటింగునందు 9-వ సెక్షనునందలి సబ్ సెక్షను (1) ననుసరించి యీ దిగువ తీర్మానము మంజూరు చేయబడినది.

1920 సం॥రం మద్రాసు టౌన్ ప్లానింగు చట్టము 9 (1) సెక్షన్ క్రింద (1920 మద్రాసు చట్టము 7) ననుసరించి జమ్మలమడుగు పంచాయతిబోర్డువారు, యీక్రింద వివరించినరీతిగా ఆయాప్రదేశము లేక ప్రదేశములకు ఒక స్కీమును (టౌన్ ప్లానింగు) తయారుచేయుటకు తీర్మానించుకొనిరి.

(1) ఈశాన్యపు ఎక్స్టెన్షన్:—
ఉత్తరం: యస్. నెం. 364 ఎ.
తూర్పు: యస్. నెం. 476, 479 (భాగము) 482, 488 (భాగము) 489 నెంబరులు 499 వరకు & 502 (భాగములు) 511, 518 (భాగము) 521 (భాగము)
దక్షిణము: ప్రొద్దుటూరురోడ్డు, మరియు యస్. నెం. 434.
పడమర: తాలూకాఆఫీసు, ప్రక్కనున్న మెయినురోడ్డు, సోపంరోడ్.

(2) దక్షిణపు ఎక్స్టెన్షన్:—
ఉత్తరం: యస్. నెం. 569, 568, 567, 566, 565, 564, 563, 434, యేరియాల ఉత్తరపరిహద్దులు, ప్రొద్దుటూరురోడ్డు.
తూర్పు, దక్షిణము: జమ్మలమడుగు గ్రామం సరిహద్దు.
పడమర: యస్. నెం. 568/10 (నదికి మార్గము)

జమ్మలమడుగు పంచాయతిబోర్డు 20-3-42 — జె. మోహనరావు, స్పెషల్ ఆఫీసరు.

మద్రాసు టౌన్ ప్లానింగ్ చట్టములోని సెక్షను 17 ననుసరించి ఈ స్కీములో చేర్చబడిన ప్రదేశములోని బిల్డింగులవిషయములో యెవ్వరుగాని నిర్మించుట లేక నిర్మింపబోవుట లేక పనిచేయుచుండుట లేక పనిలో ప్రవేశించుట లేక కాంట్రాక్టుచే నిర్వహించుట కౌన్సిలునకుగాని లేక బాధ్యతగల అధికారికిగాని దరఖాస్తు చేసుకొని, అనుమతిపొందనిదే చేయగూడదు.

జమ్మలమడుగు పంచాయతీబోర్డు 6—4—1942. — జె. మోహనరావు, స్పెషల్ ఆఫీసరు.

మానవ ఆరోగ్యము, బలము, పటుత్వము వాటర్ బరీస్ కలవ చేకూరును.

ఇట్టి అమృతమగు ఆరోగ్యమును క్రోడీకరించి వాటర్ బరీస్ కలవ కలిగిన తమపిల్లలకు వాటర్ బరీస్ కాంపౌండు యివ్వండి. వాటర్ బరీస్ కాంపౌండు రాలకొలదివారి వారుగలిగి ఉన్నది ఆరోగ్యము, బలము, మానవ ఉత్సాహము మొదలగునవి తోడ్పడును. శరీరపోషణకు అవసరమైన పదార్థము లిందు ఎక్కువగా నున్నవి. ఇందు లిలీన్, మాల్టుసారము, లోహము, క్షారము మొదలగు ఆరోగ్యమునకు అవసరమగు పదార్థములు గలవు.

వాటర్ బరీస్ కాంపౌండు సేవించుటకు రుచికరమైనది. పిల్లలు దీనిని సేవించుటకు కష్టపడదు. పెద్దలు ఒక సీసాను కొనుడు. రెండు సైజులు ½ - 8 ఔ॥ 16 ఔ॥ సీసాలు.

వాటర్ బరీస్ కాంపౌండు దేహదార్ఢ్యమునకు

నోటీసులు

అమలాపురం డి॥ ము॥ కోర్టులో

O. S. 256/1941

వాది:—నామన కొండయ్యనాయుడు గారు సా॥ గాడిలంక.

ప్రతివాదులు:—ఋషిసే పద్దయ్య అనే పద్మనాభుడు వగైరా సా॥ గాడిలంక.

పైన చెప్పబడిన వాది మీపైన అమలాపురం డి॥ ము॥ కోర్టులో పైనెంబరున దావా చేసినారు, సదరు దావాలో 4-వ ప్రతివాది యొక్క సమనుకు పల్లికేమను మిత్తం 20-4-42 వ తేదీని వాయిదా వేయించినారు. గనుక సదరు దావాకు మీకు ఆక్షేపణలు యున్నయెడల సదరు వాయిదా రోజున పగలు 11 గంటలకు మీరు ఖుద్దుగాని, వకీలు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు చెప్పుకోవలెను. లేని యెడల మీ పరోక్షమందు సదరు తేదీని మిమ్ములను ఎగ్‌పార్టీ చేయడమవునని యిందు మూలముగా తెలియజేయడమైనది. ఇందుకు కావలసిన యావత్తు సముజాయిషీ వాది వకీలు గారగు శ్రీ దువ్వూరి వెంకటకృష్ణారావు బి. ఏ. బి. యల్. గారి ఆఫీసులో దొరకును.

అమలాపురం, 4-4-1942. — దువ్వూరి వెంకటకృష్ణారావు, వకీలు.

కోరపుట్ ఏజన్సీ మునసబుకోర్టు

ఐ. ఎ. నెం. 30/41 ఒ. యస్. నెం. 25/41

వాది:-త్యాడ సత్యనారాయణ పట్నాయక్ శెంబిలిగుడ.

యెదిరి

ప్రతివాదులు:-జడుమహంతి సుబర్నదాలైగూడ (పాబిపెంట)

భోగెల వెంకటరామయ్య, రామచంద్రపురం.

వాది ఈపైన తెల్పిన ప్రతివాదులు పైన దావా దాఖలు చేసినంతట రెండవ ప్రతివాదియైన భోగెల వెంకటరామయ్య చనిపోయినందున, అతని కుమారులగు (1) భోగెల లక్ష్మణరావు (2) భోగెల మోహనరావు (3) భోగెల రామచంద్రరావులను చనిపోయిన 2-వ ప్రతివాది లీగల్ రిప్రజంటేటివులుగా రికార్డునందు చేర్పించవలసినదిగా వాది ఒక పిటిషను దాఖలుచేసుకొనెను. సదరు 1-వ లీగల్ రిప్రజంటేటివున్ను నెం. 2,3 లీగల్ రిప్రజంటేటివులు మైనర్లగుటవలన, వారి సోదరుడును, గార్డియనూ అగు నెం. 1 లీగల్ రిప్రజంటేటివగు భోగెల లక్ష్మణరావు ది 1942 సం॥ ఏప్రిల్ 16-వ తేదీన ఈ కోర్టులో హాజరై, ఈ దావాయందు వారిని లీగల్ రిప్రజంటేటీవులుగాచేర్చి ఈ దావాను తిరిగి ఫైలులో చేర్చి తమపై యొందువల్ల ప్రాపీడుకానూవలదో కారణము తెలియపరచవలెను.

(సం) జి. యస్. మోహంతి,
కోరపుట్ ఏజన్సీ మునసబు

గంటల పంచాంగం

శ్రీ చిత్రభాను సం॥ చైత్ర బ॥ షష్ఠి 1942 సం॥ ఏప్రిల్ 7 మంగళవారం

మం॥ సూ రా 2-55 మూ సా 6-17 వర్జ్యం సా 4 47 మొ 6-17 కు.

బు॥ సప్తమి ఏప్రిల్ 8 బుధవారం

బు॥ అ రా 12.41పూసా సా4-45వర్జ్యం రా 12-17 మొ 1-49 కు.

ఆంధ్రపత్రిక

1942 సం॥ ఏప్రిల్ 6-వ తేది సోమవారము

సహకారోద్యమము

భారతజాతీయ పునర్నిర్మాణమునకు సహకారవిధానమే సరియైన మార్గమని అఖిలభారత సహకార మహాసభయందు శ్రీ వేమవరపు రామదాసు పంతులుగారు నుడివిన వాక్యమునం దాపంతయు సతిశయోక్తి లేదని చెప్పవచ్చును. పాశ్చాత్యదేశములందు విచ్చలవిడిగ వ్యాపించిన ధనస్వామ్య పోటీపద్ధతులు, మానవజాతి నెట్టి స్థితికి గొనితెచ్చినవో, ప్రపంచ మంతయు నిపుడు చూచుచునే యున్నది. భారతదేశ మట్టి సంఘర్షణనుండి తప్పించుకొనవలెననినయెడల, ప్రజానాయకులు జాగ్రత్తగ నాలోచించి, కొత్తమార్గముల ననుసరింపవలసి యుండును. అదిగాక, ఈ దేశమున ఒకవైపున అపారమగు ప్రకృతినంపదయు మరియొకవైపున అనంతమగు మానవ శక్తియునుగలదు. ఈ రెండు విధములగు శక్తులను సంఘాభివృద్ధికి దోడ్పడునటు లుపయోగమునకు దెచ్చుటకు సహకారోద్యమము కంటె నుత్తమమగు మార్గము గనుపింపదు.

ఇందుకు పైనాయేతాత్పర్యాణము. అచటి ప్రజలు స్వదేశరక్షణకొరకు సంగ్రామమున నిమగ్నులై యుండికూడ, సహకార పద్ధతులపై పలువిధములగు పరిశ్రమలను నెలకొల్పుకొని, తమదేశమును స్వయంసమృద్ధముగ నొనర్చుకొనగల్గిరి. శ్రీ రామదాసుపంతులుగారు నుడివినట్లు సుశిక్షితులను, సక్రమ ప్రవర్తనులును లగు సహకారోద్యమాభిమానులు తగినంత మందిని లభించుచో, ఈ దేశమునగూడ పరిశ్రమలతో తులతూగునటులొనర్చుట కష్టముగాదు. కాని ఇది ఒక్క అధికారేతరులగు ప్రజలవలననే జరుగు పనిగాదు. దీనికి ప్రభుత్వము వారు గూడ చేయూత యొసగి ప్రోత్సహించవలెను. ఈ దేశమున ప్రభుత్వము వారు అట్టి ప్రోత్సాహము నొసగుటకు మాను, అడుగడుగునకు జోక్యము గల్గించుకొనుచున్నారని శ్రీ రామదాసుపంతులుగారు దెలిపిన యభిప్రాయముతో నేకీభవించువారు చాలమంది గలరు. సహకారసంఘములు అధికారేతర సంస్థలుగ వ్యాపింపవలెననినయెడల క్రమముగ అధికారుల జోక్యము తగ్గవలసియున్నది. అందుకు మారుగా కాంగ్రెసు మంత్రివర్గములు పదవీపరిత్యాగ మొసర్చినప్పటినుండియు, సహకార శాసనముక్రింద నిబంధనల గావించుటలోను, వాని నమలు జరుపుటలోను గూడ అధికారుల జోక్యము అధికమైనది. దానిని కొంతవరకు తొలగించుటకుగాను, శాసనముక్రింద నిబంధనల గావించు అధికారములకు పరిమితులనేర్పరుపవలె నని శ్రీ రామదాసుపంతులుగారు గావించిన సూచనను, ఆమోదించనివారుండరు. నిబంధనల గావించుటకు, శాసనము నందు అపరిమితమైన అధికారముల కల్పించుకొను వాంఛ ఈ దేశమునందేగాక, అంగ్లదేశమున గూడ పెరిగిపోవుచున్నది. ఆ దేశమున చాలమంది ప్రముఖులగు న్యాయశాస్త్రవేత్తలు ఈ పద్ధతి నీతి ప్రముఖ ఖండించిరి. ప్రజాప్రాతినిధ్య పరిపాలన గల దేశములయందే అటులుండ, అధికారవర్గపాలిత మగు నీ దేశమున ఆపద్ధతిని నిరసింపవలసిన యవసరమెంత యధికమో వేరుగ చెప్పనక్కరలేదు.

ఇదిగాక, ఈ దేశమున గ్రామసహకార సంఘములు మొదలగు నుండి, రాష్ట్రీయసంఘము వరకు గూడ, పరిపాలక వర్గపు ఎన్నికలయందు అధికారుల జోక్యము లేకుండ జరుగుటలేదని పలువురు అధికారేతర సహకారనాయకులాక్షేపించుచుండిరి. అధికారులటుల జోక్యము గల్గించుకొనుచుండ సహకారసంఘములలో లోటులు గలవని అధికారేతర నాయకుల నిందించుటేమాత్రమును న్యాయముగాదు. కనుక సహకారోద్యమ మీ దేశమున త్వరితముగ వ్యాపింపవలెననినయెడల, బాధ్యత సంతను అధికారేతరుల పరమొనర్పవలెను. వారు పొరబాటు లొనర్చినపుడు నవరించుట తప్ప, అధికారు లెక్కువ జోక్యము గల్గించుకొనరాదు. ప్రస్తుత మీ దేశమున, సహకార సంఘములకు ప్రభుత్వమువారెట్టి ఆర్థిక సహాయమునుగాని, పెట్టుబడినిగాని యొసగుటలేదు. అట్టిచో, అధికారుల కీసంఘములపై అజమాయిషీకంటె యెక్కువ అధికారము గూడ అనవసరము. ఈ విధముగ సహకారచట్టముల నవరించువరకు, ప్రజలీ యుద్యమమువలని సంపూర్ణమగు లాభముల నందజాలరు.

వ్యాఖ్యలు-విమర్శలు

'ఆంధ్రరాష్ట్రం సిద్ధించటానికి అవకాశాలు వెనకటికంటె ఎక్కువగా కనిపిస్తున్నవి. ఆంధ్రులు తమ చిరమనోరథమైన ప్రత్యేక రాష్ట్రాన్ని పొందితీరుతారు. అయితే మనమందరమూ ఒక్కమాటపై వుండాలి' అని ఆంధ్ర మహాసభాధ్యక్షులు విజయనగరం మహారాజకుమార్ విజయానంద గజపతిగారు ప్రకటిస్తున్నారు.

* * *

శ్రీ విజయానందగారు ఆంధ్రమహాసభాధ్యక్షులుగా బ్రిటిషు ప్రభుత్వ ప్రతినిధిఅయిన సర్. స్టాఫర్డు క్రిప్సుగారి వద్దకు రాయబారం వెళ్లి ఆంధ్రరాష్ట్ర నిర్మాణావశ్యకతమనుగురించి క్రిప్సుగారికి నివేదించారు. క్రిప్సుగారు సావకాశంగా ఆలకించటమే కాకుండా భాషాప్రయుక్త రాష్ట్రనిర్మాణ సిద్ధాంతాన్ని సంపూర్ణంగా ఆమోదించారు. ఆమోదించడమే కాక, సోవియటు రష్యాలో భాషాప్రయుక్త సిద్ధాంతంపైన రాష్ట్రనిర్మాణం జరిగినట్టు నిదర్శనాలు కూడా చూపించారు.

* * *

అయితే, వెంటనే ఆంధ్రరాష్ట్రాన్ని నిర్మించే విషయంలో మాత్రం క్రిప్సుగారు కొన్నిప్రతిబంధకాలను సూచించారు. భారతదేశంయొక్క భావిరాజ్యాంగ నిర్ణయం భారతప్రజాప్రతినిధులద్వారానే జరగవలందులకు బ్రిటిషు ప్రభుత్వం అంగీకరించిందికాబట్టి, ప్రభుత్వాధికారం వదులుకొని పోజాయ్యే బ్రిటిషుప్రభుత్వం రాష్ట్రనిర్మాణాన్ని తలపెట్టడం కంటె, రాయల ప్రజాప్రతినిధి సభ (కాన్‌స్టిట్యుయంటు అసెంబ్లీ)ద్వారానే అది జరగటం యుక్తమని క్రిప్సుగారు భావించారు.

* * *

యుద్ధనిర్వహణ యోచనా నిమగ్నమైన బ్రిటిషువారి మనస్సిప్పుడు ఆంధ్రరాష్ట్ర నిర్మాణసమస్యపైన అంతగా ప్రసరించియుండకపోవచ్చు. భావిభారత రాజ్యాంగ నిర్ణయాన్ని గురించి బ్రిటిషుమంత్రివర్గం తరపున భారతీయులతో తేరమాడవచ్చిన సర్ స్టాఫర్డుక్రిప్సుగారు తెలిపిన చిక్కులు కూడా కొంతవరకు మన కర్థమయ్యేవే. ఆగం కానిదల్లా మా సమకాలిక ఆంగ్లపత్రిక 'ఫ్రీప్రెసు' సర్ విజయాగారి రాయబారంపైన అనుగ్రహించిన వ్యాఖ్యానమే.

"సమయంకాదు" అనే శీర్షికకింద సర్ విజయాగారి రాయబారాన్ని గురించి 4 వ తేది పత్రికలో వ్రాస్తూ, భారత స్వాతంత్ర్యాన్ని గురించీ, భారతదేశ సంరక్షణను గురించీ కాంగ్రెసు మహాసభ నిమగ్నమై వుండే ఈతరుణంలో ఆంధ్రరాష్ట్ర నిర్మాణం మొదలైన చిల్లరవ్యవహారాలను ప్రాముఖ్యంలోకి తెచ్చి, పెద్దసమస్యలను చిక్కాకు పరచడం యుక్తమైన పని కాదనీ, అందుచేత సర్ విజయావంటి వారుకూడా రాష్ట్రవ్యవహారాల నిప్పుడు కట్టిపెట్టవలసిందనీ మాసమకాలిక సోదరి సలహాయిచ్చింది.

* * *

'ఫ్రీప్రెసు' పత్రిక తమకు తోచినసలహా తానివ్వటానికి అభ్యంతర మేమీ లేదు. కాని ఆంధ్రరాష్ట్రసమస్య, భారతజాతీయసమస్యకు అడ్డుతగులుతుందని ఈ పత్రిక అభిప్రాయమైనట్టయితే, భాషాప్రయుక్తమైన ఆంధ్రరాష్ట్ర సమస్యను గురించి ఈపత్రిక ఇంకా కొంత తెలుసుకోవలసి వుందనే మా అభిప్రాయము. ప్రత్యేకాంధ్రరాష్ట్ర నిర్మాణం భారతజాతీయ సమస్యకు అంతరాయం కాదు సరికదా, జాతీయ సమస్యా పరిష్కారానికి ప్రత్యేకాంధ్రరాష్ట్ర నిర్మాణం చాలవరకు తోడ్పడుతుందనే చెప్పవచ్చు.

* * *

బ్రిటిషు యుద్ధమంత్రి వర్గం వారు భావి భారత రాజ్యాంగ నిర్ణయానికి ఏరాష్ట్రవిభాగాన్ని యితే ఆధారంగా పరిగణించారో, ఆ రాష్ట్రవిభాగాన్ని గురించి మరొక మా సమకాలికపోదరి 'హిందూ' మార్చి నెల 31వ తేది సంపాదకీయంలో ఇలా వ్రాసింది:

"బ్రిటిషు ఇండియాలోని రాష్ట్రాలు కృతిమంగా ఏర్పరుపబడినవేగాని, సహజమైన సిద్ధాంతాలమీద నిర్మింపబడినవికావు. చారిత్రక సంఘటనలవల్ల ఈ రాష్ట్రాలు నిర్మాణమైనవి. ఒకరాష్ట్రం నుంచి ఇంకొకరాష్ట్రాన్ని వేరుపరచేందుకు సహజమైన, విజ్ఞాన పూర్వకమైన ఐక్యత వీటిల్లో ఎక్కడాలేదు."

* * *

ప్రత్యేకాంధ్రరాష్ట్ర నిర్మాణానికి గల ప్రధాన కారణాల్లో ఇది వొకటి. ఈకారణం చూపుచునే కాంగ్రెసు మహాసభకూడా భాషాప్రయుక్తరాష్ట్ర సిద్ధాంతాన్ని, ఆంధ్రరాష్ట్ర నిర్మాణావశ్యకతను ఆమోదించి, కాంగ్రెసు వ్యవహారాల్లో ఈసిద్ధాంతాన్ని అమలు జరుపుతున్నది. గాంధీమహాత్ముడు కూడా తన అభిప్రాయాన్ని మరొక మారు వెలిబుచ్చి, సంశయాత్ములు సందేహాలను పోగొట్టినాడు. భావి భారత రాజ్యాంగనిర్ణయాన్ని గురించీ, భారత ప్రజానాయకులతో ముచ్చటించ వచ్చిన సర్ స్టాఫర్డు క్రిప్సుగారితో, అందులో ప్రధానభాగమైన ప్రత్యేకాంధ్ర రాష్ట్రనిర్మాణం విషయమై చర్చించటం అప్రస్తుత మేలా అవుతుంది?

* * *

భారతజాతీయ స్వాతంత్ర్యసమస్య తేలకపూర్వమే, ఇప్పట్టున ఈ యుద్ధంలోనే, ఆంధ్రరాష్ట్రాన్ని ప్రత్యేకంగా నిర్మించవలసిందని ఆంధ్రులెవ్వరూ ఆశించడం లేదు. కాని, భావిభారత రాజ్యాంగ నిర్ణయంతో బాటు ఆంధ్రరాష్ట్ర నిర్మాణం కూడా జరిగితీరాలి. ఆంధ్రుల ఔదాసీన్యం చేత సైతేనేం, పరుల ప్రాతికూల్యంచేత సైతేనేం ఇదివరలో ఆంధ్రులకు న్యాయం జరగలేదు. ఇకముందట్లా కారాదు.

* * *

శ్రీ విజయానందగారు సర్ స్టాఫర్డుగారితో సంభాషించటానికి డాక్టరుపట్టాభిగారిని కూడా ఆహ్వానించారనీ, కాంగ్రెసు వర్కింగు కమిటీ, సంస్థాన ప్రజల సమావేశాలతో తీరుబడి లేదనే కారణంచేతనే డాక్టరు పట్టాభిగారు రాజాలమన్నారనీ ఫ్రాన్సు 'ఫ్రీప్రెసు పత్రిక ఇంకా ఇట్లా అంటున్నది. "తీరుబడి వుండినప్పటికి ఆంధ్రరాష్ట్రాన్ని గురించి సర్ విజయాగారు బయలుదేరి దీసిన 'అప్రస్తుతమను' (Untimely) ఈ వుద్యమాన్ని డా॥ పట్టాభిగారు బలపరచరాదు."

* * *

డాక్టరు పట్టాభిసీతారామయ్యపంతులంగారు 'ఫ్రీప్రెసు' పత్రిక అభిప్రాయంతో ఎంతవరకు ఏకీభవిస్తారో మేము చెప్పలేము. 'ఫ్రీప్రెసు' పత్రిక వెల్లడించిన అభిప్రాయమే శ్రీ డాక్టరుగారికి వున్నట్టయితే వారు 'ఇదిమూడదు, నేనీపని చేయను' అని నిక్కచ్చిగా, నిర్మొహమాటంగా చెప్పి వుండేవారే. అట్లాగాక, కార్యాంతరనిమగ్నతవల్ల తాము ఆంధ్రమహాసభ అగ్రగణ్యులనితో క్రిప్సుగారివద్దకు రాలేమన్నంత మాత్రాన ఆంధ్రరాష్ట్ర నిర్మాణవిషయంలో శ్రీ పట్టాభిగారు సర్ విజయాగారికంటెతక్కువ శ్రద్ధగలవారని భావించవలసినపని లేదు.

* * *

మీదుమిక్కిలి, శ్రీ పట్టాభిసీతారామయ్యపంతులుగారి అనూల్యసహాయంతోనే సర్ స్టాఫర్డు క్రిప్సుగారికి తాము దాఖలుచేసిన విజ్ఞప్తి తగురీతిచేశామనీ, ఆంధ్ర సమస్యలలో సిద్ధహస్తులైన శ్రీ పట్టాభిగారి సహాయం చాలా గైకొంటేనేనీ సర్ విజయాగారే అంటున్నప్పుడు ఇతరులు కాదనకోవలసిన అవసరం ఎంతమాత్రంలేదు.

కర్నలు జాన్సను, పండిత నెహ్రూ సంభాషణలు

వర్కింగుకమిటీకి నివేదనము

కాంగ్రెసు వర్కింగుకమిటీ సమావేశము

న్యూఢిల్లీ, ఏప్రిలు 6:—

నిన్నసాయంత్రం రూజ్వెల్టు అధ్యక్షుని ప్రతినిధిగావచ్చిన కర్నలు జాన్సన్‌గారును పండిత నెహ్రూగారును మూడు గంటలసేపు మాట్లాడిరి. అది కేవలము యిష్టాగోష్ఠిగా మిత్రుల మధ్య సంభాషణగా జరిగినట్లును, యిట్టి సంభాషణ రాజకీయనాయకులతో నికముందు జరుగుననియు మొట్టమొదట పండిత నెహ్రూతో మాట్లాడిరనియు దెలియుచున్నది.

కాంగ్రెసు వర్కింగుకమిటీ యీ ఉదయం రెండుగంటల సేపు సమావేశమయ్యెను. మరల సాయంత్రం 3 గంటలకు సమావేశమగును. పండిత జవహర్లాలుగారు తమతో నిన్న సాయంత్రం కర్నలు జాన్సను మాట్లాడిన యంశముల నన్నింటిని వర్కింగుకమిటీకి నివేదించినట్లు మౌలానా అజదు పత్రికాప్రతినిధులతో జెప్పిరి.

ఇవ్వాళ సర్ స్టాఫర్డుక్రిప్సు దగ్గరనుంచి ఒకలేఖ రావచ్చు ననుకొనుచున్నట్లు మౌలానా అజదు పత్రికాప్రతినిధులతో జెప్పిరి.

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:—

అమెరికా మంత్రి లూయీ జాన్సనుగారు పండిత నెహ్రూగారితో మాట్లాడిన అంశముల సారాంశమును రూజ్వెల్టుగారికి కేబిలు ద్వారా తెలియజేసినట్లు యునైటెడుప్రెసు దెలియుచున్నది.

ఈ సంభాషణలలో క్రిప్సు సూచనలు, కాంగ్రెసు వైఖరిపై అమెరికా ధోరణి, యుద్ధమును గురించి భారతదేశవైఖరి, భారత సమస్యాపరిష్కారమును గురించి రూజ్వెల్టుగారి అపేక్షలు మున్నగు నంశములు చర్చించినట్లు దెలియును. నెహ్రూ-జాన్సను సమావేశమును బట్టి చూడగా, ఇండియా బ్రిటషు రాయబారములలో రూజ్వెల్టుగారు స్వయముగా కల్పించుకొనుచున్నట్లు చంకింగు వార్త ధ్రువపడుచున్నది.

రూజ్వెల్టు ఉత్తరమేమీ పంపలేదు

అమెరికా అధ్యక్షుడు రూజ్వెల్టుదగ్గరనుంచి ఉత్తరమేమియును లూయీ జాన్సనుగారు తనకియ్యలేదని పండిత జవహర్లాలు నెహ్రూ యునైటెడు ప్రెసు ప్రతినిధితో చెప్పిరి.

"మేము చాలా విషయములు మాట్లాడితిమి" అని పండిత నెహ్రూగారనిరి. జాన్సనుగారు కాంగ్రెసు అధ్యక్షుడు మౌలానాఅజదుగారిని యితర కాంగ్రెసు నాయకులను జూచి స్వయముగా కాంగ్రెసును గురించి, భారత పరిస్థితుల గురించి తెలుసుకొనెదరని తెలియుచున్నది.

క్రిప్సుగారి ప్రయత్నముల ఫలితం నేడో రేపో తెలుస్తుంది

ఢిల్లీ, ఏప్రిలు 6:—

"ఇండియాలో క్రిప్సుగారి ప్రయత్నముల ఫలితము నేడు సాయంకాలమునగాని రేపు పొద్దున్నగాని నిర్ధారణగా తెలుస్తుంది. ఇది విఫలము కాకుండా వుండేలాగు చేయుటకు గట్టిప్రయత్నాలు జరుగుతూవున్నాయి. భారత కాంగ్రెసు కార్యసంఘ సభ్యులు యెల్లుండి ఢిల్లీ నుంచి బయలు దేరి వెళ్లాలనుకుంటున్నారు." అని తెలిసింది.

మస్లిం స్త్రీలు: రాజకీయములు

భారత స్త్రీల ముస్లింలీగుసభ

మహమ్మదాలీ బేగంగారి అధ్యక్షత కింద జరుగుట

అలహాబాదు, ఏప్రిలు 5:—

అఖిలభారత స్త్రీల ముస్లింలీగు సభ యీవాళ మధ్యాహ్నం ముస్లింలీగు పెండాలులో మహమ్మదాలీ బేగంగారి అధ్యక్షత కింద జరిగింది. సభకు పెక్కువేలమంది ముస్లిము స్త్రీలువచ్చారు. జిన్నాగారిసోదరి ఫాతిమా కన్య, హరూనుసతి, సిద్దికు ఆలీఖానుసతి, లాహోరులో జిన్నా కాలేజి ప్రిన్సిపాల్ ఫాతిమా బేగం, అయిజజుర్రసలుసతి, వసీంసతి, డాక్టరు అబ్దులు రహహరూనుసతి, జుబయిదు అహమదు సతి గార్లు మొదలైన ప్రముఖురాండ్రు చాలామందికూడా సభకు వచ్చారు. ఖురానులోని వాక్యాలను ఇక్బలుగారి జాతీయ గీతములను మొదట చదివారు. సన్మాన సంఘాధ్యక్షురాలు మహమ్మదు హుస్సేను సతిగారు స్వాగతోపన్యాసమును చదివారు. తర్వాత అధ్యక్షురాలు భేగం మహమ్మదాలీగారు యీలాగు చెప్పారు. ఈరాజకీయ సభకు పెక్కువేలమంది ముస్లిము స్త్రీలు రావడం వల్లనే ముస్లిము స్త్రీలలో కూడా రాజకీయ పరిజ్ఞానము చాల అధికమైనట్లు తెలుస్తూవుంది. ముస్లిము స్త్రీలు విద్య, ఆర్థికములు, రాజకీయములు వీటిని గురించి చాలా అధికముగా పనిచేస్తూ ఉండవలెను. మతసిద్ధాంతములకు విరుద్ధములుగా ఉన్న సాంఘిక పద్ధతులను వదలివేయవలెను. ఇండియాలో కాంగ్రెసు బ్రిటిషు దొరతనము ముస్లిము లీగు యివి మూడు న్నూ మిక్కిలి శత్రుసంస్థలు, ముస్లిముల నడచివేయుటకు కాంగ్రెసువారున్నూ, దొరతనంవారున్నూ కూడా గట్టిప్రయత్నమును చేస్తున్నారు. ఇండియాలో పాకిస్తాను యేర్పడకతప్పదు. ముస్లిములు వక ప్రత్యేకజాతికి చేరినవారని దేశంలో అన్నిపార్టీలవారుకూడా గుర్తించవలెను."

"అఖిలభారత స్త్రీలసభమీద యీ సభవారికి విశ్వాసములేదు" అనే తీర్మానమును హఫీజుఖుద్దీసుసతి (సూరటు)గా రుపపాదించారు. ఫాతిమాబేగం (లాహోరు)గా రనుపదించారు. ఈ తీర్మానము యేకగ్రీవముగా ఆమోదించబడెను. ఈ సభలో సభ్యులుగా వున్నవారిలో చాలామంది భారతస్త్రీల సభలోకూడా సభ్యులుగావున్నారు. వీరందరు భారతస్త్రీల సంఘసభ్యత్వములకు రాజీనామాల నిచ్చారు.

పాకిస్తాను తీర్మానమును హరూను సతిగా రుపపాదించారు. వసీంసతిగా రనుపదించారు. ఇదికూడా యేకగ్రీవముగా ఆమోదించబడెను.

గాంధి మహాత్ముడు

వార్ధా తిరిగి వచ్చిరి

వార్ధాగంజి, ఏప్రిలు 6:—

గాంధి మహాత్ముడు తమ కార్యదర్శి ప్యారీలాలుగారితోగూడా ఢిల్లీకి నిన్నరాత్రి తిరిగి వచ్చిరి.

మిత్రమండలికి విమాన బలాధిక్యత

ఈక్వేటరుకు దక్షిణమున

ఆస్ట్రేలియాకు భయము తీరింది

మోర్సుబీ డార్వినులపై శత్రువిమానదాడులు

సిడ్నీ, ఏప్రిలు 5:—

జపానుతో యుద్ధప్రారంభమైనప్పటికి ఇప్పటికి చాలా మార్పు ఉన్నదనియు, ఈక్వేటరుకు దక్షిణమున ప్రతిచోటను మిత్రమండలి విమానములే యెక్కువగా నున్నవి.

ఆస్ట్రేలియాకు అమెరికా సంయుక్తరాష్ట్రము లెంత సైన్యము పంపినను పంపవచ్చును. ఆస్ట్రేలియాలో అందుకు తగిన వసతులు కల్పించిరి. జపాను ఆస్ట్రేలియాకు పంపగల సైన్యము కన్న పెద్ద సైన్యమును అమెరికా సంయుక్తరాష్ట్రములు పంపగలదని ధైర్యముగా నున్నది. ఆస్ట్రేలియా ఏ మాత్రమును భయపడుట లేదు.

శత్రు విమానదాడులు

7 జపాను బాంబరు విమానములు ఏప్రిలు 5 వ తేది న్యూగినీలో మోర్సుబీపైన దాడి గావించెను. ఒక శత్రు విమానము కూలినది. ఆస్ట్రేలియాలో డార్వినుపై నిన్న జరిగిన దాడిలో మరి రెండు జపాను విమానములు నాశనమైనట్లు తెలియుచున్నది.

డార్విన్‌పైన ఆదివారం మధ్యాహ్నము గూడ దాడి జరిగెను. నష్టము స్వల్పము.

మిత్రమండలి విమానదాడులు

టిమారులో కోసాంగువిమానాశ్రయముపై మిత్రమండలివిమానములు బాంబులు వేయగా చాలామంటలు బయలుదేరెను.

నిమ్నజాతినాయకుడు జిన్నాగారికి సన్మానపత్రమును సమర్పించుట

అలహాబాదు, ఏప్రిల్ 5:—

నేడురాత్రి భారత ముస్లింలీగు సభలో కాశీ సంస్థానములో నిమ్నజాతుల సంఘము అధ్యక్షుడు సహదేవ ప్రసాదుగారు జిన్నాగారికి వేదికమీద సన్మానపత్రమును సమర్పించారు.

అంకారా బాంబు విచారణ

సోవియటు పౌరులను నిందించినందుకు ఆక్షేపణ

కోర్టు, ప్రాసిక్యూటరు పక్షపాతంగా నున్నారని సోవియటు నింద

మాస్కో, ఏప్రిల్ 5:—

బాంబుప్రేలి, అంకారాలోని నాజీ రాయబారి వాన్‌పాపెన్ కొద్దిలో తప్పించుకొన్న సందర్భమున బాంబు ప్రేలుడు కారకులని ఇద్దరు సోవియటుపౌరులను ఇద్దరు టర్కీవారిని అంకారాకోర్టులో విచారణ చేయుచున్న దానినిగురించి అధికార సోవియటు వార్తాసంఘము నేటిరాత్రి ఇట్లు ప్రకటించినది:—

"ఈ వ్యవహారంలో వారికి సంబంధము లేకపోయినా, ఇస్టాంబూలులోని ఒక సోవియటుసంస్థ ఉద్యోగులైన ఇద్దరు సోవియటు పౌరులు పల్లావు, కార్నిలావు అనువారిపై కేసు పెట్టి విచారణ జరపడం క్షంతవ్యంకాదు ఇద్దరు టర్కీషునిందితులు తాము సోవియటు పౌరులతో సంబంధం కలిగియుండేమని ఆరోపించుట ఎంతస్పష్టంగా అసత్యమో, ఈ సోవియటు పౌరులను ఈ అపఖ్యాతికారకమైన "హత్యాయత్నము"లో ఏమాత్రం సంబంధము లేదన్న విషయము అంతస్పష్టమయినదే. అంకారాకోర్టుపక్షపాతంగాని, అసలు దోషులను జాచి పెట్టి, మరెవ్వరినో ఊహాలతో కల్పించుటకు ఎందుకోపూనుకొన్న ప్రాసిక్యూటరు యత్నములుగాని ఎందుకు పనికిరాను. నిందితులైన సోవియటు పౌరులకు తొలిపరిశోధన, విచారణ పత్రికులను రహస్యభావంలోకి తర్జుమాచేసియిచ్చుట మొదలగు సామాన్యహక్కులుకూడ లేకుండ జేయుట అంకారా జడ్జీలకు ఎంతమాత్రము ఉపయోగించదు."

ఐరావతి రంగము

మార్పు లేదు

న్యూఢిల్లీ, ఏప్రిలు 6:—

ఐరావతీరంగ పరిస్థితిలో మార్పులేదని బర్మా అధికారప్రకటన తెలుపుచున్నది. నిన్న శత్రు విమానములు బాంబులు వేయుట, పరిశీలన జరుపుట తప్ప మరేమీ శత్రు సంచలనము లేదు. ఐరావతీనది తూర్పు తీరమున శత్రు ముందరిసేనలు న్యూంగ్‌బింజీక్ ప్రాంతమున నున్నట్లు గుర్తింపబడెను.

ఫిలిప్పైన్సు

సముద్ర మార్గంగా శత్రుసేన దిగజూచుట

యత్నము విఫలమైనది

వాషింగ్టను, ఏప్రిలు 5:—

అమెరికను ప్రకటన:—

"మనిలాసముద్రము మీదుగా బాటాన్ ప్రదేశము తూర్పుతీరమున దిగుటకు శత్రువు నిన్నరాత్రి ప్రయత్నించెను. శత్రుసైకుల పెక్కింటు కొనివచ్చిన బోట్లలో అనేకము మా కోస్తా ఫిరంగులు గుంచివేసెను. మిగతవి అతి శీఘ్రముగా పారిపోయినవి. ఈ పడవలలో 75 మిలిమిటర్ల ముఖరంధ్రము గల ఫిరంగు లుండెను. శత్రువుకు ఈ ఫిరంగు లెక్కువగా అక్కరకు రాలేదు. ఫలితార్థము, శత్రు సైనికు లెవ్వరు కోస్తాలో దిగ గలుగలేదు. శత్రు సైనికులు చాలామంది మరణించిరి.

నేలమీద పోరాటం

బాటాన్ ప్రదేశములో నున్న అమెరికను సేనలయొక్క మధ్యభాగముపైన "పాక్ ట్రూప్స్" అని పేరుపోయిన జపాను సైనికదళములు విజృంభించినవి. చాలా ఫిరంగులు ప్రయోగించి కొద్దిగా ముందుకు రాగలిగెను గాని శత్రుసైనికులకు తీవ్రమగు నష్టము కలిగినది."

చైనా యుద్ధం

శత్రుదాడులు తిరుగగొట్టబడెను

బొంబాయి, ఏప్రిలు 5:—

చుంకింగునుండి అధికారవార్తాసంఘము ప్రకటించిన నేటి యుద్ధశాఖా ప్రకటనలో, దక్షిణషాన్సీలో సైనికసేనలు కొన్ని ఆయుధపుట్లపైన దాడి జరిపిన వని తెలుపబడెను. వారు అనేక శత్రుస్థానములలో చొచ్చుకొని వెళ్లిరి. జపానువారికి 100 జననష్టం కలిగినది.

హూపేలో జపానువారు ఆక్రమించియున్న ఇచాంగు, వుచాంగు, సియాంగ్యాంగు నదుల సంగర గల కొద్దినదులందు ఘర్షణలు జరిగినవి. అన్నిజపానీయదాడులు తిరుగగొట్టబడెను. శత్రువుకు చాలా నష్టం కలిగించబడెను-అని ఆ ప్రకటన తెలిపినది.

మద్రాసులో బ్లాకవుటు

ప్రభుత్వకారణముల వివరణ

ప్రజలకు హెచ్చరిక

ప్రభుత్వం వారు యిట్లు ప్రకటించుచున్నారు:—

నిన్నరాత్రి మదరాసులో దీపాలుపూర్తిగ ఆర్పివేయుటకు కారణం, బంగాళాఖాతంలో జపాను నౌకాదళం నవుకలనన్నట్లు తెలియవచ్చుటే. అందుచే మదరాసునకు నిమానదాడిగాని, నౌకలనుండి దాడిగాని వచ్చేప్రమాదం ఎక్కువయింది. అట్టి దాడియే వచ్చినయెడల, ప్రజలు ఎ ఆర్. పి. నిబంధనలను అతిశ్రద్ధగ అనుసరించవలెనని ఘట్టిగా సలహా చేయబడుచున్నారు. నిర్భయసూచన వినేవరకు రక్షణ సుహాలందు దాగియుండవలెను.

మోటారు పన్ను వాపసు

మదరాసు, ఏప్రిలు 6:—

మోటారుబండ్ల పన్ను వాపసు యిచ్చు ఉద్యోగులు, పెట్రోలు కూపన్లు వాపసు యివ్వక పోయినాగూడా ఆదివరకు వసూలయిన పన్ను వాపసు యివ్వవచ్చునని, ప్రభుత్వంవారు నిబంధనలు సవరించిరి. కాని కూపను లెందుకు అధికారులకు యిచ్చివేయలేదో సంతృప్తికరమగు కారణములు తెలుపవలసి యుండును.

ప్రత్తివిత్తుల గ్రాంటు

బళ్లారి, అనంతపూరు జిల్లాలకు రూ. 1 లక్ష

మదరాసు, ఏప్రిలు 6:—

బళ్లారి అనంతపురం జిల్లాలలో నెం. 1 ప్రత్తివిత్తులు ఐదేండ్లవరకు పంచియిచ్చుటకై రూ. 1 లక్ష గ్రాంటుచేయాలని వ్యవసాయశాఖ డైరక్టరుగారి సూచనను ప్రభుత్వంవారు ఆమోదించిరి.

ఇండియను సెంట్రలు కాటనుకమిటీవారు రూ 48000 యీ స్కీముక్రింద ఉద్యోగులకు ఖర్చు గ్రాంటుచేసిరి.

తిరుపూరు, కోయంబతూరు, సేలం ప్రాంతాలందు సి. ఓ. కంబోడియా ప్రత్తి యెస్కవచేయుటకు పంచుటకును ప్రభుత్వవారు పెట్టుబడిఖర్చు రూ 7,000 సాలీనా ఖర్చు రు 44,000 ప్రభుత్వంవారు మంజూరు చేసిరి.

చంగల్పట్టు జిల్లాలో ధాన్యం పరిశోధన కార్యాలయం స్థాపించుటకు పెట్టుబడి ఖర్చు రూ 18.00 రూ 15, 000 సాలీనా ఖర్చు మంజూరు చేసిరి.

విశాఖపట్నం జిల్లాలో సోంపేటలోను, ఇచ్ఛాపురం తాలూకాలోను తేనె పరిశ్రమ గృహపరిశ్రమగ స్థాపించుటకు ప్రభుత్వంవారు నిశ్చయించిరి.

బర్మాలో బ్రిటిషు యెత్తులు

వ్యవధిపొందుట, శత్రువుకునష్టం కలిగించుట

లండను, ఏప్రిలు 5:—

బర్మాలో బ్రిటిషు సైన్యతంత్రము రెండు ఉద్దేశములతో నడుపబడుచున్నది. (1) వ్యవధిపొందుట (2) ఇంకా సంఖ్యాధిక్యత గల శత్రువుకు సాధ్యమైనంత ఎక్కువ నష్టములను కలిగించుట, అని ఇవాళ లండను అధికారబృందములు అభిప్రాయం తెలిపిరి.

అమెరికను వర్తకనావ ముంపు

వాషింగ్టను, ఏప్రిలు 5:—

అట్లాంటిక్ కోస్తా ప్రాంతమున మధ్యరకం పైజు యునైటెడు స్టేట్సు వర్తకనావ టార్పెడో చేయబడినదని నౌకాశాఖవారు ప్రచురించిరి.

క్రిప్సుగారు తన ప్రకటనను నేడు మౌలానా అజదుగారికి పంపుతారు

ఢిల్లీ, ఏప్రిలు 6:—

మౌలానాఅజదుగారు నీలాగు చెప్పారు:—

క్రిప్సుగారు తన ప్రకటనను యీవాళ నాకు పంపుతారని నేననుకుంటున్నాను. అది నాకుచేరిన తరువాత కాంగ్రెసు కార్యసంఘంవారు దానిని గురించి చర్చిస్తారు. అందువల్ల కార్యసంఘంవారి తీర్మానమును రేపు పొద్దున్న ప్రకటించుటకు వీలుండదు. అది బహుశా రేపు సాయంకాలం ప్రకటించబడును.

ఆంధ్రదేశ వార్తలు

నరసాపురం

ఏప్రిలు 4:— శ్రీయుత భాస్కర్ల ఈశ్వరుడుగారు పట్టణ కాంగ్రెసు కార్యదర్శిగా ఎన్నుకోబడెను. ఆసభలోనే జాతీయ వారమును జరుపుటకును నరసాపురంలో శాంతిసైన్యమును ఏర్పాటు చేసి తగుశిక్షణ నిచ్చుటకును తీర్మానింపబడెను. (స్వ. వి.)

చిత్తూరు

ఏప్రిలు 4:—మొన్నటిదినము చిత్తూరు తాలూకా, గంగాధర నెల్లూరు గ్రామమందు తాలూకా సంఘముతరపున కూడినసభలో చిత్తూరు నాయకులు శ్రీ పొలకల రామచంద్రారెడ్డిగారు, శ్రీ కె. వరదాచార్యులు ఎమ్. ఎల్. ఏ. గారు, శ్రీ రాజా రెడ్డిగారు శ్రీ డి. శ్రీనివాస అయ్యంగారు, శ్రీ విశ్వనాథంగారు గ్రామనిర్మాణ కార్యములు, శాంతిసైనికుల నేర్పరుచుట, తాత్కాలిక దేశ పరిస్థితులు మున్నగు నంశములను గూర్చి విపులముగా బోధించిరి. (స్వ. వి.)

వేగాయమ్మపేట

ఏప్రిలు 4:—తూర్పుగోదావరిజిల్లా వేగాయమ్మపేట శ్రీ మహాలక్ష్మమ్మ హిందూ మధ్యమ పాఠశాలా చతుర్దశ వార్షికోత్సవము 2-4-42 వ తేదీని సదరు పాఠశాలా పోషకులగు మ-రా-శ్రీ శ్రీ రాజా వాడ్రేవు విశ్వనుందర రావు బహద్దరు, వేగాయమ్మపేట వగైరా యెస్టేట్ల జమీందారువారి అధ్యక్షతను జరిగినది. విద్యార్థులచే అహల్యాశాటక ప్రదర్శనము, చిత్రపేమ ప్రదర్శనము, ఆటలపోటీలు, విద్యార్థులకు అల్పాహార విందు, బహుమతులతో కార్యక్రమము జయప్రదముగా జరిగినది. (బ. వి.)

ప్రొద్దుటూరు

ఏప్రిలు 4:—నిన్నటి సాయంత్రము జార్జి కారోనేషన్ క్లబ్బునందు యిచ్చట సబు మేజస్ట్రేటుగానున్న శ్రీ వి. శామరావుగారి చిత్రపటమును క్లబ్బు అధ్యక్షులగు బారట్లా బి. లక్ష్మిరెడ్డిగారు బహిర్గత మొనర్చిరి. శ్రీ శామరావుగారు సబు మేజస్ట్రేటు పదవినుండి విరమించి వారి స్వగ్రామము జేరుసమయమున క్లబ్బు మెంబర్లు వారిని జ్ఞాపకమునందుంచుకొనుటకై వారిచిత్రపటమును నిల్పికొనిరి. ఉపాహార విందుతో సభ ముగిసెను. (స్వ. వి.)

శిరుగువ్వ (బళ్లారిజిల్లా)

ఏప్రిలు 4:—పోయిన యుగాదిపండుగ రోజున ఈ గ్రామములో ఒక వాచనాలయము స్థాపింపబడినది శ్రీ వి. వీరణ్ణగారు వాచనాలయమునకుగాను తమ ఇండ్లలో ఒకటిని అద్దెలేకుండా వుచితముగా ఇచ్చియున్నారు.

శ్రీరామనవమి వుత్సవము వాచనాలయములో మిగుల విజృంభణతో జరిగినది. వే॥ రాఘవేంద్రాచార్లు, బలకుంది, వీరనీతాకల్యాణము, రామజననము, విరాట పర్వము ఈ పుణ్యకథలను హరికథా కాలక్షేపము జరిపిరి. (బ. వి.)

అనంతపురం

ఏప్రిలు 4:—అనంతపురం మునిసిపల్ హైస్కూలు వార్షికోత్సవము నిన్న సాయంకాలం ఉత్సాహముగా జరుపబడెను.

మైసూరుస్టేటు విద్యాశాఖా డైరెక్టర్ శ్రీ ఎ. ఆర్. వాడియా ఎం. ఎ., బి. హెచ్. డి. గారు అధ్యక్షతవహించిరి.

నిన్న ఉదయమే విద్యార్థులకు, పాత విద్యార్థులకూ స్కూలుటీచర్లకూ, సర్వెంట్సుకూ ఆటలపోటీలు జరిగినవి. మధ్యాహ్నం వెయ్యిమందికి విద్యార్థులకూ ఇంకా పురపెద్దకు అల్పాహారవిందు చేయబడెను.

సాయంకాలం ఐదుగంటలకు స్కూలు ఆవరణములోనే బహిరంగ సభ జరిగెను. వినోదములు, బహుమానములు పంచిపెట్టుట జరిగినతర్వాత అధ్యక్షులు ఉపన్యసించుచు స్కూలు విద్యార్థులకు హితబోధచేసిరి.

విద్యార్థులచే తెలుగు, కన్నడము, ఇంగ్లీషు, హిందూస్థానీ నాటకములు ప్రదర్శింపబడెను.

అనంతపురము జిల్లా సూపరింటెండెంటుగా నుండిన శ్రీ ఎస్. పార్థసారథిఅయ్యంగారు ఎం ఏ. బి. యల్ ఇచటినుండి మార్పుచేయబడి, వారి స్థానే కృష్ణమూనన్‌గారు నియమింపబడి భార్జీ తీసుకొనిరి. మునిసిపలు కమిషనరుగానుండిన శ్రీ పొణకా పిచ్చిరెడ్డి ఎం. ఎ. బి. యల్ గారు తిరుపతికి మార్చబడిరి. క్రొత్తగా నియమింపబడిన కమిషనరుగారు వచ్చి చార్జుతీసికొనిరి.

ఉరవకొండలో నిన్న సాయంకాలము అబులీరజాక్ సాబుగారి అధ్యక్షతను జరిగిన సభలో కొద్దిరోజుల క్రిందనే విడుదలయిన ఆంధ్రరాష్ట్రకాంగ్రెసు సంయుక్త కార్యదర్శి శ్రీ నీలం సంజీవరెడ్డిగారికి సన్మానము జరుపబడెను.

ధర్మవరంలో కలరా

క్రమముగ హెచ్చుగుచున్నది

(స్వకీయవిలేఖరి)

ధర్మవరము, ఏప్రిలు 2:—

గత మాసమున అనంతపురమున కలరా పొడచూపినపుడే యది యచటకూడ వ్యాపించు నను చున్న వారి భయము సత్యమైనది. అనంతపుర మిచటికి సమీపమునుండి జనులరాకపోకలు హెచ్చుగా నున్నది. శ్రీరామనవమినాడీ యూర కలరా ప్రారంభమై రెండు దినములలో హెచ్చినది. మొన్న నిన్నను మరల చెలరేగి ప్రతిదినము దాదాపు 10 మందికి పోకట 4, 5. మరణములు సంభవించుచున్నవి. నిన్న నొక హయిస్కూలు విద్యార్థి మరణించెను. డిస్ట్రిక్ట్ హెల్త్ ఆఫీసరు మొన్నటి చిప రిస్థితి గమనించి వెంటనే వెళ్లిపోయిరి. జనులును విద్యార్థులును కొంతమంది యూరువిడిచి పోవుచున్నారు. విద్యార్థులు వార్షికపరీక్షలు కూడ లెక్కింపక భయపడిపోవుచున్నారు.

నిన్నటినుండి కాఫీహోటళ్లును, సినిమా ప్రదర్శనములు నిల్పబడినవి.

డి. హెచ్. ఓ. గారు మాత్రము పాఠశాలలు మూయ నవసరములేదని డి. బోర్డు స్పెషలాఫీసరుగారికి చెప్పియున్నారు.

యూనియన్ బోర్డు ఛేర్మను ఆయుర్వేద వైద్యులనను శ్రీ డి. ఏ. విశ్వనాథరావుగారు అందరికి ఔషధము నిచ్చుచున్నారు.

అమలాపురం కో-ఆపరేటివ్ బ్యాంకు

అమలాపురం, ఏప్రిలు 4:—

అమలాపురం కో-ఆపరేటివ్ బ్యాంకు మార్కెటిబ్యాంకు బోర్డుఆఫ్ డైరక్టర్లు నిన్న సమావేశమై ఈక్రింది కార్యవర్గమును ఎన్నుకొనిరి.

అధ్యక్షులు శ్రీ సత్తిరామన్న, శ్రీ ఆర్. రామకృష్ణరాజు (ఉపాధ్యక్షులు), శ్రీ పాలెపు లక్ష్మీనరసింహం (కోశాధికారి), శ్రీ కూచిమంచి వెంకటరత్నం (కార్యదర్శి)

హెంగవేట

ఏప్రిలు 4:—ఇచ్చట మునిసిపల్ హైస్కూలు ఆఫీసరుగా వుండిన శ్రీ గోపాలరావుగారిని అనంతపురమునకును అనంతపురమునిసిపల్ హైస్కూలు ఆఫీసరుగా వుండిన శ్రీ కృష్ణమూర్తిగారినిఇచ్చటికిని మార్చియున్నారు. కృష్ణమూర్తిగారు నిన్నటిదినము ఛార్జి తీసికొనిరి.

ఈ ప్రాంతమున అచ్చటచ్చట కలరా వుండుటచే ఈతూరి పాంపు రథోత్సవమునకు ప్రజలు వెళ్ళకుండులాగున ప్రభుత్వమువారు ఏర్పాటు గావించిరి. ఈ పట్టణమున ప్రారంభమున ఒకటి రెండు కేసులు అయినవి. కాని మునిసిపల్‌వారు గైకొన్న శ్రద్ధవలన అంతటితోనే ఆగిపోయినది. వ్యాధి సోకినవారును చాలా తక్కువయే. (స్వ. వి.)

కాళహస్తి

ఏప్రిలు 4:— శ్రీ కాళహస్తి బజారువీటలో శ్రీ కన్యకాపరమేశ్వరి గ్రంథాలయపు ప్రథమ వార్షికోత్సవము 2 తేదీని డా॥ ఎలుకూరి ఆదినారాయణమూర్తిగారి అధ్యక్షతను జరుపబడెను. వార్షిక నివేదిక చదివినయనంతరము అనేకులు గతసంవత్సరపు స్వానధనము వెల్లడిచేసిరి. గ్రంథాలయపు యభ్యుదయముగూర్చి తగు సలహాలనిచ్చిరి. పురవాసులలో 9 మంది కమిటి సభ్యులుగ ఎన్నుకొనబడిరి. వచ్చిన సభ్యులు విరాళములు, గ్రంథములు యిచ్చిరి. అంత్యమున అధ్యక్షులు గ్రంథాలయమును గురించియు, యువకులగు స్థాపకులను మిక్కుటముగా కొనియాడుచు సభను ముగించిరి. (బ. వి.)

వెనుకొండ

ఏప్రిలు 3:—ఈ తాలూకా జమాబందీ లెక్కలు యీ నెల 19 వ తేదీనుండి నిన్నటి వరకు యీ డివిజన్ సబ్‌కలెక్టరు జనాబ్ మిర్జా మహమ్మద్ బేగ్ సలమనీ బహద్దూర్ గారిచే చూడబడినవి. మొన్నటిదినం సదరీ సబ్‌కలెక్టరుగారి అధ్యక్షతను యీతాలూకా రైతుల సమావేశము జరిగెను. ఆధునిక వ్యవసాయపద్ధతులను గురించియు, వ్యవసాయాభివృద్ధి కమిటీల అవశ్యకతలను గురించియు, సుపన్యాసము లివ్వబడెను.

నిన్నటిదినం యీయూరి విద్యార్థుల సంఘము (స్టూడెంట్సు ఫెడరేషను)యొక్క మహాజనసభ శ్రీ. కె॥ వి॥ రామదాసుగారి అధ్యక్షతనుజరిగి, జాతీయవారమును వైభవముగా జరుపవలెననియు, రాబోవు జూన్ మాసమున సదరీ సంఘముయొక్క వార్షికోత్సవము జరుపవలయుననియు తీర్మానములు గావించిన పిమ్మట సభ ముగిసెను.

ఈయూరి యందుండు శ్రీ రామమందిరము యొద్ద సదరీ మందిర సంఘపు యాజమాన్యమున శ్రీరామనవమి మొదలు 9 దినములు, ప్రతిరాత్రియు, హరికథలు, భజన జరుగుచు శ్రీ రామనవమి యుత్సవము వైభవముగా జరిగెను. తొలిగిరిలో యుండు శ్రీ ఆంజనేయస్వామి ఆలయమువద్ద కూడా నవరాత్రి యుత్సవములు జరుపబడెను. (స్వ. వి.)

చేనేతపరిశ్రమకు సహాయము

కడప జిల్లా అధికారుల సభతీర్మానములు

(స్వకీయవిలేఖరి)

కడప, ఏప్రిలు 4:—

మొన్నటిదినము కడప కలెక్టరుగారి ఆఫీసులో జిల్లాకలెక్టరుగారైన శ్రీ యస్. రంగనాథన్, ఐ. సి. యస్. గారి అధ్యక్షతక్రిందకూడిన జిల్లాఅధికారులసభలో జిల్లాలో చేతిమగ్గములపై ఆధారపడియుండువారికి తగునైనసహాయము చేయవలయునను విషయముగూర్చి చాలాశాలను చర్చింపబడెను. ఏవిధమైన సహాయము కావలసినదియు ఎంతవఱకు సహాయమవసరమనియు ప్రభుత్వమువారియొక్క ఆర్థికసహాయము ఎంతవరకు పొందవచ్చుననియు; గృహపరిశ్రమలను ప్రోత్సహించుటకు ప్రజలలో ఎంతటి ఉత్సాహము కలదనియు, పెట్టుబడిదారుల క్రింద చేనేత పరిశ్రమదారులు ఏవిధమగు కష్టములనుభవించుచున్నారనియు మొదలయినవిషయములన్నియు చర్చింపబడెను. ఈసమస్యలన్నిటిని విపులముగా తోఆపరేటివ్ డిస్ట్రిబ్యూటీ రిజిష్ట్రారుగారు వివరించి, నివేదికపంపిన తర్వాత ప్రభుత్వమువారికి తెలియచేయుటకు ఈసభలో తీర్మానింపబడెను.

దత్తమండల ఆర్థికబోర్డు సభ్యులగు శ్రీ ఎ. కృష్ణప్పగారు, కడపజిల్లా రాజంపేట తాలూకా హస్తివరంగ్రామములో లభించు తెల్ల బంకమన్నువలన పోర్‌సిలిన్ పరిశ్రమ తాను స్థాపించుటకు సిద్ధముగా యున్నానని యు, అందుకు కావలయు ధన సహాయమును ఋణము రూపకముగా ప్రభుత్వమువారు పొందగలరనియు గానించినది ఆమోదింపబడి, ప్రభుత్వమువారికి తెలియజేయుటకు అంగీకరింపబడెను.

జిల్లాబోర్డుక్రింద పనిచేయు ఉపాధ్యాయులు, ఎక్కడెక్కడ అవసరమో అచ్చట రాత్రి పాఠశాలలు స్థాపించుటకు అనుమతి ఇవ్వవలెననియు, ప్రస్తుతము తిను ధాన్యము అభివృద్ధికావలసిన అవసర మెంతయో యున్నందున ప్రయోగము ముగియువఱకు విడువు భూములపై ఎస్ ఆర్ మెంట్లకుగాను శిక్ష విధింపకూడదని జిల్లాబోర్డు అధ్యక్షురాలిని కోరుచూ రెండు తీర్మానములు అంగీకరింపబడెను.

వెంకటాపురము, కన్నపల్లి గ్రామములలో క్రొత్తగా బావులను త్రవ్వుటకును, ప్రొద్దుటూరుతాలూకా గంజికుంటగ్రామములో కల బావిని మరమ్మతు చేయుటకును తీర్మానింపబడెను.

ఆంధ్ర మహాసభ

నిర్మాణకార్యముల హెచ్చరిక

స్వయహస్త శ్రీ పొనుగుపాటి వెంకటనాగభూషణంగారు పిట్లు ప్రకటించుచున్నారు:—

గత మార్చి నెల 9 వ తేదీన బెజవాడలో సమావేశమైన, కార్యనిర్వాహక వర్గమువారు మహాసభ నిర్మాణము విషయమున, ప్రాథమిక సభ్యులను జేర్పించుటకును, గ్రామ ఆంధ్రసభలు, తాలూకా ఆంధ్రసభలు, జిల్లా ఆంధ్రసభలు, త్వరితముగ నేర్పడి రాష్ట్రసభా స్థాయిసంఘమునకు, సభ్యుల నెన్నుకొనుటయు పూర్తికాబడుటకును, ఈఏప్రిల్ 15 వ తేదీవరకు, కాలమును పొడిగించుచు, తీర్మానించియుండిరి. ఈ విషయములు లోగడ పత్రికలలో ప్రకటించుటకు, ఆయాజిల్లాసమావేశకర్తలకు, సర్కులర్లు పంపుటయు జరిగెను. మహాసభా నిబంధనావళి ననుసరించి, మహాసభా నిర్మాణము, వెంటనే పూర్తికాబడవలయును. కార్యనిర్వాహకవర్గమువా రొసంగిన గడువు ఇంకను 10 దినములు మాత్రమే కలదు. ఈ లోగా శాఖాసభలు ఏర్పడి, అన్ని జిల్లాలనుండి, రాష్ట్రస్థాయిసంఘ సభ్యుల నెన్నుకొనుట, జాబితాలను పంపవలయును. ఆ వెంటనే, నూతనరాష్ట్ర స్థాయిసంఘము సమావేశము కావలసి యుండును. కనుక ఆయాజిల్లా సమావేశకర్తలును, ప్రముఖులును, ఉత్సాహవంతులగు యువతీ, యువకులును త్వరపడి, మహాసభానిర్మాణమును, పూర్తి గావించి, మహాసభా కార్య నిర్వహణమునకును, ఆంధ్రోదయము వ్యాప్తికిని, ఆంధ్ర పురోభివృద్ధికిని, తోడ్పడెదరుగాక యని కోరుచున్నాము.

పొనుగుపాడు శ్రీ శారదా గ్రంథాలయ వంచము వార్షికోత్సవము

కార్యదర్శి యిట్లు ప్రకటించుచున్నాడు:—

గుంటూరుజిల్లా, సత్తెనపల్లి తాలూకా, పొనుగుపాడు గ్రామములోని శ్రీ శారదా గ్రంథాలయముయొక్క వంచము వార్షికోత్సవము ఈ నెల 10, 11 తేదీలలో జరుపుటకు ఏర్పాట్లు చేయబడుచున్నవి. విశాఖపట్టణ వాస్తవ్యులును, సుప్రసిద్ధ కవులును, గ్రంథాలయోద్యమ నాయకులను అగు శ్రీ పండిత మారేపల్లి రామచంద్రశాస్త్రిగారు అధ్యక్షతవహింతురు. సుప్రసిద్ధవక్తలు ఉపన్యసింతురు. భాషాభిమానులు విశ్వేషు ప్రార్థితులు.

రాష్ట్రేతరాంధ్రమహాసభ

బరంపురంలో జరిగితే మంచిది

ఆంధ్రమహాసభ కార్యనిర్వాహకసభ్యుడు భీమిడిపాటి కృష్ణమూర్తిగారు తుంగతంపర నుంచి యిట్లు వ్రాయుచున్నారు:—

ఇటీవల ఆంధ్రపత్రికలోను మరికొన్ని తెలుగుపత్రికలలోనూ కొందరు మిత్రులు సత్వరముగా రాష్ట్రేతరాంధ్రమహాసభ జరుపుటయావశ్యకమని చేయుచున్న ప్రకటనలను చూచితాను.

బెజవాడనుండి మిత్రులు అవుటపల్లి నారాయణరావుగారు అట్టి రాష్ట్రేతరాంధ్రమహాసభ బారువలో జరిపించిన బాగుండునని యూ, బారువప్రజలు ఉత్సాహముతో సభను జయప్రదముగా నడిపింతురని యూ సూచించిరి. నిజమే. బారువ ప్రజలు ప్రజాసేవచేయుటకు చాలా యుత్సాహము చూపువారే గాని ఈ యుద్ధసమయములో సముద్రప్రాంతమున గల శేవుస్థలములో నివసించు బారువప్రజలు ఎప్పుడేయుపద్రవము సంభవించునో యని ఆందోళనపడుచున్న యీ తరుణములో బారువలోనే రాష్ట్రేతరాంధ్రమహాసభ జరుపవలసినదని కోరుట అంతసమంజసముగా తోచదు.

అదిగాక రాష్ట్రేతరాంధ్రమహాసభ రాష్ట్రేరాంధ్ర ప్రాంతములలోనే జరిపించుట కూడా సమంజసమే మొ. ఈ ఏప్రిలు నెల 18, 19 వ తేదీలలో గంజాం జిల్లా బరంపురంలో గంజాం కోరాపుట్టీ ఆంధ్రమహామండలివారి మహాసభ జరిపించుటకు బరంపురం ఆంధ్రనాయకులు నిశ్చయించి తీవ్రప్రయత్నములు చేయుచున్నారు.

ఈ సందర్భమున వారితో సంప్రదించి అక్కడనే ఆసభలతోపాటు రాష్ట్రేతరాంధ్రమహాసభను గూడా ఏర్పాటుచేసి బర్మా, మలయా, అక్యాబు-చిటగాంగు వగైరా ప్రాంతములనుండి భయోత్పాతంతో తిరిగి వచ్చిన ఆంధ్రసోదరుల కష్టసుఖములు విచారించి వారికి తగినసదుపాయములు కలుగజేయు విషయమై ముఖ్యముగా ఆలోచించుట మంచిదని నా యభిప్రాయము. ఈ విషయమున రాష్ట్రేతరాంధ్ర ప్రచారకులు నా మిత్రులు శ్రీ సదానందమూర్తిగారే శ్రద్ధ తీసుకొని బరంపురం నాయకులతో సంప్రదించెదరని నమ్ముతాను.

కనుక ఈ విషయమున ఆంధ్రులందరూ ప్రత్యేకాభిమానము జూపి రాష్ట్రేతరాంధ్రుల పుత్రులు గాపాడుటకును, బర్మా, మలయా, అక్యాబు, చిటగాంగు వగైరా ప్రదేశములనుండి తిరిగివచ్చిన ఆంధ్రసోదరుల కత్యవసరమగు సౌకర్యములు కలుగజేయు నిమిత్తమును తీర్మానములుచేసి ఆందోళన గావించుటత్యంతావశ్యకమని మనవిచేయుచున్నాను.

శ్రీ శ్రీ సత్యధ్యానస్వామివారి నిర్యాణము

శ్రీ కృష్ణాచార్యులవారి ప్రశంస

బందరు, ఏప్రిలు 4:—

శ్రీశ్రీ సత్యధ్యానస్వామివారి నిర్యాణమును గూర్చి, నిన్న బందరులో శ్రీ కాశీ కృష్ణాచార్యులవారు ప్రసంగించుచు, శ్రీ వారి పాండిత్యమును, వాదకౌశల్యమును వైదుష్యప్రౌఢిమను ప్రశంసించుచు, వారికి సాటి వారేననిరి. 30 సంవత్సరములు ఉత్తరాదిమఠ సింహాసనము నలంకరించి ప్రతివాదులకు సింహస్వప్నమని పేరుగణించి, శ్రీమదాచార్యులవారి సిద్ధాంతమును నలందిశలను నెదజల్లిరి. కాశీ, పునహా, మదరాసు, నవద్వీపము, కుంభకోణము, మైసూరు మొదలగు అన్ని ప్రాంతములను, జయశీలిని మోగించి తమ సిద్ధాంతమును చాటిన అద్వితీయపండితులు, మహాత్యాగి అని నెలవిచ్చిరి. శ్రీవారి నిర్యాణమును గూర్చి ఒక తీర్మానము చేయబడెను. (స్వ. వి.)

మదనపల్లి పట్టణకాంగ్రెసుకమిటీ ఎన్నికలు

మదనపల్లి, ఏప్రిలు 5:—

మదనపల్లితాలూకా కాంగ్రెస్ కమిటి నిన్నటిదినము ఆర్యవైశ్య రీడింగ్‌రూమునందు సమావేశముజరిగి శ్రీయుత టి. బి. సుబ్బరావుగారిని అధ్యక్షులుగను శ్రీయుత యస్. రాధాకృష్ణయ్యగారిని కార్యదర్శి మరి ఐదుగురు మెంబర్లను పట్టణ కాంగ్రెసు కమిటీకి నెన్నుకొనిరని తెలియుచున్నది.

మదనపల్లి ఊరికావు సంఘం

మదనపల్లి, ఏప్రిలు 4:—

మదనపల్లిలో ఊరికావుసంఘము స్థాపించుటకై సభజరిగి క్రియుత యస్. రాధాకృష్ణయ్యగారిని ఊరువకు కాప్టన్‌గా ఏకగ్రీవముగ నంచ రామోదించిరని తెలియుచున్నది. (స్వ. వి.)

ఉపాధ్యాయ పండిత పరిషత్తు

కార్యనిర్వాహక వర్గ సమావేశం

రాజమండ్రి, ఏప్రిలు 4:—

కార్యదర్శి యిట్లు ప్రకటించుచున్నారు:—

ఈ పరిషత్తుయొక్క కార్యనిర్వాహక వర్గసమావేశము 4-4-42 దిని తూర్పుగోదావరిజిల్లా ధవళేశ్వరములో శ్రీ మల్లాది సూర్యనారాయణ శాస్త్రిగారి యాజమాన్యమున జరిగినది.

సాగి నరసింహముగారు అకాలమృత్యువువాత బడినందుల కీసభవా రెంతయు జింతించుచు వారి కుటుంబమునకు సానుభూతినందజేయుటకు తీర్మానింపబడెను. వీరి మరణమువలన సంభవించిన ఖాళీకి శ్రీ వేదము లక్ష్మీనారాయణశాస్త్రిగారు కార్యదర్శి సభ్యులుగా నెన్నుకొనబడిరి. నోట్సు, ప్రచురణ విషయము నిలుపుదల చేయబడెను. బడ్జెట్టు శాంక్షన్ చేయబడెను. ఉపసంఘములు విరాళముల మూలమున ద్రవ్యమును సంపాదించి అందులో సమును ప్రధాన పరిషత్తున కందజేయవలె నని తీర్మానింపబడెను. పండితులలోని సహాయపరీక్షకులు 5 రూపాయల చొప్పునను, ప్రధాన పరీక్షకులు 10 రూపాయల చొప్పునను ప్రధాన పరిషత్తున కొసంగవలెనని కోరుచు తీర్మానింపబడెను.

యస్. యస్. యల్. సి. తెలుగు పరీక్షలో తెలుగు పేపర్లు రెంటికిని రిజిస్టరులో మార్కులు వేర్వేరుగా గనబఱుపవలెనని కోరిరి.

1942 యస్. యస్. యల్. సి. తెలుగు ప్రశ్నపత్రములోని లోపము లికమీదట జరుగకుండ జేయవలెనని కోరిరి.

చిత్తూరు అగస్తీశ్వరాలయము జీర్ణోద్ధారణ కార్యములు

చిత్తూరు, ఏప్రిలు 3:—

బహు పురాతనమైన చిత్తూరు శ్రీ అగస్తీశ్వర దేవాలయమునందు సంవత్సర కాలముగా జీర్ణోద్ధారణ పనులు నగరవాసుల ధనసాహాయ్యముచే జరుగుచున్నవి. నిన్నటి రోజున ఆలయ ధర్మకర్త శ్రీ దత్తాజి అప్పారావుగారు బాలాస్థాపన మహాభిషేకమును జరిపిరి. పనులన్నియు ముగిసినపిమ్మట నికసుమారు రెండుమాసములలో కుంభాభిషేకమును జరుపుటకు నిశ్చయింపబడి యున్నది. భక్తులెల్లరీ మహోత్సవమును జయప్రదముగా జేయుటకు కోరబడుచున్నారు. (స్వ. వి.)

వెలగచెట్టునుండి చక్కెరరాలుట

అనంతపురం ప్రాంతమున ప్రత్యేక చిత్రము

అనంతపురం, ఏప్రిలు 3:—

అనంతపురం పాతఊరు నీరుగంటివీధిలో నొక మహమ్మదీయుని కొట్టమువెనుక వెలగచెట్టులో 1-4-42 మధ్యాహ్నం నుండి తెల్లని పొడి మట్టుమట్టు రాలుచున్నందున ప్రజలు దానిని రుచిచూడగా చక్కెరవలె తియ్యగ నుండెను. వేనకువేలు ప్రజలు గుంపులుగా వెళ్లి ఆవిచిత్రమును చూచుచున్నారు. (స్వ. వి.)

గుంటూరు జిల్లాకాంగ్రెసు అధ్యక్షుని సంచారము

గుంటూరు జిల్లా కాంగ్రెసు కార్యదర్శి ఇట్లు వ్రాయుచున్నారు:—

గుంటూరు జిల్లాకాంగ్రెసు సంఘ అధ్యక్షుడు శ్రీ మంతెన వెంకట్రాజు, గుంటూరు జిల్లాబోర్డు ప్రెసిడెంటు శ్రీ కల్లూరి చంద్రమౌళి, కార్యదర్శి శ్రీ ఆలపాటి సుబ్బయ్య, శ్రీ సంపత్‌కుమార్ (వాలంటీర్ల ఆర్గనైజరు) శ్రీ వాసుదేవమూర్తి (నిర్మాణకార్యక్రమపు ఆర్గనైజరు) ఈ క్రిందిచోట్ల కాంగ్రెసు ప్రచారము చేయుదురు.

తాలూకాలోని కాంగ్రెసు వర్కర్లందరును సమావేశములకు హాజరు గావలెను. తాలూకా కాంగ్రెసు వర్కింగ్ కమిటీలను గూడా సమావేశపరచవలెను.

7-4-42 తేదీ గుంటూరు 2½ గంటలకు వర్కర్లసభ 10 వ తేదీ; తెనాలి కాంగ్రెసు ఆఫీసులో సభ 13 వరకు ఆ తాలూకాలో సంచారం. 14 రేపల్లె తాలూకా వర్కర్లసభ భట్టిప్రోలులో. 17 తేదీవరకు తాలూకాలో సంచారము. 18 వ తేదీ బాపట్లలో వర్కర్ల సభ. 20 వ తేదీవరకు, తాలూకాలో సంచారము. 21 ఒంగోలు తాలూకా వర్కర్ల సభ 22 వ తేదీవరకు తాలూకాలో సంచారము. 23 వ తేదీ చిలకలూరిపేట, 24 నర్సరావుపేట 25 తాలూకాలో సంచారం 26 గురజాల వర్కర్లసభ. 29 వరకు తాలూకాలో సంచారం. 30 సత్తెనపల్లి తాలూకా వర్కర్ల సభ.

1 వ తేదీవరకు తాలూకాలో సంచారము.

జాతీయ (ఖద్దరు) సప్తాహము

(ఏప్రిల్ 6 నుండి 13 వరకు)

అఖిల భారత చరఖాసంఘ కార్యదర్శి బందరునుండి యిట్లు ప్రకటించుచున్నారు:—

"ఈ వారములో సాధ్యమగు నంతవఱకు ఖద్దరు స్వయముగా ఉత్పత్తి చేయుట, లేదా ఖద్దరు కొనుట ప్రతి భారతీయుని ఉత్తమవిధియై యున్నది. అందువలన హిందువులు గానిండు, మహమ్మదీయులు గానిండు, లక్షలకొలది దరిద్రులకు తోడ్పడినవా రగుదురు. శుద్ధ ఖద్దరు అ. భా. చరఖా సంఘ ధ్రువపత్రము పొందిన సంస్థలలోనే లభించు నని జ్ఞప్తియందుంచుకొనుడు."—

మహాత్మాగాంధి

ఏటేట ఋతువు లెట్లు చక్రగతిని క్రమముగా తిరిగి వచ్చుచున్నవో, అట్లే యీ జాతీయవార మేటేట వచ్చుచున్నది. ఇది ఏప్రిల్ 6వ తేదీతో ప్రారంభమై 13వ తేదిని ముగియుచున్నది. ఇప్పటికి 20 సంవత్సరములు పైగా మన మీ జాతీయవారము జరుపుచున్నను, గమ్యస్థానమునకు చాలదూరముగనే యున్నాము. స్వరాజ్య మింతవరకు సిద్ధించలేదు. జాతీయైక్యత కుదరలేదు. ఖదరుకు విశ్వవ్యాప్తి గలుగలేదు. మొట్టమొదట మన మీ జాతీయవారమును ప్రారంభించుటలో మన ముఖ్యోద్దేశ్యము లివియే స్వరాజ్యము, జాతీయైక్యత, ఖదరు ఈయూటికిని అవినాభావ సంబంధముగలదు. జాతీయైక్యత కుదిరిన స్వరాజ్యము సిద్ధించును. ఖదరు విశ్వవ్యాప్తమయినను స్వరాజ్యము లభించును. స్వరాజ్యము అంగి. ఖదరు మున్నగునవి అంగములు అంగిని అంగములకు భిన్నముగా భావించజాలము. కావున మన స్వరాజ్యసంరంభములో ఖదరు ప్రధానాంశముగనున్నది. మన మిటీవల నిర్మాణకార్యక్రమమునకు అనేక అంశములు చేర్చినప్పటికి, ఈ మూడు అంశములకు మొట్టమొదట ఎట్టిప్రాధాన్యతగలదో నేటికిని అట్టిప్రాధాన్యతే కలదు. త్రయోదశ విధ నిర్మాణ కార్యక్రమము మధ్యతారా మండలములో చంద్రునివలె ఖదరు (విపులార్థములో) విరాజిల్లుచున్నది.

ఖదరులేనిదే స్వరాజ్యములేదని గాంధి మహాత్ముడు ఘంటాపథముగా జెప్పుచున్నాడు. తిన తిండియు కట్టనుడ్డలేని పేదజనులకు దారిద్ర్యము తొలగుటయే స్వరాజ్యము. అట్టి స్వరాజ్యము వారికి ఖదరవలనే లభించును. ఖదరువలన జాతీయైక్యతగూడ సిద్ధించగలదు. వివిధ వర్ణములవారును, నానా జాతులవారును ఖదరు నిర్మాణమునందును, వ్యాపకమునందును నేకమగుచున్నారు. కావున ఖదరుద్వారా వ్యక్తిజీవనమునందు జాతీయ జీవనము గోచరమగును.

"రాజశక్తే రధిష్ఠానం లోకశక్తి ర్హితత్త్వతః" అను ప్రమాణమునుబట్టి, రాజశక్తికి లోకశక్తియే ఆధారము. లోకశక్తియనప్రజాశక్తి, అట్టి ప్రజాశక్తి ఖదరుమున్నగు నిర్మాణ కార్యములవలనే లభించగలదు. కావున నీ 'ఖదరు సప్తాహము'లో నిర్మాణ కార్యక్రమమును కొనసాగించుట ప్రతి భారతీయుని విధియైయున్నది.

స్వాతంత్ర్యములేనిదే సుఖములేదు. స్వాతంత్ర్యమువలన లభించని పదవిలేదు. "స్వాతంత్ర్యాత్సుఖమాప్నోతి, స్వాతంత్ర్యాత్పరమంపదమ్" అని శాస్త్రముద్ఘోషించుచున్నది. స్వాతంత్ర్యమునకు స్వావలంబనము ముఖ్య సాధనము. స్వయంసంపూర్ణత, స్వయంపర్యాప్తి, స్వయంసమర్థనము, స్వయంసహాయము-ఇవి స్వావలంబనముయొక్క ముఖ్యలక్షణములు. ఇట్టి స్వావలంబనమునకు మొదటి మెట్టుగా మహాత్ముడు ఖాదీస్వావలంబన పేర్కొనెను. అ. భా. చ. సంఘమువారు ప్రస్తుతమవలంబించుచున్న ఖాదీస్వావలంబన పద్ధతి యీ సూత్రము ననుసరించియే నడచుచున్నది. చరఖాసంఘము ఎవరికి కావలసిన వస్త్రములు వారే ఉత్పత్తి చేసుకొనవలెనని యుద్బోధించుచున్నది. మజూరికి పడుకువారు సహితము తమ వస్త్రములకు కావలసిన నూలును తాము ముందుగా పడుకొనవలెనను నియమ మేర్పరచినది. ఇదియే అ. భా. చ. సంఘమువారి స్వావలంబన సిద్ధాంతము, ఈ సిద్ధాంత మితర గృహ పరిశ్రమలకు గూడ వర్తించవలసి యున్నది దీనికి అఖిలభారత గ్రామోద్యోగ సంఘము కృషిచేయుచున్నది. మనమీ జాతీయ వారములో నీ సంఘములు చేయుచున్న కృషికి దోడ్పడుట ముఖ్య కర్తవ్యము.

రోజులుగడిచినకొలదియు ప్రతి దేశమునకు కావలసిన వస్తువులు సాధ్యమగునంతవరకు తానే యుత్పత్తిచేసుకొనవలెను సిద్ధాంతము బలపడుచున్నది. అన్నవస్త్రములకు గూడ ఇతరదేశములమీద ఆధారపడియుండుట అవివేకముగా గనబడుచున్నది. ముఖ్యముగా ప్రస్తుత యుద్ధపరిస్థితులలో స్వావలంబనావశ్యకత స్పష్టముగాగోచరించుచున్నది. మన నిత్యావసరములకు గూడ నితరదేశములపై ఆధారపడియుండ నంతవఱకు మనమా దేశాలకు లోబడియుండక తప్పదు. మనకు సర్వతంత్ర స్వాతంత్ర్యము లభించవలయు ననిన ముందుగా వార్షిక స్వాతంత్ర్యము లభించవలెను. ఇందుకు ప్రతి గ్రామమును ప్రతి జనపదమును స్వావలంబన పద్ధతిని తన ఆర్థిక స్థితిని చక్కబరచుకొనవలెను. ఖదరు మున్నగు గ్రామ పరిశ్రమలను పునరుద్ధరించుట వలననే మన ఆర్థికస్థితి చక్కబడగలదు.

ఇందుకై మనమీ జాతీయవారములో కృషి చేయవలసియున్నది

మదరాసు మార్కెటు

స్వదేశీ మిల్లునూలుధరలు

మద్రాసు, ఏప్రిల్ 6:—

జపాను పట్టుబలె కనబడునూలు

	రు. అ. పై.
(5 పౌనుల కట్ట)	
64/2 నిప్పాన్ చలవరకం	10-12-0
64/2 కనుగ చలవరకం	12-0-0
84/2 నిప్పాన్ చలవరకం	—
జపాను రయాన్ నూలు (సింగిలు) (10 పౌనుల కట్ట)	150 (పి)
పూజ 20-8-0 (150 నెం. 1)	జోతి 22-0-0
జపాను రెయాన్ నూలు (డబుల్సు)	
2/120 నెమలి 36/- స్టార్ ఎలిఫెంటు 32/-	
మధురమిల్లు నూలు 20 నెం. (10 పౌనులకట్ట) బూడిదరంగు	7-6-0
40 నెం. (5 పౌకట్ట) బూడిదరంగు	5-0-0
60 నెం (5పౌనులు) బూడిదరంగు	7-11-6
80 నెం (5 పౌనులు)	8-6-0
(కోయంబత్తూరు మిల్లునూలు)	
మదరాసు ధరలు	
20½ కంబోడియా (10 పౌ॥ కట్ట)	7-0-0
40 నెం రంగనిలాన్ (10 పౌ)	8-11-0
40 నెం కామధేను (10 పౌ)	8-11-0
60 నెం పయనీరు (5 పౌ)	7-14-0
,, కోతారి ,, (1 వ రకం)	7-12-6
,, ఇతరరకాలు ,, 7-7-0 నుండి	7-14-0
80 నెం. పయనీరు (5 పౌనులు)	8-10 0
,, ఇతరరకాలు ,,	8-5-0
100 నెం పయనీరు ,,	12-10-0
,, ఇతరరకాలు ,,	11-10-0
28 నెం (10 పౌ)	8-8-0
30 నెం ,,	8-5-0
32 నెం ,,	8-7-6
,, వసంత ,,	

ఇత్తడి రాగిరేకుల ధరలు

మదరాసు, ఏప్రిల్ 6:—

ఎల్లో మెటల్ షీట్స్ ఇ సి. సి. 20 × 40

,, ,, (కాయక) 460-0-0 (నామకం)

రాగిరేకులు 20 × 40 (కాయక) 530-0-0 ,,

పదునుచేసినతోళ్లు చర్మములు

(పెలలు పౌను 1 కి)

పదునుచేసిన ఆవుతోలు ప్రైమ్ కెంగ్లూర్సు

,, (5-5½) రు 0-15-9 టు 1-0-6

డిటో (6-6½) ,, అ 0-14-3 టు 0-15-0

డిటో (7-7½) అ 0-13-9 టు 0-14-6

డిటో (8-8½) అ 0-13-6 టు 0-13-9

(10-12) 0-13-3 టు 0-13-6

పదునుచేసిన గేదతోలు

,, (10-12) అ 0-9 9 టు 0-10-3

డిటో (5-5½) పౌ 0-12-0 టు 0-12-6

పదునుచేసిన చర్మం

ఆవు దూడ 1½ 2 పౌ 1-7-0 టు 1-8-9

గేద దూడ 1½ 2½ పౌ 0-14-9 టు 0-15-9

వేరుసెనగలు

చెన్నపురి, ఏప్రిల్ 6.—

(531 పౌ॥ బా॥ 1-3 ఎక్సు కోస్తాగిడ్డంగులు)

మెషీన్‌పప్పు ఆఫీసురకం	32-12-0 33 0-0
స్థానికరకం	
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-3) వెల చెక్కురకం	
ఎక్సుపెల్లర్	68 0-0 69-0-0
టెంకాయనూనె కాండి పెజాంగ్ 500 పౌ గలది వెల కొలంబో	105-0 0
అముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ రకం	95-0-0

చక్కెర ధరలు

పాల్కీరి	స్టాపులేదు
కాన్పూరు	37-8-9 38-0-9
ఉయ్యూరు	స్టాపులేదు
సామర్లకోట	,,
మండియా	,,

వెండి బంగారు ధరలు

చెన్నపురి, ఏప్రిల్ 6:—12-30 కం॥

పవరను 1-3 (టోపధర)	39-0-0
పవరను 1-3 (చిల్లరధర)	39 2 0
మింటులార్ గోల్డు తులా 1-3 (రెడి)	51 8-0
,, ,, (వా)	51-12-0
గోల్డుమోసా తులము 1-3	50-15 0
సీసు వెండి తులము 100-3 (రెడి)	85-8-0
వెండి ,, (కాయ)	81 0-0
వెండి తులము 1-3	0-14-0

మదరాసు రేడియో

(7-4-1942)

మదరాసు స్టేషను

(వి. యు. యం. 211 మరియు 41.27 మీటర్లు) ఉదయం 7-30 కం. తెలుగులో వార్తలు. 7-40 కం. తమిళమున వార్తలు 7-50 గం. సంగీతం లేదా వర్తమానవిషయాల ప్రసంగం. 8-0 కం. ఆంగ్లమున వార్తలు. 8-10 కం. శ్రీమతి సి. రాజం (గాత్రం) 8-45 కం. కంబరు రికార్డులు. 9-0 కం. ముగింపు.

2 వ ప్రసారం. మధ్యాహ్నం: 1-0 కం. శ్రీ జి. పాపాయలింగదేవర (మురళి) 1-30 కం. ఆంగ్లమున వార్తలు. 1-35 కం. శ్రీలక్ష్మి ప్రసారం (తమిళం) 2-0 కం. తమిళమున వార్తలు. 2-5 కం. తెలుగులో వార్తలు. 2-10 కం. శ్రీమతి సి. యస్. రాజం (గాత్రం) 2.40 కం. పిలింపాటల రికార్డులు. 3-0 కం. ముగింపు.

(211 మీటర్లు) సాయంకాలం: 4-0 కం. శ్రీ యస్. హరిహర అయ్యరు (గాత్రం) 4-30 కం. యూరోపియను సంగీతం. 5-0 కం. శ్రీమతులు కమల, విమల (గాత్రం) 5-45 కం. భజనల రికార్డులు. 6-0 కం. ఆంగ్లమున వార్తలు. 6-10 కం. శ్రీ యస్. హరిహర అయ్యరు (గాత్రం) 6-40 కం. వాణిజ్య వార్తలు. 6-45 కం. తెలుగులో వార్తలు 7-0 గం. తమిళమున వార్తలు. 7-15 కం. శ్రీ జి. పాపాయ లింగదేవర (మురళి) 7-30 కం. మిత్రదేశమగు అమెరికా సంబంధగూర్చి ప్రసంగం 7-45 కం. శ్రీ త్రోని సత్యనారాయణ (గాత్రం) 9-0 కం. యుద్ధ వార్తల విమర్శ 9-15 కం. స్థానికవార్తలు, ప్రకటనలు. 9-20 కం. ఆంగ్లమున వార్తలు. 9-30 కం. బి. బి. సి. వార్తలు. 9-45 కం. గ్రామఫోనురికార్డులు. 9 55 గం. బి. బి. సి. ప్రసారం 10-0 కం. యూరోపియను సంగీతం. 10-30 ముగింపు.

(41.27 మీటర్లు.) సాయం: 4-0 కం. నుండి 5-45 కం. వరకు 211 మీటర్లలో వలె. 5-45 కం. విరామం.

(60-98 మీటర్లు.) 6 0 కం. నుండి 6-10 కం. వరకు 211 మీటర్లలోవలె 6-10 కం. మళయాళంలో వార్తలు 6-20 కం. గ్రామీయులకై ప్రసారం. (తెలుగు) భక్తుకగీతం, కుటీర పరిశ్రమలు, తేనెటీగల పెంపకం గూర్చి ప్రసంగం, భృంగరాజ పద్యాలు వర్తమాన విషయాల ప్రసంగం మార్కెటుధరలు, 6 40 కం. నుండి 7-0 కం. వరకు 211 మీటర్లలోవలె. 7-0 కం. జంత్ర సమ్మేళనం 7-15 కం. నుండి 9-30 కం. వరకు 211 మీటర్లలో వలె. 9-30 కం. శ్రీమతులు కమల, విమల (గాత్రం) 10-0 కం. గ్రామఫోను రికార్డులు. 10 30 కం. ముగింపు.

* * *

తిరుచినాపల్లి స్టేషను

1-వ ప్రసారం. (896 మీటర్లు.) ఉదయం. 7-30 కం. సంగీతం 7-40 కం. తమిళమున వార్తలు. 7-50 కం. శ్రీ టి. లక్ష్మీనారాయణ అయ్యరు రికార్డులు. 8-0 కం. ఆంగ్లమున వార్తలు. 8.10 కం. టాకీపాటల రికార్డులు. 8-30 కం. శ్రీమతి ఆర్. రాజేశ్వరి (వీణ, గాత్రం) 9-0 ముగింపు.

2-వ ప్రసారం. మధ్యాహ్నం: 1-0 కం. గ్రామఫోను రికార్డులు. 1-30 కం. ఆంగ్లమున వార్తలు. 1-35 కం. శ్రీ టి. వి. కృష్ణమూర్తి (గాత్రం) 2-0 కం. తమిళమున వార్తలు. 2-5 కం. వేసంగిపాఠశాల 2-30 కం. ముగింపు.

3-వ ప్రసారం. సాయంకాలం: 3-0 కం. శ్రీమతి ఆర్ రాజేశ్వరి (వీణ గాత్రం) 5-45 కం. సంగీతపాఠం 6-0 కం. ఆంగ్లమున వార్తలు. 6 5 కం. గ్రామీయులకై ప్రసారం. 6-35 కం. జే. హృదయస్వామిబృందం (కర్నాటిక్ బ్యాండు) 7-0 కం. తమిళమున వార్తలు. 7-15 కం. మన యుద్ధసహాయయత్నం 7-30 కం. వసుంధర రికార్డులు. 7-45 కం. మదరాసులోవలె. 9-15 కం. రాజమాణిక్యంపిళ్లై రికార్డులు. 9-20 కం. ఆంగ్లమున వార్తలు. 9-30 కం. బి. బి. సి వార్తలు. 9-45 కం. గ్రామఫోను రికార్డులు 9-55 కం. బి. బి. సి. ప్రసారశ్రవణం. 10-0 ముగింపు.

సైకిలు—బస్సు ప్రమాదం

మదరాసు, ఏప్రిలు 6:—

పోలీసువారు గల మోటారుబస్సు ఒకటి నిన్న మధ్యాహ్నము వేయిదీపాల గ్రీన్సు రోడువద్ద ప్రమాదమునకు లోనయిన దిచంద్రము అను ఒక యువకుడు సైకిలుమీద పోవుచు బస్సుక్రింద పడిపోయెను. అతన్ని ఆసుపత్రిలో చేయగా నయంకాక చనిపోయెను. బస్సుకూడ తిరుగబడెను. అందలి 15 గురు జనులు గాయపడి ఆస్పత్రిలో చేర్చబడిరి. వారిలో 5 గురికి తలపై గాయము లయ్యెను.

ఆంధ్రదేశంలో కాంగ్రెసు కార్యక్రమం

—(*)—

2,645 శాంతిసైనికులు చేరిరి

మార్చిమాసమునకు రాష్ట్ర కాంగ్రెసువారి నివేదిక

చెన్నపురి, ఏప్రిల్ 5:—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘంవారి తరఫున కార్యదర్శి శ్రీ కళా వెంకట్రావు గారు మార్చిమాసమునకు ఈక్రింది నివేదికను ప్రకటించుచున్నారు.

"శాంతిదళము"

బళ్లారి (ఆంధ్ర), కర్నూలుజిల్లాలు మినహాయించి మిగిలిన ఆంధ్రమండలము లన్నిటియందును 2,645 మంది శాంతిసైనికులుగ చేర్చుకొనబడిరి. 5 జిల్లాలలో పలహాసంఘములు సహకారులూ కాకేంద్రములు స్థాపించబడినవి. శాంతిసైనికులకు ప్రథమ చికిత్సలో తర్ఫీదు నిచ్చుటకు 43 శిక్షణకేంద్రములు స్థాపించబడినవి. అన్నిజిల్లాలందును దళాధికారులు నియమించబడిరి. స్థానికవైద్యులు శిక్షణనొసంగుటలో యథాశక్తిని తోడ్పడుచున్నారు ఇందులో 12 కేంద్రములు తూర్పుగోదావరి జిల్లాలో నేర్పరుపబడినవి. చెన్నపురిలో శాంతిసైనిక కార్యాలయము రాష్ట్రసభ్యుల స్వంత ఆజ్ఞాయిచ్ఛిక్రింద నిర్వహింపబడుచున్నది.

ప్రచారము

గ్రామములలో భయమును కలవరమును పోగొట్టుటకు ప్రచారం సందర్భంలో 210 కావులందు అన్నిజిల్లాలలో బహిరంగసభలు జరుపబడినవి. పశ్చిమ కృష్ణాజిల్లాలో కొన్ని గ్రామములలో బీదలకు తక్కువధరలకు ఆహారపదార్థముల సమ్మతకు ఏర్పాట్లు పూర్తియినవి.

ఖద్దరు

ఖద్దరు ఉత్పత్తికారకు ఏకలువగైరా సరఫరాచేయుటకు 12 శాలు కాలలో కేంద్రము లేర్పడబడెను. స్వయముగ నూలువడుకు వారిసంఖ్య చాల హెచ్చుగ నన్నదని నివేదికలు తెలుపుచున్నవి. పలు తావులందు చరఖాసంఘంవారి డిపోలందు వలసినంత ఖద్దరు లభించుటలేదు. చరఖా సంఘములు స్థాపింపబడినచోట పని చురుకుగ జరుగుచున్నది. ప్రాంతీయనిర్మాణము ఈ పనిని ప్రత్యేకముగ కొనసాగించుటకు రాష్ట్రసంఘమువారిచే నియమించబడిరి.

మెంబర్లను చేర్పించుట

కాంగ్రెసు మెంబర్లను చేర్పించుటకు ఇంతవరకు 70 వేల కాంగ్రెసు సభ్యుల చేర్పు ఫారములు మండలములకు సరఫరా చేయబడినవి. సభ్యులను చేర్పించుటకు ప్రతి జిల్లాలోను ప్రత్యేకము కమిటీలు నియమింపబడెను.

ఈమాసములో రాష్ట్రకార్యవర్గసభయు సర్వసభ్యసమావేశమును జరుపబడెను.

చెన్నపట్నం జిల్లా ఆంధ్రసభ

వ్యవహర్త తట్టా వెంకటరాఘవాచార్యులుగారిట్లు ప్రకటించుచున్నారు:—

ఆంధ్రమహాసభయొక్క అంగనిర్మాణము నియమావళి ప్రకారము యీనెల 15 వ తేదిలోపల యేర్పాటు చేయవలసియున్నది.

చెన్నపట్నం, చెంగల్పట్టుజిల్లాలకు చేర్పి జిల్లాసభకు యెన్నికలు యీనెల 12 వ తేది ఆదివారము సాయంత్రము 5 గంటలకు "రాయల్ గార్డెన్స్" నెం 2 రు పూనమల్లి హైరోడ్డులో జనరల్ బాడీ మీటింగు జరుగును. జిల్లాసభ్యుల స్థానములు 100 కి యెన్నిక జరుగును. అట్లు యెన్నుకొనబడిన జిల్లాసభ్యులలో మంచి అధ్యక్షు కార్యదర్శులతో 15 గురికి మించని కార్యనిర్వాహక వర్గమును యెన్నుకొనవలసియున్నది ప్రాథమికసభ్యులుగా చేరు గడువు యీనెల 10 వ తేది సాయంత్రము 5 గంటలతో అంతమగును. జిల్లాసభ్యులుగా నుండదలచువారు 11 వ తేది శనివారంసాయం 5 గంటలలోగా అభ్యర్థి కి 1 రూపాయ చొప్పున వరునుముతో దరఖాస్తులు పంపవలెను. రుసుముతో పంపని దరఖాస్తు లంగీకరింపబడవు. వ్యాధి తక్కువగా నున్నందువల్ల చన్నపట్నం, చంగల్పట్టు జిల్లాలలోని యాంధ్రులు విరివిగా ప్రాథమిక సభ్యులుగా చేరవలెను. సభ్యత్వ దరఖాస్తులు వ్యవహర్తనుండి పొందవలయును.

చిరునామా:— "రాయల్ గార్డెన్స్" 2, పూనమల్లి హైరోడ్డు, పార్కు టౌను, చెన్నపురి.

సంస్థాన-ముస్లింలీగు

వ్రథమ వార్షిక సభ

నూతనరాజ్యాంగమున హక్కులవివరణ

అలహాబాదు, ఏప్రిలు 4:—

భారత సంస్థానాల ముస్లింలీగు మొదటి వార్షికసభ యీవారాళ సాయంకాలం అలహాబాదులో జిన్నా చమనులో ముస్లింలీగు పెండాలులో నవాబు యాకుబజంగు బహాదరు (దక్కను హైదరాబాదు) గారి అధ్యక్షతకింద ప్రారంభమయింది. ఇస్లాం మతవిషయములలో విఖ్యాతుడైన మౌలానా అబ్దులు హమీదు బదాయునీగారి రీపభను ప్రారంభించారు. సంస్థానాల ముస్లింలీగు కార్యసంఘ సభ్యులు, ప్రతినిధులు, బ్రిటిషు ఇండియా ముస్లిం నాయకులు మొదలైనవారు పేదికమీద కూర్చున్నారు. సభకు మిక్కిలి హెచ్చుమంది వచ్చారు.

సన్మాన సంఘాధ్యక్షుడు మౌల్వీ అబ్దులు హసాపయ్యదు ఆలి (దక్కను హైదరాబాదు) గారు ప్రతినిధులకు స్వాగతమిస్తూ సంస్థానాల ముస్లింలీగు చరిత్రను సంగ్రహముగా సభ్యులకు తెలియజేశారు. ఇది ప్రారంభమయి మూడేళ్లయింది. ఈ మూడేళ్ల లోను సంస్థానములలోని ముస్లిముల సంఘము చాలా సేవచేసింది" అని వీరు చెప్పారు.

నేటి సభలో యీ దినుల తీర్మానాలు ఆమోదించబడెను.

1. ఇండియాకు నూతన రాజ్యాంగ విధానమును సిద్ధపరుచుటలో సంస్థానములలోని ముస్లిముల హక్కులకు రక్షణలు ముఖ్యముగా వుండేలాను చూడవలెను. భారత సంస్థానాల ముస్లింలీగువారితో ఆలోచించకుండా రాజ్యాంగ విధానమును మార్చగూడదు. 2. ఈ సంఘము యొక్క ప్రతినిధులను క్రిప్సుగారాహ్వానించనందుకు యీసభవారు రసమ్మతిని తెలుపుకున్నారు. ఎల్లుండి మళ్లీ సభ జరుగుతుంది.

అధ్యక్షుని ఉపన్యాసము

ఈసభకు అధ్యక్షత వహించిన నవాబు యాకుబజంగు బహాదరుగారు క్రిప్సుగారి సూచనలను గురించి ఈలాగు చెప్పారు.

"భారత రాజ్యాంగ విధానమును సిద్ధపరుచుటకు యేర్పడనున్న సంఘములో సంస్థానముల ప్రతినిధులను సంస్థానముల ప్రజలయెన్నుకొంటారా లేక, సంస్థానాధిపతులు నియమిస్తారా? సంస్థానములలోని ముస్లిములకు యెటువంటి రక్షణలను యేర్పరుస్తారు?

సంస్థానములలోని ముస్లిముల కందరికి ప్రతినిధి యీ సంఘము ఒక్కటే. ఈ సంఘము నాయకులతో మాట్లాడవలెనని క్రిప్సుగారిని కోరితే క్రిప్సుగారు రంగీకరించలేదు. భారత సంస్థానముల ప్రజల సంఘము పక్షమున డాక్టరు పట్టాభి సీతారామయ్యగారు క్రిప్సుగారితో మాట్లాడారు, గాని తాను సంస్థానములలోని ముస్లిములకు గాని హిందువులకు గాని ప్రతినిధినని పట్టాభిగారు చెప్పజాలరు.

మైసూరు తిరువాన్కూరు సంస్థానముల అధిపతులు హిందువులే అయినా ఆ సంస్థానములలో అధికారులు ముస్లిములకు అన్ని సౌకర్యములను కలుగజేస్తూనే వున్నారు. అన్ని రాష్ట్రములలోను సంచారము చేసి ముస్లిముల స్థితిగతులను తెలుసుకొనుట కీసభవారు ఒక సంఘమును నియమించవలెను."

విలేఖరుల సంఘంవారు జిన్నాగారికి విందొనరించుట

అలహాబాదు, ఏప్రిలు 5:—

నేడు యిక్కడి పత్రికా విలేఖరు. సంఘంవారు జిన్నాగారికి విందుచేస్తారు. ఆ సభలో జిన్నాగారు మాట్లాడుతారు.

ముస్లింలీగు మెడాలు తగులబడుట

మంటల నార్పినందుకు వలంటీరుకు బంగారు పతకము నిచ్చుట

అలహాబాదు, ఏప్రిలు 4:—

ఎలక్ట్రిక్ తీగలలో షార్టు సర్కిటువల్ల భారత ముస్లిములు పెండాలులో కళ భాగములో మంటలు లేచాయి. నేమవలు గాడ్డు వలంటీరు యాకూబు (కనూజి) గారు పాకి సించి వెంటనే మంటల నార్పేశారు. అందుకు యాకూబుగారికి వక బంగారుపతకము నిచ్చారు.

ముస్లింలీగు విషయనిర్ణయసభ

అల్లాహాబాదు, ఏప్రిలు 5:—

అ. భా. ముస్లింలీగు విషయనిర్ణయసభ ఎం. ఎ. జిన్నాగారి అధ్యక్షతన "జిన్నా చమన్"లో నేడు సమావేశమయ్యెను. కొండగుంటలకు సభ వారు ఖేలహోరములకు లేదికి.

సర్దారు శార్దూలసింగు యేకాంతశిక్ష

లాలా ధునివందులేఖ

గాంధిమహాత్ముని అభిప్రాయము హరిజనుపత్రిక

అహమదాబాదు, ఏప్రిలు 5:—

సర్దారు శార్దూలసింగుగారిని గురించి లాలా ధునిచందుగారు గాంధిమహాత్ముడికు వ్రాసిన లేఖయున్నూ దానిపైన మహాత్ముని అభిప్రాయమున్నూ నేటి హరిజను పత్రికలో ప్రకటించబడెను. లాలా ధునిచందుగారి లేఖను వ్రాశారు.

సర్దారు శార్దూలసింగు గారి కుటుంబమువారు మీకు సంగతులను తెలియజేయవలెనని నన్ను కోరారు. శార్దూల సింగుగారి మీద న్యాయస్థానంలో కేసు చేయకుండా పేదొర తనంవారు సింగుగారిని జయిలులో పెట్టారు. 15 రోజులనుంచి సింగుగారు జయిలులో వున్నారు. వీరి నిమిత్తము లాహోరులోటలోని జయిలులో వుంచారు. బంధువులు మిత్రులు సింగుగారిని చూడడానికి అధికారులు అనుమతిని యివ్వడములేదు. అనుమతిని యివ్వలసిందని వీరి బంధువులు చాలాసారులు అధికారులను కోరారు. వారంగీకరించలేదు. దీనినిగురించి పోలీసు సి. ఐ. డి. డిప్యూటీ ఇన్‌స్పెక్టరుజనరలు వేనుగారితో నేనున్నూ పంజాబు అసెంబ్లీ సభ్యులు మరికొందరున్నూ కలసి మాట్లాడగోరితిమి వేనుగారికి వ్రాసి యీవిషయంలో నే నేమీ చేయలేను అని వేనుగారు మాకు తెలియజేశారు. మాతో మాట్లాడుటకుకూడా వేనుగారు రంగీకరించలేదు. శార్దూలసింగుగారి సొక్కరిని కంటరిగా ఒక కొట్లో పెట్టారు అని మాకు నిశ్చారణగా తెలిసింది. సింగుగారికి వార్తా పత్రికల నియ్యడము లేదు. మామూలు పౌరక్యములనుకూడా కలిగించడములేదు. పుస్తకాలను వ్రాయడానికి అనుమతి నియ్యడములేదు.

ఇతర దిటనముల కందరికి కలుగజేస్తూ వున్న పౌరక్యములను కూడా సింగుగారికి కలుగజేయడములేదు. సింగుగారు చాలాకాలమునుంచి జ్వరమువల్ల బాధపడుతున్నారు. ఆస్థితిలోనే సింగుగారిని అరెస్టుచేశారు. శరతు చంద్రబోసుగారికి కూడా పడుపాయులను కలుగజేస్తున్నారుగాని సింగుగారికి యేపడు పాయులను కూడా కలుగజేయడములేదు.

ఈలేఖను గురించి గాంధిమహాత్ము డీలాగు వ్రాశాడు.

జపానువారితో మనదేశీయులలో యెవరికయినా సంబంధము వున్నట్లు దొరతనము వారికి అనుమానము కలిగినయెడల యీయుద్ధ సమయంలో వారిని విచారణలేకుండా అధికారులు నిర్బంధించడం జరగక తప్పదు.

విచారణ లేకుండా శరతుచంద్రబోసుగారిని నిర్బంధంలో వుంచడం నాకెంతో మాత్రము యిష్టంలేదు. దీనినిగురించి పెక్కుమందికూడ ఆగ్రహమును వెల్లడిస్తూ నాకు వ్రాశారు కాని శరతుబోసుగారిని డిటెయిను చెయ్యడమును గురించి నేనేమీ వ్రాయలేదు. శరతుబోసుగారికి అధికారులు అన్ని సౌకర్యాలను కలుగజేస్తూనే వున్నారు.

అటువంటప్పుడు శార్దూలసింగుగారి విషయంలో అధికారులు యీలాటి వక్రతి వర్తనం చేయుటకు నాకేమీ కారణము కనుపడడములేదు. సింగుగారు కేలాటి శిక్షలను చేశారో నాకు తెలియదు. గాని శిక్షలను అనుభవించినదే సింగుగారిని డిటెయిను చేశారు. సింగుగారు చేసిన నేరమేమనురించి ఎటువంటి సాక్ష్యము వున్నదో ప్రజల కేమీ తెలుపబడలేదు. యుద్ధసమయంలో సాక్ష్యమును ప్రకటించకతప్పదని గాని బహిరంగముగా విచారణజరపకతప్పదని మన మధికారులను కోరవలసినదే. అధికారులు సింగుగారికి పిలుపేదు. వివారణ లేకుండా డిటెయిను చేయబడినవారికి ముఖ్యంగ అన్ని పదుపాయాలను కలుగజేయడము అధికారుల కు ముఖ్య కర్తవ్యమై వనక అధికారులు సింగుగారి విషయమును గురించి పూర్తిగా తెలుసుకోకతప్పదనిన్నీ సింగుగారికి అన్ని పదుపాయాలను కలుగజేయకతప్పదనిన్నీ నేనుకోరుకున్నాను.

స్వతంత్ర కార్మిక వర్గము

జాన్‌మాక్‌గోవరన్‌గారు అధ్యక్షుడుగా మళ్లీ ఎన్నుకోబడుట

లండను, ఏప్రిలు 5:—

జాన్‌మాక్‌గోవరన్, యం. పి. గారు స్వతంత్ర కార్మిక వర్గ అధ్యక్షుడుగా యీరోజున మోర్కాంబేలో జరిగిన పార్టీ వార్షిక సమావేశంలో మళ్లీ ఎన్నుకోబడిరి.

గౌ॥ యం. యస్. అనేగారు

షిలాంగ్, ఏప్రిలు 4:—

ఇండియా ప్రభుత్వ ఓటర్సు సభ్యుడు గౌ॥ యం. యస్. అనేగారు రాజోవు వారమంతా మణిపూరుకు (అసామ్) కాగల దని ఎంతబడుచున్నది.

జిన్నాగారికి సర్వాధికారములు

ముస్లింలీగు తీర్మానములు

ముస్లింరక్షణ ఉపసంఘనిర్మాణము

అలహాబాదు, ఏప్రిలు 5:—

భారత ముస్లింలీగు సర్వసభ్యుల మూడవ సమావేశము నేడు రాత్రి యిక్కడ జిన్నా చమనులో లీగు పెండాలులో జిన్నాగారి అధ్యక్షతకింద ప్రారంభమైనది.

మాండటు నవాబు సర్ సా నవాజుఖాను గారి మరణమునకు సంతాపమును తెలుపుతు జిన్నాగారొకతీర్మానమును మొదట వుపపాదించారు. "లేటు నవాబుగారు పాకిస్తాను నిమయంలో చాలా పట్టుదలగలవారు. వారి కుమారుడు నవాబు ఇస్తిఖరుహుస్సేనుగారిప్పుడు నవాబుగా వున్నారు. వీరికి నేను మనఃపూర్వకమైన సానుభూతిని తెలుపుతున్నాను." అని జిన్నాగారు చెప్పారు. ఈ తీర్మాన మామోదించబడెను.

"ఇదివరకు భారతముస్లింలీగువారు చేసిన తీర్మానములకున్నూ వారి సిద్ధాంతాలకున్నూ భంగం కలుగనిపద్ధతిని మళ్లీ లీగు సభ జరిగే వరకు జరగవలసిన యేర్పాటుల నన్నిటిని చేయుటకు యీ సభవారు అధ్యక్షుడైన జిన్నాగారికి అధికార మిస్తున్నారు." అనే తీర్మానమును కలకత్తా కార్పొరేషను డిప్యూటీ మేయరు ఇస్పహానీగారు రుపపాదించారు. "జపానుసేనలు ఇండియాలో ప్రవేశించేయెడల మళ్లీ ముస్లింలీగుసభను జరపడానికి వీలుండదు గనుక అటువంటి పరిస్థితులలో తగినరీతిని పనిచేయుటకు జిన్నాగారికి సంపూర్ణస్వాతంత్ర్యము ముఖ్యముగా వుండవలెను." అని ఇస్పహానీగారన్నారు. ఈ తీర్మానమును మౌలానా జఫరులు మియాను (లఖ్నో) గారనువదించారు.

మౌలానా హజరతుమోహానీగారిలాగు చెప్పారు.—

"జిన్నాగారిని డిక్టేటరుగా నియమించడమే యీ తీర్మానముయొక్క ఫలితము. ఇది ఆమోదించబడిన యెడల, క్రిప్సుగారి సూచనలను గురించి యీ సంఘమువారు తమ అభిప్రాయములను తెలుపుటకు వీలుండదు. కనుక ఈ తీర్మానమునకు సవరణగా నే నొక తీర్మానము నుపపాదిస్తాను." జిన్నాగారిలాగు చెప్పారు. "మౌలానా మోహానీగారు తన తీర్మానము నిదివరకే విషయనిర్ణయ సంఘ సభలో వుపపాదించారు. ఆ సంఘమువారు దానిని గూర్చి సాకల్యముగా చర్చించారు. ఆ సంఘ సభ్యులలో అత్యధిక సంఖ్యాకులు దానికి ప్రతికూలము సాగేవోటు చేశారు. మోహానీగారి తీర్మాన మాసభలో వీగిపోయింది. విషయ నిర్ణయసభలో వీగిపోయిన తీర్మానము సర్వసభ్యసభలో వుపపాదించగూడదని లీగునిబంధనలలో స్పష్టంగావుంది. నన్ను డిక్టేటరీగా నియమించడమే యీ తీర్మాను యొక్క ముఖ్యోద్దేశమని మోహానీగారన్నారు. ఇది అసత్యము. ఇటువంటితీర్మానమే మదరాసులో జరిగిన ముస్లిములీగు సభలో కూడా ఆమోదించబడెను. మోహానీగా రుపపాదించదలచిన తీర్మానమునకు క్రిప్సుగారి సూచనలతో ఏమీ సంబంధము లేదు. కార్యసంఘమువారు డిక్టేటరులు కారు. నేను డిక్టేటరును కాను. నాకు కొన్నిఅధికారము లియ్యబడవలెనని మాత్రమే యీతీర్మానములో వుంది. కావున మోహానీగారు యీ సవరణతీర్మానము నుపపాదించగూడదు."

క్రిప్సుగారి సూచనలను ముస్లింలీగువారెంతమాత్రము ఆమోదించగూడదు" అని మోహానీగా రుపపాదించదలచిన తీర్మానములో వుందని తెలిసింది.

హజరతు మోహానీగారిలాగు చెప్పారు.—

ఇస్పహానీగారి తీర్మానమునకు ప్రతికూలముగా మాటాడుటకు మోహానీగారు లేవగానే "కూచో-కూచో. నీవు చెప్పదలచినదానిని మేము వినము" అని సభలో చాలామంది కేకలువేశారు. చాలాసేపటివరకు గోల జరుగుతూనేవుంది.

"మీరిలాగు గోల చెయ్యగూడదు. మోహానీగారు మాటలాడవలెను." అని జిన్నాగారన్నారు. అటుతరువాత మోహానీగా రిలాగు చెప్పారు.

"జిన్నాగారు గొప్పవాయకు డని నేను అంగీకరిస్తూనే వున్నాను క్రిప్సుగారిసూచనలను జిన్నాగా రెంతమాత్రము ఆమోదించగూడదు. ఇండియాలో వేరు వేరు ప్రాంతములలో వేరువేరు రాజ్యము లేర్పడవలెను. వీటికన్నిటికీ కూడా సంపూర్ణ స్వాతంత్ర్యం వుండవలెను. క్రిప్సుగారి సూచనల ప్రకారము యిటువంటి రాజ్యము లేర్పడవు గనుక దీని నామోదించగూడదు"

ఇస్పహానీగారి తీర్మానమును చౌదరిఖాలీఖుజ్జమానుగారు బలపరిచారు. వోటుపుచ్చుకోగా మోహానీగారుతప్ప తక్కినవారందరు తీర్మానానికి అనుకూలంగా వోటు చేశారు. తీర్మానము ఆమోదించబడెను.

"ముస్లిముల ప్రాణములను సొత్తులను గౌరవము సు కాపాడుటకు తగిన దేర్పాటు లను చేయుటకు కార్యసంఘము యేర్పరచవలెను. ఈ సంఘమువారు కాంగ్రెసుసంఘములతో ఆలోచించి పనిచేస్తూవుండవలెను. వారాని కొక సారి యీసంఘమువారు అధ్యక్షునకు రిపోర్టులను పంపుతూవుండవలెను.- అనే తీర్మానమును చౌదరి ఖాలీఖుజ్జమానుగా రుపపాదించారు ముస్లిములు భయపడిపారిపోగూడదు. వలంటీరుదళములు, సర్వులదళములు, సహాయకదళములు మొదలైనవాటిని దేశమందంతటా యేర్పరచవలెను" అని చౌదరీగారు చెప్పారు.

మౌలానా అక్రం అలీగారు దీనినమర్థించారు. పర్ అబ్దుల్లా హారూనుగారు దీనిని బలపరిచారు. అంతటితో సభచాలించబడెను. రేపు మళ్లీ సభ జరుగుతుంది.

బంగారుపతకము నిచ్చుట

నేడు సభ ప్రారంభము కాగానే జిన్నాగారు మహమ్మదు యాకూబు అనే నేమవలంటీరుకు వలంటీరుకు (కనూజి) స్వయంగా బంగారు పతకము నిచ్చారు. నిన్న సాయంకాలము పెండాలులో ఒకభాగములో మంటలు లేచాయి.. ఈ వలంటీరు అతిసాహసముతో స్థిత ప్రాణాలకు లెగించి ఆ మంటల నార్పివేశాడు. అందుకే అతని కీస్వర్ణపతక మియ్యబడెను.

ముస్లింలీగు స్థాయిసంఘ సభ ముగియుట

అలహాబాదు, ఏప్రిలు 5:—

భారత ముస్లింలీగు స్థాయిసంఘసభ నేడు ఆరుగంటలనేపు జరిగింది. నేడు సాయంకాలముతో సభ ముగిసింది.

జిన్నాగారికి క్రిప్సుగారికి సంభాషణ లింకా పూర్తికాలేదు. గనక యిప్పుడు దేమీ తీర్మానమును చేయడానికి వీలులేదు" అని సంఘమువారు నిశ్చయించారు. సభలో కొన్ని తీర్మానాలు చేయబడెను. వీటిని గురించి నేడుకాత్రి ముస్లింలీగు సర్వసభ్య సమావేశములో చర్చ జరుగుతుంది.

దేశరక్షణ నిబంధనల క్రిందచర్యలు

నాగపూరు రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శికి శిక్ష

నాగపూరు, ఏప్రిలు 4:—

ఆక్షేపణీయమైన ఉపన్యాస మిచ్చిన నేరమునకై నాగపూరు రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కన్నం వార్‌గారు 9 మాసముల కఠిన శిక్ష దేశరక్షణ నిబంధన ల క్రింద విధింపబడిరి.

విడుదలచేసి మళ్లీ అరెస్టుచేయుట

మార్చి 21 తేది దేశరక్షణ నిబంధనల క్రింద అరెస్టుచేయబడిన కాంగ్రెసు నాలంటీరు దళాధిపతి శ్రీ యం. ఆర్. అవారిగారు యీవారళ ఉదయమున విడుదలచేయబడి మళ్లీ కొంతసేపు తరువాత అరెస్టుచేయబడిరి.

అనాక్రమిత బర్మాకు విమ

కిప్సు రాయబారం ఫలించునా?

భారతీయులకు రక్షణశాఖ అధికారం

బ్రిటను బహుశా మళ్లీ ఆలోచించుననే ఆశ

అమెరికాలో దృఢవిశ్వాసం

వాషింగటన్, ఏప్రిల్ 5:—

ఢిల్లీలో జరుగుచున్న సంప్రదింపులయిక్కడ యింకా ప్రజల భావాలను ఆకర్షిస్తున్నవి. దేశరక్షణ విషయమున భారతీయులకు కొంత బాధ్యత యివ్వటానికి బ్రిటను కొంతవరకు సమ్మతిస్తున్నదని తెలియవచ్చిన వార్త అమెరికాలో ఆశాపూరితముగా నెంచబడెను.

దీనితోపాటు రూజువెల్టు అధ్యక్షుని స్వంతప్రతినిధి కలనలు లూయీజాన్సన్ గారు యిదే సమయమున ఇండియా చేరియుండుటయు ఒక ముఖ్యవిషయముగా నెంచబడుచున్నది.

కలనలు జాన్సన్ గారు రూజువెల్టు అధ్యక్షునినుండి ఒకలేఖను తీసుకొనివెళ్లారని ఒక ప్రభుత్వోద్యోగి చెప్పెను. ఆ జాబు ఎవరికి వ్రాయబడ్డ సంగతి నిర్ధారణగా తెలియనప్పటికిని పండితనెహ్రూగారికి వ్రాయబడియుండవచ్చునని రాజ్యాంగవర్గాలు తలుస్తున్నట్లు అతడు చెప్పెను.

క్రిప్సు రాయబార సంభాషణలు భంగంకాకుండునట్లు రూజువెల్టు అధ్యక్షుడు ప్రాయశ్చిత్తమధ్యవర్తిత్వం పూనవచ్చునని చుంకింగ్ పత్రికలలో ప్రకటింపబడిన భావములగూర్చి అమెరికా ప్రభుత్వవర్గాలలో ఎట్టి విమర్శ గావింపబడలేదు.

ఈ సంభాషణలు అనుకూలంగా సఫలం కానియడల అమెరికాకును మిత్రమండలికిని కలిగే నష్టం విశేషమని ఎంచబడినప్పటికిని బ్రిటిషు కుటుంబవ్యవహారమైన యీ విషయములో తొందరపడి రూజువెల్టు అధ్యక్షుడు జోక్యం కలుగజేసికొనుటకు యిష్టపడరని నమ్మబడుచున్నది.

ఒకవేళ రూజువెల్టు అధ్యక్షుడు మధ్యవర్తిత్వానికి సమ్మతించిననూ భారతీయ ఆశయాలపట్ల వారికి గల అభిమానమును బట్టి భారతీయులు వారియొక్క మధ్యవర్తిత్వమును సందేహింపరాదని అమెరికను పత్రిక వ్రాసెను.

కాంగ్రెసు వైఖరి పట్ల బ్రిటిషు పత్రికల విమర్శ

లండన్, ఏప్రిల్ 5:—

ఇండియాకు బ్రిటను గావించిన సూచనల విషయమై ఆదివారంనాడు వార్తాపత్రికలందు విశేషంగా అభిప్రాయాలు ప్రకటింపబడెను.

అబ్జర్వరు పత్రికావిలేఖరి తన అభిప్రాయమును యిట్లు దెలుపుచున్నాడు. భారతదేశంలో నూతన ప్రతిపత్తిని ఏర్పాటుచేసేందుకు బ్రిటనుచేసిన సూచనలు రాజనీతికి అనువుగాను నిష్కపటముగను నిష్కర్షగను అయినవిగానున్నవనుటకు సందేహంలేదు. బ్రిటనకు ఈ మనోపరివర్తన్యయింత ఆలస్యముగా కలిగెనని కొందరు భారతీయుల మిత్రులు అనుకొన్నప్పటికి బ్రిటిషుప్రభుత్వం నెమ్మదిగా సంస్కరణలకు ఒప్పుకొనుచూ అభివృద్ధికి తోడ్పడుటే దానివిధానమై యున్నది. సంభాషణల ఫలితం ఏమిగా పరిణమించినప్పటికి బ్రిటిషువారు ఔదార్యంగా జేసిన యీ సూచనలు చరిత్రాత్మకముగా నిలువగలదు. కొన్ని సవరణలు అవసరంకావచ్చును. అయినను, మూలసూత్రమునే నిరాకరించినయడల మహాపరాధమేయగును. సందేహైస్సులో స్క్రూటేటరు యీలా వ్రాసెను.

యుద్ధానంతరం యుండబోయే భారతీయ రాజ్యాంగంగూర్చి ముఖ్యముగ పార్టీలు ప్రతికూలత దెలుపులేదు. దాని నడుమంతర ఏర్పాటుగూర్చియే ప్రాతికూల్యం దెలుపుచున్నవి. యుద్ధ సమయంలో భారతదేశరక్షణవిషయములో నాయకత్వ చేయుటనుంచిదికాదనే భావంతో ప్రస్తుతఏర్పాట్లను మార్చుటానికి బ్రిటిషుప్రభుత్వం సమ్మతించుటలేదు. కాని భారతీయుని రక్షణశాఖ మంత్రిగా నియమించిన లేప్పు, సూచనలను నిరాకరింపసుద్దేశించినట్లు కాంగ్రెసు అభిప్రాయము తెలిపియున్నది. కాంగ్రెసువైఖరి సమంజసముగానున్నట్లు తోచదు. సూచనల మూలసూత్రములనే యిష్టపడక ఏదో ఒకచిన్నసెపంతో బాగ్యత తీసుకొనుటానికి కాంగ్రెసు వెనుదీయునట్లున్నది. రక్షణమంత్రి భారతీయుని నియమించాలనే కోరికవిషయమై యేర్పడ్డ నా ఒకసమాధానం కుదురునాయని సర్ క్రిప్సుగారింకా యత్నించున్నారు. అనుకూలమగు సమాధానం కుదురుననే ఆశ సఫలంకావలెననియే అందరి ఆశయము.

వెంటనే తాత్కాలిక జాతీయప్రభుత్వంస్థాపించుడు

బర్మింగుహాము, ఏప్రిల్ 5:—

దేశరక్షణకు పూనుకొనే జాతీయ ప్రభుత్వాన్ని వెంటనే తాత్కాలికంగా నైనా స్థాపించాలని సూచిస్తూ బర్మింగుహాములో యీవారాలజరిగిన కార్మికుల వార్షిక సభలో తీర్మానం గావింపబడెను. భావి రాజ్యాంగ స్వయం నిర్ణయ హక్కుగల భారతీయులకును యుద్ధ నిర్వహణ కార్యములలో పూర్తిగా తోడ్పడుట సాధ్యపడవచ్చునని తీర్మానం సూచిస్తున్నది.

సంభాషణలు భగ్నమైనట్టైతే ఆక్సిసుకు విజయము

న్యూయార్కు, ఏప్రిలు 5:—

స్లేవులాండ్ ప్లెయిన్‌డీలరు పత్రిక యిట్లు వ్రాస్తున్నది.

"మీకనచ్చితే తీసుకోండి లేకపోతే మానేయ్యండి" అనే ధోరణిలో సర్ స్టాఫర్డ్ క్రిప్సుగారు నిష్కర్షగా చెప్పారు. అయితే సంభాషణలు భగ్నమైనట్టయితే అది ఆక్సిసుకు విజయముగా నెంచవలసియుంటుందని యీ పత్రిక వ్రాసెను.

ఈవుకరీకన్య క్రిప్సుగారితో మాట్లాడుట

కరాచీ, ఏప్రిలు 5:—

రెడియోను కనిపెట్టిన లేటు కరీగారి కుమార్తె యీవుగారు ఇండియాలో చాలా పట్టణాలకువెళ్లారు. ఈసారి యీమె తూర్పు ప్రాంతలోని దేశాలలో ఆరువారాలు సంచారముచేసింది. రంగూను జపాను వారి వశముకాకపూర్వము యీవుకరీకన్య రంగూనుకు వెళ్లింది. చీనాసైనికులను మార్షల్ చాంగుకాయిషేకుగారిని యీమె చాలా ప్రశంసించింది. చీనావారికి జయముకలిగే వరకు వారు జపానువారితో యుద్ధముచేస్తూనే వుంటారు అని యీమె నే డిక్కడ విలేఖరులతో చెప్పింది.

ఈవుకరీ కన్యగారు యీ మధ్య ఢిల్లీ వెళ్లారు. అక్కడ క్రిప్సుగారితోను, జవహరులాలెరుగారితోను గాంధిమహాత్ముడు మొదలైన భారత నాయకులతోను ఈమె మాట్లాడింది. ఈమె యీలాగు చెప్పింది.

"బ్రిటను మంత్రివర్గంవారి విధానంలో చిల్లరలో పొలున్నప్పటికీ భారతీయులు క్రిప్సుగారిని విశ్వసించవలెను. క్రిప్సుగారికి మాయామర్మము లేకమైనాలేదు. రెండు పక్షాలవారున్ను సద్భావముతో పనిచేస్తే సమాధానం తప్పకుండా కలుగుతుంది. భారత స్వాతంత్ర్యమునకున్ను యుద్ధములలో మిత్రమండలి విజయమునకున్ను యిప్పుడు అవినాభావ సంబంధము యేర్పడ్డది. ఈ స్థితిలో భారతీయులకు బ్రిటిషువారికి స్థిరమైన సంపూర్ణ సమాధానము కుదరవలెను.

పంజాబు సిక్కుల మితవాదులసభ తీర్మానము

అమృతసరు, ఏప్రిలు 5:—

మజాతియా సర్దారు కృపాసింగుగారి ఆహ్వానము ప్రకారము వారి గృహములో నేడు మధ్యాహ్నము ఖాల్సాకాలేజి ప్రిన్సిపలు సర్దారు జోడసింగుగారి అధ్యక్షతక్రింద పంజాబు సిక్కులలో మితవాదులసభ జరిగింది. 150 మంది సిక్కు నాయకులు సభకువచ్చారు. స్టేటు కౌన్సిలు సభ్యులు బూటాసింగుగారు కూడా సభకు వచ్చారు. నాలుగు గంటల సేపు చర్చజరిగింది. ఈ దిగువ తీర్మానము సభలో ఆమోదించబడెను.

"ఇండియా ప్రభుత్వ సంఘ సభ్యులయిన భారత ప్రజాప్రతినిధులకు దేశరక్షణశాఖ మొదలైన అన్నిశాఖలను కూడా వశపరచవలెను. సెంట్రలు గవర్నమెంటులో మంత్రులందరు ప్రజాప్రతినిధులుగానే వుండవలెను. వీరిలో సిక్కుల ప్రతినిధి కనీసము వకరైనా వుండవలెను. ఈ ప్రభుత్వ సంఘము ప్రస్తుతము బ్రిటను రాజుగారికి బాధ్యముగా వుండవలెను. ఇండియా యూనియను నుంచి విడిపోవుటకు రాష్ట్రాలకు హక్కు వుండకూడదు. యుద్ధకార్యాలు నిలచిపోయిన వెంటనే ఇండియాలో అధినివేశన స్వపరిపాలనము యేర్పడవలెను. సమష్టి నియోజకవర్గములుండవలెను. సిక్కులు మొదలైన అన్ని అల్పసంఖ్యాక సంఘములకు ప్రజా ప్రతినిధిసంఘాలలో సిక్కులు మొదలైన అన్ని అల్పసంఖ్యాక సంఘాలకు ప్రత్యేకస్థానము లుండవలెను. రాజప్రతినిధి కార్యసంఘంలో కూడా సిక్కులప్రతినిధి వుండవలెను."

ఈ రీతిగా వక మెమోరాండమును సభవారు సిద్ధపరిచారు. కృపాలసింగును మజాతియాగారు రేపు ఢిల్లీలో క్రిప్సుగారితో మాట్లాడుతారు. అప్పుడు మజాతియాగారు దీనిని క్రిప్సుగారికిస్తారు.

"నాగేశ్వరరావు తోట"

కాంగ్రెసుసంస్థకు శ్రీ అ. కాళేశ్వరపంతులుగారి భూరివిరాళము

నందిగామలో కాంగ్రెసుభవన నిర్మాణ సంకల్పము

(స్వకీయ విలేఖరి)

నందిగామ, ఏప్రిలు 5:—

శ్రీయుత అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారు యం. యల్. ఎ. సుక్షేత్రమైన వాలుగు ఎకరముల భూమిని నందిగామ తాలూకా కాంగ్రెసు సంఘమునకు దఖలుచ్రాసిరి. పశ్చిమకృష్ణాజిల్లా కాంగ్రెసు సంఘము వారూ తాలూకాకాంగ్రెసు సంఘమువారు నిర్మాణ కార్యక్రమమున కవసరమగు భవనములు ఈ భూమిలో నిర్మించుకొని కాంగ్రెసు వ్యవహారములు జరుపుకొనుటకు చక్కని ఆవకాశమును కలుగజేసి కాళేశ్వరరావు పంతులుగారు ఆదర్శపురుషులు అయిరి.

నందిగామ గ్రామములో బెజవాడ హైదరాబాదు ట్రంకు రోడ్డును ఆనుకొనియున్న భూమి, చేరువనే రమణీయములైన పచ్చికబయళ్లు, సైకత స్థలములతో మధుర పానీయములతో శోభాయమానముగ ప్రవహించు మునియేరు ప్రకృతి తన అందమునంతయు యిక్కడపరచినదాయనిప్రతి చూపరుకును అనిపించును.

ఆర్థిక, సాంఘిక, రాజకీయ, విజ్ఞాన, అభివృద్ధులకును, నిర్మాణ కార్యక్రమము, సత్య, అహింసలకును ఊనికి పట్టు అయిన మానవఅభ్యుదయమునకు తోడ్పడవలెనని ఆశయముతో పంతులుగారు ట్రస్టుడీడు వ్రాసిరి. అయిదుగురు పెద్దమనుష్యులను ధర్మకర్తలుగ నేర్పరచిరి. పశ్చిమకృష్ణాజిల్లా కాంగ్రెసు సంఘము ప్రధానకార్యదర్శిగారు ఎక్సుఆఫిషియో ధర్మకర్తగా నుందురు. ట్రస్టుడీడు ఏప్రియల్ 11వ తేదీన రిజిష్టరు కానున్నది.

పశ్చిమ కృష్ణా జిల్లాలోని కాంగ్రెసు అభిమానులందరు నిర్మాణకార్యక్రమములోని వివిధశాఖలు, చేతి పరిశ్రమలు యిక్కడ నెలకొల్పి పంతులుగారి ఆశయమును నెరవేర్చుటకు తోడ్పడుదురని ఆశించుచున్నాము.

ఈ స్థలమునకు కీర్తిశేషులైన విశ్వదాత దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి జ్ఞాపకార్థముగా "నాగేశ్వరరావుతోట" అని నామకరణము చేయబడును.

నందిగామ తాలూకా కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశము ది 11 4-42 తేదీన నందిగామలో శ్రీయుత అయ్యదేవర కాళేశ్వరరావుగారి యింటివద్ద జరుగును.

బెంగాలు హిందూమహాసభాధ్యక్షుని వ్రకటన

కాశీ, ఏప్రిలు 5:—

బెంగాలు హిందూమహాసభాధ్యక్షుడు ఎన్. సి. ఛటర్జీ గారు ఢిల్లీలో క్రిప్సుగారితో మాట్లాడిన హిందూమహాసభ ప్రతినిధులలో వకరు. ఛటర్జీ గారు ఢిల్లీనుంచి నేడు కాశీ వచ్చారు. కాశీలో హిందూమహాసభ నాయకులతో వీరిలాగు చెప్పారు.

"నేనున్ను డాక్టరు ముఖర్జీ గారున్ను శక్తిహస్తాలతో ఢిల్లీనుంచి బెంగాలు వెళుతున్నాము. మాకు ఆశాభంగం కలుగుననుట నిజమే గాని మేము హిందూ మహాసభకు ద్రోహము చెయ్యలేదు. బెంగాలులో పాకిస్తాను నేర్పరుచుటకు మేము మెంతమాత్రము అంగీకరించలేదు. సిక్కులన్నూ హిందూమహాసభవారున్నూ కూడా క్రిప్సుగారి విధానమును తిరస్కరించారు. ఇండియాను ఖండ ఖండాలుగా చేసినయెడల హేస్టింగ్సు ప్రభువు మొదలు హాలిఫాక్సు ప్రభువువరకు ఇండియాలో రాజప్రతినిధులుగా నున్న బ్రిటిషు రాజకీయ వేత్తలు చేసిన ప్రయత్నములన్నీ కూడా విఫలమవుతాయి. అల్పసంఖ్యాకసంఘాలకు అన్నిరక్షణలు వుండవలెను. వివాదములను పరిష్కరించుటకు వక న్యాయస్థానముండవలెను. వారి నిర్ణయమునకందరు బద్ధులు కావలెను." అని మేము క్రిప్సుగారికి తెలియచేశాము.

వి. ఆర్. హుమాయూనుకబీరుగారి ప్రకటన

కలకత్తా, ఏప్రిలు 5:—

అజరుముస్లింపార్టీస్థాయిసంఘసభ్యులలో వకరైన వి. ఆర్. హుమాయూను కబీరుగారిలాగు వక ప్రకటన చేశారు.

"బ్రిటన్ మంత్రివర్గంవారు యీ సమస్యను సరియైన దృక్పథమునుండిగాక దానికి విరుద్ధమైనదృక్పథమునుండి పరిష్కరించబూనారు. అందువల్ల ఇండియాలో యేపక్షంవారుకూడా బ్రిటన్ మంత్రివర్గమువారు సిద్ధపరచిన విధానము నామోదించ జాలకుండావున్నారు. దొరతనంవారు రాజకీయ పక్షాలతో ఇప్పుడు బేరాలాడుతున్నారు. వారి పద్ధతిని వెంటనే వదలివేయవలెను. ఇండియాను పరిపాలించడములోను రక్షించడములోను ముఖ్యమైన బాధ్యత భారతీయులదే అని దొరతనంవారు స్పష్టంగా అంగీకరించవలెను. దేశమును పరిపాలించుటకున్నూ రక్షించుటకున్నూ, సంబంధించిన బాధ్యతను వహించుటకు యిప్పుడు ఇండియాలో కాంగ్రెసు అజరుముస్లింపార్టీ ముస్లింలీగు, హిందూమహాసభ, సిక్కుసంఘం, నిమ్నజాతిసంఘం మొదలైన సంఘాలవారు తమ ముఖ్య మరతులను వదులుకోకుండానే అంగీకరిస్తారని నేను నమ్ముతున్నాను. ఈ లాగు అన్ని పార్టీలవారున్నూ కలసి పనిచేసేయెడల వీరిలో పద్ధానము సహకారము చాలా అధిగమవుతాయి అనుహానాలుకూడా క్రమంగా తొలగిపోతాయి.

ఢిల్లీ, ఏప్రిలు 6:—

సర్ ఫిరోజఖాను నూను, సర్ సుల్తాను అహమదు, ఇ. రాఘవేంద్రరావుగార్లు యీవారాళ ఉదయమున క్రిప్సుగారితో మాట్లాడారు.

రేపుపొద్దున్న పత్రికా విలేఖరులసభలో క్రిప్సుగారు మాట్లాడుతారు.

మాల్టాపైశత్రుదాడులు

ఆరు జర్మను బాంబర్ల నాశనం

మాల్టా, ఏప్రిలు 6:—

గత 24 ఘంటలలో ఆరుశత్రు బాంబర్లు నాశనమైనవి. ఒక ఫైటరు బహుశా నాశనమైనది. ఆరు శత్రు విమానములు చాలా పాడయినవి అని అధికార ప్రకటనద్వారా తెలిపినది. వరసగా మూడో దినం హార్బరు ప్రాంతం ప్రధాన లక్ష్యంగా శత్రువిమానములు పట్టుదలగా దాడిజరిపినవి. మన నావలలో నొకదానిపై పెద్దయెత్తున దాడులు జరుపబడినవి. వివరములు ఇంకా తెలియలేదు. స్థానికకాలము సాయంత్రం 5 ఘంటలతో అంతమయిన గత 24 ఘంటలలో బ్రిటిషు ఫైటర్లు మూడు శత్రుబాంబర్లను నాశనంచేసినవి, ఒక శత్రు ఫైటరును బహుశా నాశనం చేసినవి. శత ఘ్నులు రెండు శత్రుబాంబర్లను నాశనం చేసినవి. ఒకజైవు బాంబరు స్వస్థానంచేరి యుండజాలదు.

శుక్రవారం, శనివారంనాటి యెత్తులనే జర్మను విమానములు అనుసరించినవి. రాత్రివేళ అయిదుమార్లు హెచ్చరికలు మోగినవి. గత 24 ఘంటలలో చాలా దూరదూర ప్రదేశాలలో బాంబులు పడినవి. అనేక భవనములు పాడయినవి. మూడు మెట్రరుల ద్వారములకు శిథిలములు అడ్డుపడినవి. కాని త్వరగా అడ్డుతొలగించబడెను. లోపలదాకుకొన్నవారికి దెబ్బలు తగలలేదు."

లిబియా యుద్ధం

శత్రుదళము వెనుకకుతగ్గుట

కైయిరో, ఏప్రిలు 5:—

మధ్యప్రాచ్య సైన్యాధికారు లిట్లు ప్రకటించిరి:—

నిన్న లిబియాలో పోటు గస్తీచర్యలు జరిగినవి. టాంకులు, శతఘ్నులు గల ఒక శత్రుదళము మెకిలీ సైబుతిన 15 మైళ్లలో బిలెలీ హామరీను నుండి వెనకకు వెళ్లిపోవునట్లు చేయబడెను."

విమానచర్యలు

మధ్యప్రాచ్య విమానశాఖవారిట్లు ప్రకటించిరి:—

"శుక్రవారం రాత్రి మన బాంబర్లు బెంఘాజీలోని హార్బరు ఏర్పాట్లు, నావలపై బాంబులు వేసినవి. టిమిమీ, మర్టూబా, డెర్నా ప్రాంతములందలి శత్రుస్థానములపై నకూడ దాడులు జరపబడెను. మాల్టాపై శనివారంనాటి శత్రుదాడిలో 8 జర్మను బాంబర్లు డైవు బాంబరు శతఘ్నులచే కూల్చబడినవి. శుక్రవారం నాడు మరొక జర్మను డైవుబాంబరును శతఘ్నులు కూల్చినట్లు ఇప్పుడు తెలిసినది, మన విమానమొకటి తిరిగిరాలేదు."

బెంఘాజీలో ఇటాలియను క్రౌర్యము

మాల్టావాసులను కాల్చిచంపుట

మాల్టా, ఏప్రిలు 5:—

మొదటిసారి బెంఘాజీలోకి బ్రిటిషు సేనలు ప్రవేశించినప్పుడు, అక్కడ నివసించుచున్న మాల్టావారు వచ్చి, బ్రిటిషు పతాకను చూచి హర్షధ్వనులుచేసిరి. ఆ సంగతిని ఇటాలియను ఫాసిస్టు లాయరు డా॥ ఎస్నాఫి గమనించి, బ్రిటిషువారు ఆ నగరంనుండి వెళ్లిపోయిన తర్వాత, మాల్టావారి నందరిని గోడలకు నిలబెట్టి కాల్చివేయవలసిందిగా ఆజ్ఞాపించెను. మాల్టాలో మెట్రరు సూపర్వయిజరు అయిన ఎల్లూల్ తన తల్లిని, తమ్ముడిని బెంఘాజీలో ఉంచి వచ్చెను. ఇటాలియను లాయరు వ్రాసిన మరణపట్టిలో వీరి పేర్లు మొదటనే యుండెను. కాని ఆ తల్లి కుమారుడు తప్పించుకొని అలెగ్జాండ్రియా చేరి, జరిగినసంగతిని ఎల్లూల్‌కు తెలియజేసిరి.

రష్యను విమానములు బాంబులు వేయలేదు

జర్మను కథ నిజం కాదట

మాస్కో, ఏప్రిలు 5:—

టాస్ ఏజన్సీ ఇట్లు తెలిసినది:—

బాగా విచారణ చేసిన మీదట స్వీడెను ఫిన్లాండు సరిహద్దునున్న హాపరాండాపట్టణంపై రష్యను విమానములు బాంబులు వేసినవని జర్మనులు పంపిన వార్తలు శుద్ధకల్పితములు, దురుద్దేశముతో సృష్టింపబడినవి అని చెప్పుటకు టాస్‌సంస్థకు అధికారమీయబడెను. ఒక్కసోవియటు విమానం కూడ హాపరాండామీద ఎగురలేదు. స్వీడెను రాజ్యభాగంలో బాంబులను వేయలేదు.

గుఱ్ఱం మార్కు
అహ్మదాంజనము
బాధపడుచున్న మానవకోటికి అమూల్యదాయకమైనది.

ఈనాటి గొప్ప దివ్యౌషధము. అహ్మదాంజన్ డిపో, బెజవాడ.

స్వీడెనునుండి బయలుదేరిన నార్వేనావలు

కొన్ని బ్రిటను చేరినవి

రెండు ముంచివేయబడినవి

లండను, ఏప్రిలు 5:—

అధికారప్రకటన యిట్లు తెలిపినది:—

"బ్రిటిషు ప్రభుత్వము ఒప్పందముక్రింద తీసుకొన్న కొన్ని నార్వేనావలు గోడెనుబర్గు నుండి ఇటీవల బయలు దేరినవి. ఆ ప్రయాణము ఇప్పుడు పూర్తిఅయినది. పూర్తిజయము కలుగలేదు. కాని కొన్ని నావలు బ్రిటనుకు భద్రంగా చేరినవి.

స్వీడెనుకు చెందిన గోథెనుబర్గురేవునుండి 10 నార్వేనావలు బయలుదేరినవి. స్కాగెరాకు ఇరుకుసముద్రములో జర్మన్ దిగ్బంధనను తప్పించుకొని చేరినవి. స్కిట్టెరెన్, బుకానీరు అను రెండునావలను మూడుమైళ్లపరిమితి నావల జర్మనీయుద్ధనావలు ముంచివేసినవి. మరి రెండు, మరల గోథెన్‌బర్గుకు వెళ్లిపోయినవి. మరొకటి పాడయినదని తెలిసినది. నార్వే దండయాత్ర జరిగినప్పటినుండి ఈ నావలను స్వాధీనపరచుకొనవలెనని జర్మనులు ప్రయత్నించుచుండిరి. కాని జర్మనులు తమహక్కు రుజువుపరచుకొను లోపల నావలు కదలకూడదను రెట్టు ఆజ్ఞను స్వీడిషుకోర్టులు ఇటీవలనే రద్దుచేసినవి.

జపాను అపజయ సూచనలు

అమెరికా విజృంభణము

లండను, ఏప్రిలు 5:—

అన్నాలీస్టు ఇట్లు వ్రాయుచున్నాడు:—

"అమెరికా సంయుక్తరాష్ట్రముల బలము నానాటికి ఎక్కువ బాగా వ్యక్తమగుచున్నది.

అమెరికను విమానబలము

ఇండియాలోనున్న అమెరికను విమానములు ఇటీవల అండమానుదీవులవద్ద దండయాత్రలు సాగించుటకుగాను జపానువారుంచిన నౌకాదళమును ధ్వంసముచేసెను. బ్రెరెటనుగారి నాయకత్వమున ఇండియాలోనున్న ఈ అమెరికను విమానదళముయొక్క అద్భుత సామర్థ్యము ముందు ముందు గోచరము కాగలదు. టిమాకులో కోపాంగుపైన మిత్రమండలి విమానములు పదింతల జపాను విమానదళమును నేలకు పడగొట్టెను. ఎట్టి నష్టమునకును లోను కాలేదు.

కొలంబోలో జపాను విమానదళమునకు జరిగిన పరాభవము అపూర్వము.

అమెరికను నౌకాబలము

మిత్రమండలి నౌకాదళముకన్న జపాను నౌకాదళమునకే ప్రస్తుతము ఆధిక్యతయున్నప్పటికిని అమెరికను యుద్ధనావలు శత్రువుకు భయము కలుగజేసినవి.

ఇటీవలి ఒక అమెరికను జలాంతర్గాముల దళము రెండు జపాను క్రూయిజ్జలను ముంచెను. అనుబంధ యుద్ధనావలకు ఈ జలాంతర్గాములవల్ల కలిగినన్నష్టము సులభముగా భర్తీచేయదగినదికాదు.

నేలమీద పోరాటము

జపాను నౌకాదళ సహాయ ముండుటవల్లనే జపానువారు నేలమీద పోరాటములలో ఇంతవరకు విజయము సాధింపగలుగుచున్నారు. నౌకా యుద్ధములలో జపాను నౌకాదళములు నాశనమైనపుడు శత్రువుకు ఈ విజయములు కంటపైపోవును.

గుంటూరుజిల్లా స్త్రీలసభ

నాయిదాపడుట

బాపట్ల, ఏప్రిలు 6:—

శ్రీ. వెంకటేశ్వర్లుగారు, ఆహ్వానసంఘాధ్యక్షులు యిట్లు వ్రాయుచున్నారు:—

గుంటూరుజిల్లా 4 వ స్త్రీలసభ, బాపట్లలో జరిగేది, వాయిదా వేయబడెను.

శ్రీ॥ శ్రీ॥ సిద్ధాంతి శివశంకరశాస్త్రిగారు విద్యానిధి, మహామహోపాధ్యాయ సిద్ధాంతి శివశంకరశాస్త్రిగారు చెన్నపురి నగరములో 30-3-42 తేదీన పరమపదించిరి. వారి కొకకుమార్తె, ముగ్గురుకుమార్లు పెక్కుమంది మిత్రులుగలరు.

గుంటూరు జిల్లా ఆంధ్రసభలు

బాపట్లలో ఆహ్వానసంఘము

(స్వకీయ విలేఖరి)

బాపట్ల, ఏప్రిల్ 5:—

నేటిసాయంకాలము 5 గంటలకు బాపట్ల తాలూకా కాంగ్రెసు ఆఫీసులో గుంటూరు జిల్లా ఆంధ్రసభల, ఆహ్వానసంఘసభ్యులు శ్రీ మాధవపెద్ది కాళిదాసు పంతులగారి అధ్యక్షతక్రింద సమావేశమై యీక్రిందివారిని ఆహ్వానసంఘ కార్యవర్గముగా ఎన్నుకొనిరి.

1. శ్రీ మాధవపెద్ది కాళిదాసుగారు అధ్యక్షులు, 2. జాగర్లమూడి రామయ్యగారు ఉపాధ్యక్షులు, 3. గోగినేని వెంకటసుబ్బయ్యగారు ఉపాధ్యక్షులు, 4. కర్లపూడి వెంకటేశ్వర్లుగారు కార్యదర్శి, 5. పెండుపూడి నారాయణరావుగారు సహాయ కార్యదర్శి, 6. శ్రీ గెల్లి సత్యనారాయణగారు కోశాధికారిగను, తాలూకాలోని వివిధ గ్రామములలోని ముఖ్యులు సభ్యులుగను ఎన్నుకొనబడిరి.

తెనాలిలో సభలను జరుపుటకు చేయబడిన ప్రయత్నములు, జిల్లాసభలకు అధ్యక్షులను ఎన్నుకొను విధానము ఆశాస్త్రీయములని తీర్మానించిరి. సభల సందర్భములో వాలంటీరు దళములకు శ్రీ కోనా ప్రభాకరరావు గారిని కెప్టెనుగా ఎన్నుకొనిరి. శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణగారిని వ్యవహర్తగను ఎన్నుకొనిరి. ఆహ్వాన సంఘ సభ్యులు, విరాళముల నొసగిన వారందరు సభలకు ప్రతినిధులుగా వచ్చుటకు హక్కు గలిగియున్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతములనుండి ప్రతినిధిరుసుము ఒక రూపాయి. సభలు ఏప్రిల్ 10, 11 తేదీలలో బాపట్లలో జరుగును.

పై సభలతోబాటు 9 వ తేదీన గుంటూరు జిల్లా మహిళాసభ జరుగును.

10, 11 తేదీలలో పై ఆంధ్రసభలతో బాటు, గుంటూరుజిల్లా గాయకులసభలు, నాట్యకళా పరిషత్సభలు, జిల్లాకవులసభలు కూడ జరుగగలవు జిల్లాలోని గాయకులు, నటకులు, కవులు సభలలో పాల్గొని సభలను పూర్తిగా జయప్రదము చేయవలెనని ఆహ్వాన సంఘమువారు కోరుచున్నారు 4 వ జిల్లా ఆంధ్రసభలలో ఉపపాదింపదలచిన తీర్మానములను, ప్రధాన కార్యదర్శియగు శ్రీ కర్లపూడి వెంకటేశ్వర్లుగారికి 10 వ తేది పగలు పండ్రెండు గంటలకు యివ్వవచ్చునని కార్యదర్శిగారు తెల్పుచున్నారు. ప్రతినిధుల కందరకు భోజనాది సౌకర్యములు చేయబడును.

మద్రాసు హైకోర్టు:

హత్యానేరము

(న్యా॥ చంద్రశేఖర అయ్యర్)

చెన్నపురి, ఏప్రిల్ 6:—

మద్రాసు హైకోర్టు రెండవ క్రిమినల్ సెషన్సు ఇవాళ న్యా॥ చంద్రశేఖరం అయ్యర్ గారి అధ్యక్షతను ప్రారంభమయ్యెను. మొదటి కేసు హత్యానేరము. గత జనవరి రెండవ తేదీన రాజు మొదల్యారు అను వతడు సోదరునితో తగవులాడి అతనిని కత్తితో పొడవగ, అతడు చనిపోయెనని ప్రాణిహత్యమను వారి కథనము. చీఫ్ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు అతనిని సెషన్సుకు పంపిరి.

ఉద్యోగుల మార్పులు

మదరాసు, ఏప్రిలు 6:—

పి. ఎం నాయకు ఐ. సి. ఎస్. గారు ఉత్తరఆర్కాడు జిల్లా నుండి నర్సాపురం సబుకలక్టరుగ నియమింపబడిరి.

హెచ్. జాక్సుగారు ఐ. సి. ఎస్. గుంటూరునుండి చంద్రగిరి సబుకలెక్టరుగా మార్పబడిరి.

ఎస్. సుబ్రహ్మణ్యంగారు కర్నూలు జనరలుడ్యూటీ డిప్యూటీ కలెక్టరుగనుగానే అనుటనున్న ఐ. వి. శేషగిరిరావుగారు ఆ జిల్లాలోనే మహబూబు మియాను సాహేబు గారిస్థానానే పనిచేయుదురు.

బొంబాయి ధరలు

బొంబయి, ఏప్రిల్ 6:—

5 కంటాలు ప్రత్తిధరలు:— 156-12-0, 176-8-0 137/- 148/8 Unquoted

పండిగరలు:— 87-0.0 81-8.0 82-14-6

బంగారుధరలు:— 51/12. 51/12, 51/12.

గోధుమలు 7-5 0, అవిసెనూనె 8-13-9.

సింహళ ప్రజలకు సర్వసేనాని సర్ జఫ్రీ లేటను సందేశము

కొలంబోపై విమానదాడి - వివరములు

75 శత్రువిమానములలో 50 నిరుపయోగమైనవి

రేవు విమానాశ్రయము రైల్వేకర్మాగారము బాంబులకు గురియయ్యెను

శత్రువిమానములు విమానవాహకనావనుండి వచ్చుట

జపాను వైమానికులు దిగిన ట్లనుమానము-పట్టియిచ్చినవారికి బహుమతి

కొలంబో, ఏప్రిల్ 5:—

ఆదివారముదయం సింహళ ముఖ్యపట్టణమగు కొలంబోపై మొట్ట మొదటిసారి దాడి సలిపిన మొత్తం శత్రువిమానముల సంఖ్య 75 వీటిలో 2/3 వ అనగా సుమారు 50 విమానములు నిరుపయోగ మొనరింపబడెను.

రష్యా దక్షిణ అగ్రమున నున్న రాష్ట్రమగు కాకసస్‌మీదకు పర్షియామీదకు జర్మనీ దండెత్తుటకును ఇండియామీద జపాను దండెత్తుటకును కార్యక్రమము కుదుర్చుకొన్నవనియు ఇండియాపై దండయాత్రకు కొలంబోపై విమానదాడి ప్రారంభసూచనమనియు బ్రిటిషు పత్రిక యగు డెయిలీ మెయిలు వ్రాయుచున్నది.

కొలంబోపై దాడి చాలావరకు ఫలరహితమైనది.

బ్రిటిషు ప్రకటన

కొలంబో, ఏప్రిల్ 5:—

బ్రిటిషు ప్రకటనలో ఇట్లుకలదు:—

"ఆదివారముదయం 8 గంటలకు కొలంబో నగరముపై గొప్ప శత్రువిమానబలము దాడి గావించెను. మూటిగా క్రిందకుదిగి బాంబులు వేయు శత్రువిమానములు విజృంభిమానముగా పనిచేసినవి. ఇతర శత్రువిమానములను చాలా క్రిందకువచ్చి మరఫిరంగి గుండ్లు ప్రయోగించెను. రేవు ప్రదేశమును, రైల్వే కర్మాగారమున్న రాట్మలానా ప్రదేశములను అమితంగా బాంబులకు మరఫిరంగిగుండ్లకును గురియయ్యెను. బ్రిటిషు పోరాటవిమానములు పైకెగిరి శత్రువిమానముల నటకాయించి చీల్చి చెండాడినవి.

25 శత్రువిమానములు ప్రత్యక్షముగా కూలినవి. మరి 5 కూలియుండును. మరి 25 శత్రువిమానములు పాడైనవి బ్రిటిషు విమాన విధ్వంసక ఫిరంగులు రెండిటిని శేలకు పడగొట్టెను. 50 శత్రువిమానములు నిరుపయోగమైనవని నిశ్చయముగా చెప్పవచ్చును.

దాడివల్లకలిగిన ఆస్తినష్టము చాలా తక్కువ. కొలదిమంది పౌరులు గాయపడిరి. కొలదిమంది మరణించిరి."

సర్వసేనాని ప్రకటన

సింహళ సర్వసేనానియగు సర్ జఫ్రీ లేటనుగారు దాడినిగురించి రేడియోద్వారా సింహళప్రజలకు ఇట్లుచెప్పిరి:-

"ధైర్యవంతులగు మీకు సర్వసేనానిగా నుండుటకు నేను గర్వపడుచున్నాను. ముఖ్యముగా కొలంబోవాసులు మొదటిసారి శత్రువిమానదాడి వచ్చినపుడు ప్రవర్తించినవిధము నాకు చాలా ప్రోత్సాహము కలిగించినది. విమానదాడులను లక్ష్యపెట్టక పోవుటలో కొలంబోవాసులు బ్రిటను నేళవాసులతో పోల్చదగియున్నారు.

దెబ్బతిన్న ప్రదేశములు

ఆదివారముదయం కొలంబోపైకి 75 శత్రువిమానములువచ్చి రేవుపైనను, రైల్వేకర్మాగారముపైనను విమానాశ్రయముపైనను బాంబులు ప్రయోగించెను. కొద్ది నష్టము కలిగినది. కొద్దిమంది మరణించిరి. ప్రజలు వీధులలో పరుగెత్తక అధికారుల సలహాలను పాటించి రక్షణాశ్రయములలో తల దాచుకొనుటవల్ల ఎక్కువమంది మృతిపొందలేదు. లేకున్న మరణసంఖ్య చాలా ఎక్కువగా నుండెడిదే. పౌరరక్షణాధికారులు శ్రద్ధగల అద్భుతముగా పనిచేసెను.

శత్రువుకు అమితమగు నష్టం

మనము ముందునుండి సంధ్యమసుటవల్ల శత్రువిమానములకు తగినరీతిగా శాస్తి చేసితిమి. 75 శత్రువిమానములలో 25 కూలినట్లు రూఢిగా చెప్పవచ్చును మరి విడుగూడ కూలియుండును. మిగత శత్రువిమానములలో అనేకము పాడైనవి. అని బయలుదేరినచోటుకుపోయి చేరుకొనియుండజాలవు.

విమాన వాహకనావనుండి శత్రువిమానములు బయలుదేరుట

ఈ శత్రువిమానములు అండమాన దీవుల నుండి బయలుదేరి కొలంబోకు రాలేదు. విమానవాహకనావ వీటిని కొలంబోసమీపమునకు మోసికొనివచ్చెను.

బ్రిటిషువిమాన విధ్వంసకఫిరంగులు రెండు విమానములను నేలకుపడగొట్టెను.

ప్రశంసనీయమగు ధైర్యము

20 గజములదూరములో బాంబుపేలి విరిగిపడిన కట్టడమునుండి రాలిన రాళ్లతోను మట్టితోను కప్పబడినప్పటికిని విమాన విధ్వంసక ఫిరంగులు కాల్చుచున్న వారు తమపనినూని పారిపోలేదు.

రాట్మలానాలో సింహళ దేశీయుడగు ఒక విమానవిధ్వంసక ఫిరంగి దళాధికారి, క్రిందపడి మండుచున్న బ్రిటిషు విమానమునుండి బ్రిటిషు వైమానికుని బయటకులాగి చికిత్సాదళమువారి మోటారుకారుపై ఆసుపత్రికి కొనిపోయెను.

ఇక శత్రువిమానదాడులను ఎదుర్కొనుటకు సింహళ ప్రజలకు ధైర్యము చిక్కినది.

నష్టము స్వల్పముగా నున్నందుకు కారణము

శత్రు విమానములు భీషణముగా విజృంభించినప్పటికి, నష్టమింత స్వల్పముగా నుండుటకు కారణము ముందునుండి మనము సర్వసన్నాహములు చేసికొని సిద్ధముగా నుండుటయే. జాగ్రత్తపడనాడక పట్టుదలవదలక భయముగాక తావొసగక మనము పనిచేసినచో భవిష్యత్తును గురించి ఆందోళనపడవలసిన అవసరములేదు.

గవర్నరుతోకలసి బాంబులుపడిన ప్రదేశములను తిలకించితిని. ప్రజలముఖములలో ఎచ్చటను దైన్యమునైన కనబడలేదు. వారి ముఖచిహ్నములబట్టి ఉపద్రవము జరిగినట్లు ఎవ్వరును ఊహించియుండజాలరు. వారు చాలానిర్భయముగా ఏమియు జరుగనట్లే ఖులాసాగా కబుర్లు చెప్పుకొనుచుండిరి.

ఆసుపత్రిపై బాంబులు

మరణించినవారిలో సగముమంది ఆసుపత్రిలో మరణించిరి. క్రైస్తవ పర్వదినమగు ఈస్టరు ఆదివారమునాడు ఆసుపత్రిపై బాంబులువేయు ఘాతుకమునకు శత్రువు ఒడిగట్టుట చాలా విచారకరము.

కొలంబో ప్రజలు ఆపత్సమయమున ధైర్యము విడనాడక ఇతరులకు మార్గదర్శకులైరి. గర్వింపదగినరీతిగా ప్రవర్తించిరి. వారికి మనఃపూర్వకముగా వందనములు సమర్పించుచున్నాను. ఇకముందు దాడులు తటస్థించునపుడు వారిప్పటివలెనే అధికారులతో కలసి మెలసియుదురనుటలో నాకు సందేహములేదు.

75 శత్రువిమానములలో 50 విమానములు మరల శత్రువు ఉపయోగించుటకు వీలైనస్థితిలో లేవు అని తెలిసినపుడు ప్రజలహర్షమునకుమితి లేదు శత్రువిమానములను మోసికొనివచ్చిన విమానవాహకనావ సముద్రములో ఎట్టి ఉపద్రవము లేకుండనున్నదని తలచుటకు వీలులేదు.

బాంబులుపడిన స్థలములు చాలా కొద్ది

నగరములో బాంబులుపడిన స్థలములు చాలా కొద్ది. మొదటిసారి దాడివల్ల కొలంబోప్రజలు దైనిక జీవితములో ఎట్టిమార్పులను జరగలేదు. యథాప్రకారముగా వారు నిత్యవ్యవహారములు కొనసాగించుచున్నారు

నగరమునుండి పారిపోవుఉద్దేశ్యము ఎవరికిలేదు

మొదటి బాంబు పడగానే మూటముల్లె కట్టుకొని పారిపోజూచిన వారికిగూడ బ్రిటిషువిమాన విజయమువల్లను శత్రువిమానస్థమువల్లను క్రొత్తధైర్యము మొలకెత్తినది. వారు నగరమును వీడుటలేదు.

భారతీయులు ఇండియాకు వచ్చుచున్నారా?

సింహళమునుండి భారతదేశమునకు కొందరు పోజూచుచున్నారు. మలయాలో బ్రిటిషువారి అపజయముల ఫలితంగా అద్భుతమునుండి ఇండియాకు బయలుదేరిన వారి సంఖ్యకన్న వీరిసంఖ్య హెచ్చుకాదు.

రాట్మలానా ప్రాముఖ్యము

బాంబులుపడ్డ ప్రదేశములలో ఒకటగు రాట్మలానా కొలంబోకు 8 మైళ్ల దక్షిణమున నున్నది. విమానములు దిగుటకు ఇచ్చట వసతి కలదు. రైల్వేకర్మాగారమున్నది.

బ్రిటిషు పోరాట విమానములు చప్పుడు చేయకుండ శత్రువిమానములను ధ్వంసము చేయుటవల్ల, ఇన్ని శత్రువిమానములు నాశనమైనవని ప్రజలకు ప్రభుత్వప్రకటన వెలువడువరకు తెలియలేదు. అదిగాక ఆకాశములో జరుగుచున్న విమానపోరాటము, క్రిందనుండి చూచుచున్నవారికి కనబడకుండ మబ్బుతెరడ్డముగా నుండెను.

రేవు ప్రదేశము రాట్మలానాతప్ప నగరములో ఇతర ప్రదేశములకు ఎట్టిహానియగలుగలేదు. మా విమాన విధ్వంస ఫిరంగిగుండ్లు ఆకాశములో ప్రేలి బయలువెడలిన పొగల మరుగునుండియు మబ్బులసందుల నుండియు క్రిందగోతులలోనుండి చూచుచున్నవారికి అప్పుడప్పుడు శత్రువిమానములు కనబడుచుండెను.

శత్రువిమానములను వెతకుటలో ఒక మబ్బునుండి ఇంకొక మబ్బుకు పోవుచున్న బ్రిటిషు పోరాటవిమానములు గూడ అప్పుడప్పుడు దర్శనమగుచుండెను.

జపాను వైమానికులు దిగియుందురు

"చెడిపోయిన జపాను విమానములనుండి కొందరు జపాను వైమానికులు బయలువెడలిరి. వారిలో కొందరైనను, సజీవముగా సింహళములో దిగియుందురు. వారిని పట్టుకొనుటకు ప్రజలందరు ప్రయత్నించవలెను. వారిని పట్టుకొన్నచో వారిదగ్గరనుండి సింహళరక్షణకు పనికి రచ్చు రహస్యములను లాగవచ్చును. వారిని పట్టియిచ్చినవారికి బహుమతి యొసగెదము" అని సర్వసేనాని పేటనుగా రొక ప్రకటన చేసిరి.

కొలంబోదాడి అంతరార్థము- బ్రిటిషు పత్రికల వ్యాఖ్యలు

లండను, ఏప్రిల్ 6:—

కొలంబోపై వచ్చిన శత్రువిమానములకు తగినశాస్తి జరిగినందుకు బ్రిటిషు పత్రికలు సంతసించుచున్నవి.

డెయిలీ టెలిగ్రాఫ్ మార్నింగు పోస్టు పత్రికల సంపాదకీయములలో ఇట్లు కలదు:

"పెర్ల్ రేవును సర్వనాశనమొనరించిన రీతిగానే కొలంబోను గూడ ఆకస్మాత్తుగా నాశనముచేయుటకు శత్రువు సంకల్పించెనుగాని పెర్లురేవువలెగాక కొలంబో తన ప్రయత్నము లొనరించుకొని శత్రువిమానములతో పెనగుటకు సిద్ధముగానుండెను.

సింహళము ఇండియాకు వాకిలి తలుపువలె కాపుదలగా నున్నది. కాబట్టి దానిని లొంగదీసినచో ఇండియాపై దండెత్తుటగుమంచిపిల్లేర్పడునని జపాను తలచినది. అదిగాక జపాను ఆక్రమిత ప్రదేశములపై దండయాత్ర బయలుదేరదీయుటకు మిత్రమండలికి సింహళమునుంచి స్థానము. ఈ రెండుకారణములకొరకు సింహళమును ఆక్రమించుట భద్రములాభకరము- అని జపాను భావించెను

డెయిలీ మెయిలుపత్రిక సంపాదకీయం:-

"కొలంబోపై దాడిజేసిన శత్రువిమానములు భయపడి పారిపోయినవి. మత్రమండలి దేశముల వరుసలో ఈ సింహళము సర్వసన్నద్ధముగానుండుట చాలా గొప్పసంగతి. 8 నెలలక్రిందట సింహళములో విమానములు లేకుండెను. కాని రంగూనుకు బ్రిటన్ అమెరికాలు పంపిన విమానము లచ్చటికి పోవుటకు వీలులేక సింహళము చేరుకొన్నవి. అందువల్ల సింహళమునకు విమానదాడులను మరలించు శక్తి ఇప్పుడు ఏర్పడినది. కొలంబోపై మొదటిసారి శత్రువిమానదాడి భగ్నమైనది. మనందరికి ఈ వార్త సంతోషకారణము వినప్పటికిని, కొలంబోపై శత్రు దాడియొక్క అంతరార్థమేమని యోచించవలెను. కాకపోతే పర్షియా లగుండ జర్మనీ దెబ్బ కొట్టుటకు, ఇండియాద్వారా జపాను దెబ్బకొట్టుటకు కూడ బలుకుకొని సిద్ధమైనవి. ఈ సమయమున భారతీయ నాయకులతో బ్రిటిషు ప్రభుత్వము భారత రాజ్యాంగ విషయమై రాజీకుదుర్చుకొనుట, వివేకము."

లివర్పూల్ పోస్టుపత్రిక ఇట్లు వ్రాసినది:-

"కొలంబోలో జపాను విమానములకు కలిగిన తీరనినష్టము జపానుకు ఆదుర్దా కలిగించి యుండును, జపాను విమానములను యుద్ధనౌకలను విశేషముగా నష్టమైనవి. ఈ నష్టమును జపాను భర్తీచేసికొనుట దుర్ఘటము."

రెండవరంగం

యుద్ధతంత్రమును ముందుగా చెప్పగూడదు

సర్ జేమ్సు గ్రిగ్గుగారి హెచ్చరిక

కార్డిఫ్, ఏప్రిలు 6:—

"సైన్యం ప్రస్తావన లేక ఈ యుద్ధంలో ఆఖరుమాట చెప్ప వీలులేదు", అని బ్రిటిషు యుద్ధమంత్రి సర్ జేమ్సు గ్రిగ్గుగారు నేడు "రెండోరంగము" గురించి. ఇక్కడ సంభాషణలో తెలుపుచూ చెప్పిరి.

"ఈ రెండోరంగమును గురించి తెలుసుకొనవలెనని ఈ దేశంలో చాలా ఆసక్తి ఉన్నదని నాకు తెలుసును. కాని ఈదేశంలో కంటె ఎక్కువగా జర్మను హైకమాండువారు దానిని గురించి తెలుసుకొనవలెనని ఇంకా ఎక్కువగా ఆదుర్దా పడుతున్నారని నేను పందెమేసి చెప్పగలను. కాని ఉభయుల ఆదుర్దాను ఇప్పట్లో తీర్చ వీలులేదని నా భయము. ప్రజాస్వామ్యమందు స్వేచ్ఛగా చర్చ జరగవలెనని ఉన్నది గాని యుద్ధతంత్రములను ముందే బహిరంగంగా చర్చింపనవసరంలేదు. శత్రువుకు సర్వమును ఎందుకు చెప్పవలెను? విజృంభణ తత్వాన్ని సాధ్యమైనంత యెక్కువగా ప్రకటించవలెననే నా కోరిక. మన తరిబీదు, చాలావరకు ఆ ఉద్దేశ్యంతోనే జరుగుచున్నది. అంతేగాక, మన దాడులద్వారా ఆతత్వాన్ని తరుచుగా ప్రకటించుచున్నాము. శత్రు మెట్ట నేలలు కూలిపోవునట్లు విజయం పొందుటతోనే యుద్ధము గియగలదని జ్ఞాపకముంచుకొనుట మంచిది. సైన్యప్రస్తావన లేక యుద్ధంలో ఆఖరు మాట చెప్పవీలులేదు. మన సేనలు మంచి స్థితిలో నున్నవి. వారందరును యుద్ధమునకు ఎప్పుడు దూకెదమా యని కోరుచున్నారు. వేచియుండుటకు సహజంగా విసుగుపొందుచున్నారు. కాని యెందుకు వేచియుండవలెనో ఆకారణాలు వారికి బాగా తెలుసును కొందరు ఈ సేనలను, వారి నాయకులను తరుచుగా కొంచెపరచుచున్నందుకు వారు కొంత ఆగ్రహం, ఆందోళన పడుచున్నట్లు నేను గమనించాను. అందుకు వారు ఆగ్రహించుట సబబే. కాని, వారికి తమయందు, తమ నాయకులయందు విశ్వాసం గోల్పోవునట్లుగా చిరకాలం ఈ నిందలు జరుగుట విపత్కరంగా పరిణమించగలదు. పత్రికలలో అనేకములు సైన్యముపట్ల న్యాయముగా వర్తించుచున్నవి. కాని కొన్నిమాత్రము అరుస్తూ, అన్యాయంగా వర్తించుచున్నవి వారు హిట్లరు పనిని తాము జేస్తున్నామని జ్ఞాపకం ఉంచుకొనవలసినదని నేను కోరుచున్నాను. మన సేనలన్నీ పూర్తిగా సన్నద్ధమైనవి. లేదా సన్నద్ధము కానున్నవి మొత్తానికి మన ఆయుధములు యుద్ధపరీక్షలో బాగా నెగ్గినవి. కొత్త ఆయుధములు, కొత్త పద్ధతులు అవసరము నిరంతరము గమనించుచున్నాము. ఈ పనిలో శాస్త్రవేత్తలను ఇంకా ఎక్కువ సన్నిహితంగా చేర్చుకొను ఏర్పాటు నా ఆలోచనలోనున్నది," అని సర్ జేమ్సు గ్రిగ్గుగారు చెప్పిరి.

అతడు తూర్పుప్రుష్యా కార్డిఫ్ నుండి కామన్సు సభకు జరుగుచున్న ఉపయెన్నికలో నేవనల్ ప్రభుత్వతంరఫున అభ్యర్థిగానున్నాడు.

వసంతకాల విజృంభణ

ఏప్రిలు నెలాఖరులోగా సాధ్యంకాదు

రష్యాకు జర్మనులను ఓడింపగలఆయుధములున్నవి

అంకారా, ఏప్రిల్ 5:—

రష్యాలో జర్మను వసంతకాల విజృంభణ ఏప్రిలు ఆఖరులోపలగాని, మేనెలలోపలగాని ప్రారంభం కాజాలదని ఇక్కడికి వార్తలు వచ్చినవి. అపూర్వంగా శీతకాలం దీర్ఘంగా తీవ్రంగా ఉండినందున జర్మనుసేనలను కేంద్రస్థానములకు చేర్చుట ఆలస్యమయింది. రైలుబండ్లు కావలసినన్నిలేకపోవటం మరొక ఆలస్యకారణము సోవియటు సైన్య సంచలనముబట్టి తొలి జర్మనుపోటు దక్షిణ రష్యాలో ప్రారంభమగునని అనుకొనవలసి యున్నది. ఖార్కావు-టాగన్‌రోగ్ ప్రాంతములో 250 మైళ్లకు తక్కువ వెడల్పయిన రంగంలోనికి ఈ వారంలో 90 రష్యను డివిజనులు చేర్చబడినట్లు రష్యనువార్తలు తెలుపుచున్నవి. ఒక కాల్బలడివిజను, నాలుగు కవచితడివిజనులు గల ఒక ఇటాలియనుసేన ఇప్పుడు తూర్పు రంగమునకు పోవుదారిలో నున్నదని ఇటాలియను వార్తలు తెలుపుచున్నది. ఇతరచోట్ల నుండి వచ్చినతంతివార్తలలో, రుమేనియను సేనలు రష్యాసరిహద్దుననుమిగూర్చబడినవనిన్ని శీతకాల విశ్రాంతికొరకు వెనకకు రప్పించబడిన జర్మను డివిజనులు మరల తూర్పురంగమునకు పోవుచున్నవనిన్ని తెలుపబడినది.

రష్యను సైన్యానికి సమస్తాయుధములున్నవి

మాస్కో, ఏప్రిల్ 5:—

ఈ సంవత్సరం వసంతకాలంలో వేసవిలో ఫాసిస్టుసేనలను ఓడించి, చెదరగొట్టి, రూపుమాపడానికి ఏమేమి కావలెనో అన్నీ రష్యను సైన్యమున కున్నవి, అని సోవియటు గ్రంథకర్త అలెక్సిస్ టాల్‌స్టాయి ప్రజాపత్రిక వ్రాసినది. సామ్మాల్లుచున్న జర్మనీకి మరల ప్రాణంపోయుటకు తలబెట్టి, ఆఖరు ఒడ్డుగా హిట్లరు సాగింపనెంచిన వసంతకాల విజృంభణ జర్మను, ఇటాలియను, రుమేనియను, హంగేరియను, ఫిన్నిషు డివిజనులు పరిపూర్ణ పరాజయంగా మారిపోవలెను అని అతడు వ్రాసెను.

క్రొత్త రష్యను తుపాకి

లండను, ఏప్రిల్ 5:—

గత సంవత్సరం రష్యాపై జర్మనీ దండెత్తినతర్వాత, సోవియటు ఇంజనీర్లు ఒక కొత్తరకం ఆట మాటిక్ తుపాకిని కనిపెట్టిరి. మామూలుగా 10 సంవత్సరములు ఉంచక, దానిని నాలుగయిదు మాసాలలో ఉత్పత్తి చేసి ప్రయోగంలో నిలిపెట్టిరి, అని సోవియటు యూనియనులో 'విజ్ఞానము యంత్రశాస్త్రము' గురించి పలువురా ఉపన్యాస సందర్భమున ప్రొఫెసర్లు నీడు చెప్పెను. ఇంజనీరు వాలెసు వాల్గా ప్రొజెక్టు గురించి తెలుపుగా అక్కడి ఆనకట్టలాకులు, కాలవలవల్ల ఆనదిని దాని ఉపనదులను మాస్కోకు, బాల్టిక్, తెల్ల, నల్ల, కాస్పియను సముద్రములకు మధ్యనీటి మార్గముగా వినియోగింపవచ్చునని చెప్పెను. మాయ రబ్బరును ఇప్పుడు ప్రపంచంలో అన్ని దేశాలకంటెసోవియటురష్యా ఎక్కువ ఉత్పత్తిచేయుచున్నదని హారల్డురాస్ తెలిపెను.

జపానుకు చేకూరిన అపజయములలోకెల్ల పెద్దది

కొలంబోలో జపాను విమానములకు చేకూరిన అపజయము, జపానుకు ఇంతవరకు తటస్థించిన అపజయములన్నిటిలోను పెద్దదియనుటకు సందేహములేదు.

మరికొన్ని వివరములు

కొలంబోపైకి వచ్చిన జపాను విమానములలో అనేకము పోరాటవిమానములు బ్రిటిషు విమానవిధ్వంసక ఫిరంగిగుండ్లకు బెఱవని ఇవి చాలా ఎత్తుననే యుండెను. పౌరజనుల ఇళ్లపై కొలదిబాంబులు పడినవి. ఒక శత్రువిమానము ప్రజలు నివసించు వీధులలో నిర్దాక్షిణ్యంగా మరఫిరంగిగుండ్లు ప్రయోగించెను.

విమానదాడి హెచ్చరిక ప్రయోగగానే వాడెనులు అగ్నినిర్వాపకభటవర్గము వెంటనే తమతమకార్యస్థానములు చేరుకొనిరి. విలాసాధ్యము కొండ్రప్రదేశములకుపోయిన ప్రజలు హెచ్చరిక వినబడగానే నగరమునచ్చి చేరుకొనిరి.

విమానదళాధికారి సామర్థ్యము

శత్రువునకు కారకులను విమానదళాధికారిని తేజనుగారు చాలా ప్రశంసించిరి.

మర్మాంస్కు, లెనినుగ్రాడులపై నాజీ విమానదాడులు

102 జర్మను విమాననాశనం

రష్యారంగమున ఒక్కనాటిబలి

స్మాలెంస్కురంగమున 160 జనావాస ఆక్రమణ

లండన్, ఏప్రిలు 5:—

శనివారం రాత్రి జర్మను విమానములు లెనిన్‌గ్రాడుపై దాడి జరిపినవని మాస్కో రేడియో తెలిపినది. కొద్ది విమానములు మాత్రమే రక్షణలలోనికి చొచ్చుకొనివచ్చినవి. విమానఘ్న శతఘ్నులు 13 జర్మను విమానములను కూల్చివేసినవి. సోవియటు పైలట్లు 5 కూల్చినవి.

నిన్నరాత్రి మర్మాంస్కులో హార్బరు ఏర్పాట్లపై జర్మను విమానములు బాంబులు వేసినవని ఇవాళ రాత్రి జర్మను హైకమాండు ప్రతినిధి తెలిపెను.

102 జర్మను విమానములు కూల్చబడినవి

సోవియటు నడిరాత్రి ప్రకటనయిట్లు తెలిపినది:— ఏప్రకటన యుద్ధరంగమున పెద్దమార్పులు ఏమీ జరగలేదు. ఏప్రిలు 4 న ఆకాశపోరాటములందు కూల్చబడినవి గాని, నేలయీద నాశనమైనగాని మొత్తం 102 జర్మను విమానములు నాశన మొనర్చబడెను. మాకు 16 విమానములు నష్టమైనవి."

160 జనావాసములను ఆక్రమించుట

మాస్కో, ఏప్రిల్ 5:—

మార్చి 27 ఏప్రిలు 3 మధ్య పడమటి రంగమున రష్యనులు 160 జనావాసములను ఆక్రమించిరని నేటిరాత్రి ప్రత్యేకప్రకటన తెలిపినది. ఆ కాలంలో జర్మను అధికార్లు, సైనికులు 40 వేలమంది హతులైరి. రష్యనులు పట్టుకొన్న యుద్ధసామగ్రిలో 28 టాంకులు, 122 పెద్దఫిరంగులు, 69 బాంబులు, 541 మరఫిరంగులు ఉండినవి.

రంగూను డాకులపై విమానదాడి

(*)

ఇండియాలోని అమెరికను బాంబర్లచర్య

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:—

ఇండియాలోని అమెరికను విమానదళ ప్రధానకార్యాలయంవారట్లు ప్రకటించిరి:—

అమెరికను దళమునకు చెందిన బరువు బాంబర్లు శుక్రవారంనాడు రంగూనుప్రాంతమున డాకులపై దెబ్బతీసినవి. మూడు పెద్ద మంటలు లేచినవి. శత్రువిమానములు ఈబాంబర్లవెంట తరిమినవి. అన్నియు భద్రంగా తిరిగివచ్చిరి.

స్మాలెంస్కురంగమున శత్రువును రష్యనుసేన పదమరగా తరుముచున్నది. అని రెడ్ స్టార్ పత్రికయుద్ధనిలేఖరి తెలిపెను. ఒకనది పొడుగున జర్మనులరక్షణశ్రేణులనునిర్మించి, రష్యనుపురోగమనమును అరికట్టుటకుయత్నించిరి. కాని ఎర్రసేననదిని దాటి, ఆశ్రేణిని ఛేదించుకొని వెళ్లినది. తర్వాత జరిగిన మొండియుద్ధమునందు బలిష్టమైన దుర్గముగా చేయబడిన ఒక గ్రామమును రష్యనులు ఆక్రమించిరి. యుద్ధంలో రష్యను శతఘ్నులు యుద్ధనిర్ణయమును తేల్చునట్లు పనిచేసినవి. ఈ ప్రాంతమున 400 మంది జర్మనులు హతులైరి.

ఒకపట్టణమును గోరిల్లాలు ముట్టడించుట

బ్రియాంస్కు, ఏప్రిల్ 5:—

మాస్కోకు నైరుతిన 220 మైళ్ల దూరమున క్యూబిషేవు - బ్రియాంస్కు రైలుమార్గాన ఒక ముఖ్యమైన పట్టణము అనేకనెలలుగా జర్మను అధీనమునున్నది. దానిని ఇప్పుడు రష్యను గోరిల్లా సైనికులు ఇంచుమించు ముట్టడించియున్నారు, అని రాయిటరు ప్రత్యేకనిలేఖరి తెలుపుచున్నాడు. ఆ పట్టణం తూర్పు పరిసరములనుండి ప్రజలందరు తరిమివేయబడిరి.

అక్కడ జర్మనులు రక్షణస్థానములను, మరఫిరంగి గుండ్లను ఏర్పరచిరి. ఇతరజిల్లాలలో జర్మనురక్షకసైన్య శతఘ్నుల బాధకు బాగా అవకాశముండుటకుగాను ఇద్దు నేలనుట్టను చేయబడినవి. బ్రియాంస్కు ప్రాంతమును ఇప్పుడు సోవియటుపత్రికలు ప్రత్యేకరంగంగా పేర్కొనుచున్నవి.

బ్రియాంస్కు ప్రాంతంలో గోరిల్లాల ఉపద్రవానికి ప్రతిక్రియగా బ్రియాంస్కుచుట్టు అనేకగ్రామాలను నాజీసేనానాయకుడు తగలబెట్టెను. అనేకమందిప్రజలను కాల్చివేసెను. బ్రియాంస్కు సివిలుపరిపాలన క్విస్లింగు మేయరు అధికారమున సాగుచున్నది. అనేకవందలమంది జర్మనీలో పనిచేయుటకు తీసుకొని పోబడిరి. ఒకరైలులో తీసుకొనిపోబడుచున్నవారికి విడ్కోలు నిచ్చుటకు నాజీసైనికుల వలయంలో నుండి ఒక గుంపుతోనుకొనివెళ్లినది. అప్పుడు 12 మంది స్త్రీలు తుపాకులతో కాల్చివేయబడిరి. ఇదిజరిగి కొన్నివారాలయింది. ఒకరయిల్వేడిపో, పరుక్కు సాపునూత్రమే బ్రియాంస్కులో పనిచేయుచున్నవి. అని ఉత్పత్తిచేసేది చాలా తక్కువ.

నైఋతి రంగము

ఒక అనుబంధ ప్రకటన ఇట్లు తెలిపినది:-

నైఋతిరంగమున ఒక ప్రాంతంలో సోవియటు టాంకులు జర్మను బలులదాడిని తిరుగగొట్టినవి. ఆపోరాటమునందు జర్మనులు 14 టాంకులను, ఒక కాల్బలపటాలమును గోల్పోయిరి. నాలుగు జర్మను టాంకు విధ్వంసక శతఘ్నిజట్లు పారిపోవలసివచ్చెను. రష్యనులు పట్టుకొన్న సామగ్రిలో 1942 రకం నాజీ టాంకులు మంచిస్థితిలో నున్నవి. మూడు దొరికినవి. స్మాలెంస్కు ప్రాంతమున జర్మను శిక్షణ దళము సుమారు 200 మంది పూర్తిగా రూపుమాపబడిరి. మరొకప్రాంతంలో 180 నాజీ అధికార్లు, సైనికులు హతులైరి. మధ్యరంగమున సోవియటు శతఘ్నిదళము చురుకుగా పనిచేయుచున్నది.

16 వ జర్మనుసైన్య దుస్థితి

స్టాలయా రష్యాలో చుట్టివేయబడిన 16 వ జర్మను సైన్యస్థితి నానాటికి పాడగుచున్నదని ఆదివారంనాడు వాయవ్యరంగ ప్రథమశ్రేణినుండి తంతివార్త వచ్చినది. దారిచేసుకొని తప్పించుకొనుటకు నాజీలుచేసిన అనేక యత్నములలో వారికి అపార జనవస్తు నష్టం మాత్రమే కలిగినది. ఒకచోట కాల్బలదాడిలో ఒక్కనాడు 400 మంది జర్మను సైనికులు హతులైరి. వాయవ్యరంగమున ఒక ప్రాంతమున ఒక్కనాడు 46కుపైగా జర్మను విమానములు నాశన మొనర్చబడినవి. అందులో 24 విమానములు చుట్టివేయబడిన జర్మను సేనకు యుద్ధసామగ్రి పరఫరాలు తీసుకొని వెళ్లు రవాణావిమానములు.

లెనిన్‌గ్రాడురంగమున క్రొత్తవిజయము

మాస్కో, ఏప్రిల్ 6:—

లెనిన్‌గ్రాడు రంగమున క్రొత్తవిజయము సంగతి ఆఖరు అధికారప్రకటనకు అనుబంధంలో తెలుపబడినది. ఒక జర్మనుప్రతిఘటన కేంద్రము భగ్నమొనర్చబడినది. తత్ఫలితమరఫిరంగిగుండ్లలో కందకములలో 400 మంది జర్మను హతులు లెక్కపెట్టబడిరి. పట్టుబడిన యుద్ధసామగ్రిలో 1600 మెట్టగనులు, లక్ష 50 వేలగోటాలు ఉండినవి.

శనివారంనాడు రష్యను విమానములు మందుగుండు సామగ్రి సైనికులన్న 115 జర్మనులాలీలను నాశనంచేసినవి, లేదా పాడుచేసినవి. మరి 60 బండ్లను, కొన్నిరైలు ట్రక్కులను నాశనంచేసినవి.



రత్నోదయ తైలం
బలము, యౌవనము, తేజస్సు నిచ్చును.
ఈశ్వర ఫార్మసీ, పి.బి.127. మద్రాసు.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7 Thambu Chetty Street Madras